VISALAANDHRA VIJAYAWADA PHONE : NO 376

8 పేజీలు 13 నయాపైసలు రిజిస్టర్డు

PAPER
FILE
7 00560

విశాలాంధ్ర

సంపుటి 8] విజయవాడ * 28 ఫిబ్రవరి 1960 * ఆదివారం [సంచిక 317

4 గంటల 36 నిమిషాల 46 సెకండ్లలో 50 కిలోమీటర్ల దూరం నడక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27

సైన్యంలో హవల్దారుగా వున్న శ్రీ జోరాసింగ్ 50 కిలోమీటర్ల దూరం (31 మైళ్ళ 2 ఫర్లాంగులు) 4 గంటల 36 నిమిషాల 46.8 సెకండ్లలో నడిచి, క్రొత్త జాతీయ రికార్డు స్థాపించారు జాతీయ వ్యాయామ క్రీడల్లో 50 కిలోమీటర్ల నడక పోటీల్లో శ్రీ జోరాసింగ్ ప్రథములుగా వచ్చారు అంతకుముందు జాతీయ రికార్డు స్థాపించిన అజిత్ సింగ్ రెండవ వాడుగా వచ్చారు

హౌ మెక్ రిఫ్రిజిరేటర్
వాటర్ కూలర్ బాటిల్ కూలర్ డ్రైకూలర్
మిషన్ ఐస్ డబ్బాలు సరికొత్తవి లేక పాతవి ప్రియ,
ఇతర స్పేర్ పార్టులు మావద్ద దొరకును
సీలు యూనిట్లు రిపేరింగు మా ప్రత్యేకత
మాన్యువల్ ఏర్పాటు :
చౌదరి మెకానికల్ వర్క్సు,
ఏలూరురోడ్ విజయటాకీసువద్ద విజయవాడ-2

బియ్యం నిల్వల్లో నూటికి 40 వంతులు వశపర్చుకునే అధికారం

ప్రభుత్వం చేబట్టి ఉందని వ్యవసాయశాఖా మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి వెల్లడి

కమ్యూనిస్టు సభ్యుని వాయిదా తీర్మానంపై శాసనసభలో వివరణ

(విశాలాంధ్ర విలేఖరి) హైద్రాబాదు, ఫిబ్రవరి 27

మిల్లుయజమానులవద్ద గల బియ్యం నిల్వల్లో నూటికి నలభై వంతులను ఎప్పుడు తలచుకుంటే అప్పుడు సేకరించే అధికారం ప్రభుత్వం చేతపట్టుకొని ఉందని నేడు వ్యవసాయ శాఖామంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డిగారు శాసన సభలో వెల్లడించారు

ధరలు పెరుగుతాయనే ఆశతో భూస్వాములు కూడా ధాన్యం విడుదల చేయకుండా నిల్వచేసి ఉంచుతున్నారనీ, ఆహారధాన్యాల ధరలు ఇంత ఎక్కువగా పెరిగిపోవడానికి ప్రధాన కారకులు భూస్వాములు, వర్తకులేననీ ఆయన తెలియజేశారు

కేంద్ర ప్రభుత్వం ఆంధ్రకు యిచ్చిన 20 వేల టన్నుల బియ్యంలో మొదటి దఫా సరకు మధ్యప్రదేశ్ నుండి రానున్నట్లు మంత్రి తెలియజేశారు

విపరీతంగా పెరిగిపోతున్న ఆహార ధరల ఫలితంగా ఏర్పడిన తీవ్రపరిస్థితిని చర్చించాలని కమ్యూనిస్టుసభ్యుడు శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావుగారు నేడు శాసనసభలో ఒక వాయిదా తీర్మానం ప్రవేశ పెట్టారు

తీర్మాన ప్రతిపాదనకు గల కారణాలను, మంత్రి అందుకు యిచ్చిన సమాధానాన్ని విన్నమీదట స్పీకరు వాయిదా తీర్మానాన్ని నిరాకరించారు

ఆహారసమస్యను, అధికధరలను బడ్జెట్ జనరల్ చర్చలో తీసుకురావచ్చునని మంత్రి తమ సమాధానంలో చెప్పారు

శ్రీ విశ్వేశ్వరరావుగారు తమతీర్మానానికి కారణాలను చెబుతూ, ఆహార ధరలు విపరీతంగా పెరిగిపోవడంవలన ప్రజలు చాలా ఆందోళన చెందుతున్నారని అన్నారు కొత్త పంటలు వచ్చిన సమయంలో కూడా ధరలు ఈ విధంగా పెరిగిపోవడం చాలా తీవ్రమైన విషయమని అన్నారు ఈ విషయంలో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసించారు ఈ సమస్య పరిష్కారానికి చౌక [illegible] ఎక్కువ [illegible] సూచిస్తున్నారు [illegible] ప్రజలకు అందు బాటైనధరల [illegible] అమ్మాలి ఈ చౌకడిపోల [illegible] ఆహారధాన్యాలను సరఫరా చేయ [illegible] తన నిల్వలో ప్రభుత్వం పెట్టుకోవాలి అందుకు సేకరణ విధానాన్ని అమలు పర్చాలి ప్రభుత్వ నిల్వలద్వారా మార్కెట్ ను అదుపులో ఉంచాలి వర్తకులు కృత్రిమంగా ధరలను పెంచకుండా అరికట్టాలి

ఆహార పరిస్థితులు విషమించుతుంటే ప్రభుత్వం చూస్తూ వూరుకుంటున్నదే కాని ఏమీ చర్య తీసుకోవడంలేదు ఆహారం సరిపడినంతగా కొనుక్కో [illegible] స్థితిలో ప్రజలకు ప్రణాళిక లాభాలు ఏమీ దక్కవు"

మంత్రి సమాధానం

దీనికి వ్యవసాయ శాఖా [illegible] శ్రీ నూకల రామచంద్రారెడ్డి [illegible] సమాధానం యిస్తూ యిలా అన్నారు

"ఆహార ధాన్యాల ధర [illegible] ఆంధ్ర దేశంలోనే పెరగలేదు [illegible] మండలం అంతటా ఈ పరిస్థితి ఉందో గమనించాలి దేశంలోని ప్రాంతాల పరిస్థితులుకూడా చూడాలి ఆంధ్ర దేశం నుండి దక్షిణ మండలానికి ఆహారధాన్యాలు ఎగుమతి అవుతూండటంవలననే ఇక్కడధరలుపెరుగు

(మిగతా 2 వ పేజీలో)

ఖమ్మం సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్ల బోర్డు రద్దుచేస్తారా?

కొందరు స్థానిక కాంగ్రెసునాయకులు చేస్తున్న యత్నాలకు ప్రభుత్వ ప్రోత్సాహం

ఖమ్మం, ఫిబ్రవరి 26

ఖమ్మంజిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు అధ్యక్షులు శ్రీ ఎ పురుషోత్తమరావు, బి ఏ యల్ యల్ బి గారు ఇలా వ్రాస్తున్నారు

ఎన్నికల ద్వారా తాము ఎలాగూ అధికారంలోకి రాలేమని గ్రహించి ఖమ్మం సెంట్రల్ కోఆపరేటివ్ బ్యాంకు డైరెక్టర్ల బోర్డును రద్దు పరిపించాలని జిల్లా కాంగ్రెసు నాయకత్వంలోని కొందరు చాలాకాలంగా కుటిల ప్రయత్నం చేస్తున్న సంగతి అందరూ ఎరిగినదే యీ నెల 25 నుండి విచారణ తతంగం జరిపించబడుతున్నది హైదరాబాద్ నుండి జాయింటు రిజిస్ట్రార్ శ్రీ చంద్రశేఖరంగారినీ, [illegible] ఖమ్మం రప్పించారు తాము ఎన్ని విచారణలు జరిపినను ప్రగతికి బ్యాంకు నిర్వహణలో ఏలోపమూ కనిపించదనేది బ్యాంకు వ్యవహారాలు తెలిసిన వారికందరికీ స్పష్టం తమకేదో అన్యాయం జరుగుతున్నదని కాంగ్రెసు నాయకులు పత్రికల్లో యీ సత్య అసత్య వార్తలు ప్రకటింపజేశారు [illegible] గత 4-5 సంవత్సరాల్లో [illegible] ఉన్న సొసైటీ ఒక్కటీ లేదు ఫలానా సొసైటీకి అప్పు యివ్వలేదని ఏవ్యక్తి అయినా బహిరంగంగా చెప్పమని సవాల్ చేస్తున్నాను అయితే అలాంటి [illegible] చేసినప్పటికీ సమాధానం ఇప్పుడిచుండీ గాలేదు ప్రస్తుత డైరెక్టర్ల బోర్డును రద్దు పర్చాలనే ఉద్దేశంతో, [illegible] రాజకీయ ఉద్దేశాన్ని [illegible] విచారణ తతంగమని చెప్పవచ్చు

విచారణ జరపడానికి వచ్చిన కోఆపరేటివ్ఉద్యోగులు నిష్పక్షపాత విచారణ జరిపితే వారికి బ్యాంకు నిర్వహణలో ఎట్టిలోపం కనిపించదనికూడా తెలియజేస్తున్నాను

నేడు జరుగుతున్న విచారణ తతంగము కుడా ముందే ప్రభుత్వంలోని కొందరు ఎలాగైనా నేటి డైరెక్టర్ల బోర్డును రద్దుపర్చాలనే నిర్ణయానికి వచ్చినట్లు, దానికి సరిపోయేఅభూతకల్పనలు [illegible] నేడు విచారణ జరుపుతున్న ఉద్యోగులు యివ్వాలని వత్తిడి చేసినట్లు స్థానిక కాంగ్రెసు "పెద్ద దారులు" బహిరంగంగా చెప్పుకుంటున్నారు

ఈ సందర్భంలో ఒక విషయాన్ని స్పష్టం చేయదలచుకున్నాను నేటి డైరెక్టర్ల బోర్డులో కాంగ్రెసువాదులు, కమ్యూనిస్టులు, ఏ రాజకీయ పార్టీకి చెందనివారుకూడావున్నారు డైరెక్టర్ల బోర్డులో కొందరు కమ్యూనిస్టులున్నంత మాత్రాన బోర్డును రద్దుచేయాలని నిర్ణయించడమంటే పాలకవర్గం ప్రజాస్వామికంగానూ సహకార ఉద్యమ సూత్రాల్లోనూ ఓ మాలు కూడా అర్థంచేసుకోలేదని చెప్పవచ్చు గత 4-5 సంవత్సరాల్లో జిల్లా సహకార ఉద్యమాన్ని ఎంతో అభివృద్ధి చేసి అనాడు దివాళా ఎత్తిన స్థితిలోవున్న బ్యాంకును బి తరగతి బ్యాంకుగా ఉన్నత స్థితికి తెచ్చినాము [illegible] "ఏ" తరగతి బ్యాంకు గా [illegible] ఈ విషయాలన్నీ పరిశీలించి ప్రజాస్వామ్యానికి విరుద్ధము, సహకార వుద్యమానికి విద్రోహకరము అయిన ఎట్టి పొరపాటు నిర్ణయానికీ ప్రభుత్వం రాకూడదని విజ్ఞప్తిచేస్తున్నాను

ప్రభుత్వం మా బ్యాంకు విద్రోహం తలపెట్టకుండా సహకార వుద్యమాభిలాషులు, ప్రజాస్వామ్య ప్రియులు, చూస్తారని ఆశిస్తున్నాం

[illegible] ఎగుమతి సరుకుల ప్రదర్శన ఈ నెల 28 న కాంటన్ నగరంలో ప్రారంభమైంది.

భిలాయ్ పరిస్థితి

ప్రశాంతంగావున్నదని మంత్రి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25

గతవారం కార్మిక అశాంతి వల్ల భిలాయ్ కర్మాగారంలో దెబ్బతిన్న ఉత్పత్తి ఒకటి రెండు రోజులలోనే మామూలు స్థాయిని అందుకోగలదని కేంద్ర ఉక్కుమంత్రి శ్రీ స్వర్ణసింగ్ నేడు రాజ్యసభలో తెలియజేశారు

శ్రీ మహేశ్వర్ నాయక్ వేసిన అత్యవసర ప్రశ్నకు జవాబిస్తూ మంత్రి పై విధంగా చెప్పారు

ఆయన యింకా యిలా అన్నారు

గత పెంపురోజులుగా పరిస్థితి ప్రశాంతంగా వుంది కార్మిక అశాంతి వల్ల, ఉక్కుపరిశ్రమ విభాగంలో ఉత్పత్తి కుంటుపడింది అశాంతి ఏర్పడ్డానికి ముందు రోజు ఉక్కు ఇనుము 1950 టన్నులు ఉత్పత్తి అయితే, ఫిబ్రవరి 17 న అది 680 టన్నులకు పడిపోయింది ఫిబ్రవరి 20 నుండి తిరిగి ఉత్పత్తి పెరుగుతోంది. ఆకస్మిక సంఘటనలవల్ల కోక్ ఓవెన్సులోని రిఫ్రాక్టరీ యంత్రాలు, ఉక్కుబట్టీ, లాడిల్స్, ఓపెన్ హార్త్ ఫర్నేసులకు దెబ్బతగిలి వుంటుంది దీనివల్ల నష్టం కాలం గడచినకొద్దీ కాని బయటపడదు అయితే ఇంతవరకునమో కర్మాగారంలోని ఏభాగానికి పెద్దనష్టం వాటిల్ల లేదు

సాధారణభీమావ్యాపారాన్ని కూడా జాతీయం చేయాలి

లోక్ సభలో శ్రీ భూపేష్ గుప్త తీర్మానం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26

మన తృతీయ పంచవర్ష ప్రణాళికకు వనరులు సేకరించేందుకై సాధారణ భీమావ్యాపారాన్ని (జీవితభీమా తప్ప ఇతర రకాల భీమా,కూడ జాతీయం చేయాలంటూ భారతదేశం యావత్తూ నేడు కోరుతున్నదని కమ్యూనిస్టుపక్ష నాయకుడు శ్రీ భూపేష్ గుప్త నేడు రాజ్యసభలో ఉద్ఘాటించారు.

శ్రీ గుప్త దేశంలోని సాధారణ భీమావ్యాపారాన్ని జాతీయం చేయాలనే అనధికార తీర్మానంపై చర్చ ప్రారంభిస్తూ ఇంకా ఇలా అన్నారు

"ప్రజా ఆందోళన ఫలితంగా జీవిత భీమా వ్యాపారాన్ని ప్రభుత్వం జాతీయం చేసింది జాతీయం చేసిన తరువాత, ఈ వ్యాపారం ఎలా సాగుతున్నదో చూసిన తరువాతకూడా, సాధారణ భీమావ్యాపారాన్ని వ్యక్తుల అధీనంలో ఉంచడానికి కారణాలు లేవు [illegible]వేటురంగాన్ని బలపరచేవారు భీమా వ్యాపారాన్ని జాతీయం చేయకూడదనేందుకు చెప్పిన కారణాలన్నీ పూర్తిగా తప్పని తేలిపోయింది జాతీయం అయినతరువాత జీవితభీమా వ్యాపారం బాగా అభివృద్ధి చెందుతూ మున్నెన్నడూ లేనంతవిస్తరిస్తున్నది

దేశ ఆర్థిక వ్యవస్థను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయాలనుకున్నప్పుడు ప్రభుత్వం తనచేతిలో వుంచుకోవలసిన వనరులలో అంటే బ్యాంకింగు భీమావ్యాపారాలు

ప్రస్తుతం సాధారణ భీమావ్యాపారమంతా కొద్దికంపెనీ గుత్త వ్యాపారంగా వుంది వీరంతా విదేశ పెట్టుబడిదారులు సాధారణ భీమా వ్యాపారానికీ, విదేశ నౌకా వ్యాపార సంస్థలకూ సన్నిహిత సంబంధాలున్నాయి ఈ విదేశ నౌకా వ్యాపారులు భారత నౌకా వ్యాపారులకు ఎంతోకీడుచేస్తున్నారు కాబట్టి దేశ ఆర్థిక శ్రేయస్సుకై ఈ విదేశీభీమా కంపెనీల విద్రోహ చర్యలను అరికట్టవలసిన అవసరముంది

ఇంతేకాదు, సాధారణ భీమా కంపెనీ ఉద్యోగులకు ఉద్యోగభద్రత లేదు కాని ప్రభుత్వం ఏమీ చేయలేక పోతున్నది. ఈ ఉద్యోగులుకూడా ఈ వ్యాపారాన్ని జాతీయం చేయాలని కోరుతున్నారు వచ్చిన చిక్కేమిటంటే, దేశంలోకాని, పార్లమెంటులోకాని ఏదో ఒక కుంభకోణాన్నిబట్టి బయలుదేసి రభసచేస్తేకాని ప్రభుత్వం కదలదు ఒక కుంభకోణం గురించి నలుగురు మాట్లాడుకో వద్దు, అది సభలో చర్చకురావడం జరిగేవరకూ మనం వేచివుండవలసిందేనా? ముందే ప్రభుత్వం మేల్కొని తగిన చర్యలు తీసుకోవడం మంచిదికాదా?" అని ప్రశ్నించారు శ్రీ భూపేష్ గుప్త

అధికోత్పత్తి సాధన

ఉత్పాదక సంఘాలకు కేంద్రమంత్రి సూచనలు

ఇండోర్, ఫిబ్రవరి 26

కొత్త సాంకేతిక పద్ధతులను వినియోగంలోకి తెచ్చుకోవడం ద్వారా అధికోత్పత్తి సాధనకు దేశంలోని ప్రాంతీయ ఉత్పాదక సంఘాలు ఎక్కువ ప్రచారం చేయాలని కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ మనూభాయిషా నేడిక్కడ ఇండోర్ ఉత్పాదకశక్తి పెంపుదల సంఘాన్ని ప్రారంభిస్తూ చెప్పారు

త్వరితగతిని ఆర్థికాభివృద్ధిని సాధించాలంటే, ఉత్పాదకశక్తిని పెంచడం కన్నా మరో ప్రధానమార్గం లేదని మంత్రి అన్నారు

కార్మికుల వేతనాలను పెంచాల్సిన అవసరాన్ని గూర్చి కూడా ఆయన నొక్కి చెప్పారు కార్మికులచే నిర్దిష్టమైన పనిని చేయించడంలో కార్మిక సంఘాలు ఎక్కువ బాధ్యతతో వ్యవహరించాలన్నారు

దేశంలోని ప్రతిప్రాంతీయ ఉత్పాదక సంఘానికి ఒక ఇండస్ట్రియల్ యింజనీర్ ను నియమించాలని జాతీయ ఉత్పాదక శక్తిసంఘం నిర్ణయించిందన్నారు

కలకత్తాకు భూటాన్ రాజు రాక

కలకత్తా, ఫిబ్రవరి 26

భూటాన్ మహరాజా జిగ్మేదోర్జీ వాంగ్ చుక్ [illegible] అధికార పర్యటన [illegible] రాజా [illegible], మహారాణి, రాజకుటుంబీకులు వున్నారు

వారు [illegible] చేసిన [illegible] ప్రాంతంలో సరికొత్త విద్యుత్ కర్మాగారం [illegible]



ఢిల్లీలో జరుగుతున్న జాతీయ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ పోటీలో 261½ పౌనుల [illegible] కొత్త ఆసియా రికార్డు, [illegible] రికార్డును స్థాపించిన ఆంధ్రయువకుడు శ్రీ కామినేని ఈశ్వరరావుగారు [illegible] వయస్సు 28 సంవత్సరాలు

[illegible] పౌనుల బరువును చేతులతో ఎత్తి, ఇదివరకు తా [illegible] జాతీయ రికార్డును కూడా అధిగమించారు మొత్తం 860 పౌనులు [illegible]

విద్యార్థి ఫెడరేషన్ అభినందన

గుంటూరు, ఫిబ్రవరి 27

జాతీయ బరువులెత్తే పోటీల్లో కొత్త ఆసియా రికార్డును స్థాపించినందుకు శ్రీ కామినేని ఈశ్వరరావును అభినందిస్తూ ఆంధ్రరాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్, యువజన ఫెడరేషన్ వారు [illegible] ప్రపంచ పోటీల్లో పాల్గొని విజయం సాధించాలని కూడా కోరారు

కాంగ్రెసు కార్యవర్గ సభ్యులుగామరోయిద్దరు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి నేడు పశ్చిమబెంగాల్ కుచెందిన కుమారి అభామైతీ, కేంద్రమంత్రి శ్రీ హాఫీజ్ మహమ్మద్ లను కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులుగా నామినేట్ చేశారు

కుమారి మైతీ కాంగ్రెస్ తృతీయ కార్యదర్శిగా కూడా నియమింపబడ్డారని నేడు ఎ ఐ సి సి కార్యాలయంవారు ప్రకటించారు

21 మందిగల కార్యవర్గానికి మరొక సభ్యుడిని ఎన్నుకోవాల్సి వుంది

ఈ సభ్యత్వస్థానం తరువాత నింపబడుతుంది మిగిలిన ఆ ఒక్కసభ్యుడ్ని అస్సాంనుండి ఎన్నుకోవచ్చునని తెలుస్తోంది

లఘుపరిశ్రమలకు ధనం

సహాయంచేయడానికి ప్రభుత్వం సిద్ధంగావుందని కేంద్ర మంత్రి వివరణ

ఇండోర్, ఫిబ్రవరి 26

లఘుపరిశ్రమలకు సహాయం చేసేందుకు కేంద్రప్రభుత్వం చాలా ఆసక్తితో వుందని,ఇందుకు సహకార పారిశ్రామిక కేంద్రాలలో పెట్టే పెట్టుబడికన్నా పదిరెట్లు ఎక్కువ ధనాన్ని అప్పురూపంలో పెట్టుబడి పెట్టడానికి ప్రభుత్వం సిద్ధంగావుందని కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ మనూభాయిషా నేడిక్కడ అన్నారు

మధ్యప్రదేశ్ లఘు పరిశ్రమల సంస్థకు ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ షా పైవిధంగా చెప్పారు.

దేశ సత్వర పారిశ్రామికాభివృద్ధికి పారిశ్రామికవేత్తలంతా ప్రభుత్వానికి చేదోడువాదోడుగా వుండాలని [illegible] కోరారు పారిశ్రామిక వేత్తలు [illegible] పథకాలతో ముందుకు రావాలని అన్నారు

శ్రీ షా జపాన్ను ఉదాహరణగా పేర్కొంటూ యిలా అన్నారు

జపాన్ లోని పారిశ్రామిక వేత్తలు ప్రభుత్వంనుండి ఎక్కువ సహాయాన్ని అర్థించరు కాని భారతదేశంలో పరిస్థితివేరు ఇక్కడ ప్రభుత్వమే వారికి వివిధ వర్గాల మార్కెట్టాలి యంత్రాల దిగుమతులకు ఏర్పాట్లు చేయాలి భూమి, విద్యుచ్ఛక్తి, [illegible], ముడిసరుకు, రవాణా, మార్కెటింగ్ సౌకర్యాలన్నింటినీ ప్రభుత్వమే కల్పించాలి కాని ఈవిధానం మారాలి పారిశ్రామికవేత్తలే తమ పథకాలతో ముందుకురావాలి సాంకేతిక సిబ్బందిని పారిశ్రామిక వేత్తలు స్థానికంగా స్థాయిలలోనే తయారుచేయాలి పరిశ్రమలకు సహాయం చేసేందుకు సలహాలు యిస్తుండాలి

రైలురవాణా ఛార్జి హెచ్చింపు లోక్ సభలో విమర్శ

ఇందువల్ల జీవితావసరాల ధరలు పెరుగుతాయని హెచ్చరిక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26

వచ్చే ఆర్థిక సంవత్సరం నుండి రైలు రవాణా ఛార్జీలు పెంచాలనే ప్రతిపాదనను, రైల్వే బడ్జెట్ పై నేడు ప్రసంగించిన సభ్యులనేకులు వ్యతిరేకించారు

రవాణా ఛార్జీలు పెంచినందువల్ల జీవితావసర వస్తువుల ధరలు మరింత పెరిగిపోతాయని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ విఠల్ రావు కమ్యూనిస్టు సభ్యురాలు శ్రీమతి పార్వతి కృష్ణన్ విమర్శించారు శ్రీమతి జయబెన్ వజూభాయ కూడా అదే అభిప్రాయాన్ని వెలిబుచ్చింది మాజీమంత్రి శ్రీ ఏ సి గుహ మాట్లాడుతూ, కనీసం ఆహార ధాన్యాలకు, ఎరువులకు ఈ హెచ్చుదల అమలుపరచకూడదని అన్నారు

మన రైల్వే ఆర్థిక పరిస్థితి బాగు లేదని ఇద్దరు సభ్యులు విమర్శించారు రైల్వేల విస్తరణకు ప్రస్తుతం ఖర్చుచేస్తున్న పెట్టుబడిని తిరిగి చెల్లించడానికి రైల్వేల ఆదాయాన్నుండి తగిన మొత్తం కేటాయించడంలేదని స్వతంత్ర సభ్యుడు శ్రీ యస్ పి భరూచా అన్నారు రైల్వే పెట్టుబడుల పెరుగుదలకు అనుగుణంగా అరుగుదల నిధి పెంచడంలేదన్నారు రైల్వేల ఆర్థిక పరిస్థితి చాలా తీవ్రంగావున్నదని శ్రీ గుహ ఆందోళన వెలిబుచ్చారు

రైల్వేశాఖ కృషిని కొందరు అభినందిస్తూ, ప్రభుత్వం రైల్వే కార్మికుల క్షేమంపట్ల మరింత శ్రద్ధ చూపాలని కోరారు కార్మికులకుప్రోత్సాహమిచ్చే చర్యలు తీసుకోవాలని శ్రీమతి పార్వతి కృష్ణన్ విజ్ఞప్తి చేశారు

రైల్వేలలో రద్దీ తగ్గించడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని శ్రీ ఇందర్ మల్ హోత్రా కోరారు

కొత్త రైల్వే మార్గాలను వేసేపని బ్రిటిష్ హయాంలో ఎంతమందకొడిగా జరుగుతూ వుండేదో నేడూ అంత మందకొడిగానే సాగుతూవున్నదని సోషలిస్టు సభ్యుడు శ్రీ ప్రభునారాయణ్ సింగ్ విమర్శించారు రైల్వే మార్గాలను వేయడంలో గ్రామీణ ప్రాంతాలకు ప్రాముఖ్య మివ్వాలని మరికొందరు సభ్యులు కోరారు కొత్త రైల్వే మార్గాలను వేయవలసిన అవసరాన్ని చాలామంది సభ్యులు నొక్కిచెప్పారు

ప్రపంచబ్యాంకు వడ్డీరేట్లు చాలా దారుణంగా వున్నాయి కాబట్టి ఏమైనాసరే ప్రపంచ బ్యాంకునుండి భారత రైల్వేల అభివృద్ధికై ఋణాలు తీసుకోవడం ఆపివేయాలని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ విఠల్ రావు అన్నారు

చాలామంది సభ్యులు రైల్వేలలో జరుగుతున్న ప్రమాదాలను గూర్చి ప్రస్తావిస్తూ ప్రభుత్వం భారతదేశ రైల్వే అధికారులను, విదేశీ రైల్వే నిపుణులను సమావేశపరచి వీటిని అరికట్టడానికి మార్గాలు అన్వేషించాలని కోరారు రైల్వే ప్రమాదాలలో నూటికి 70 వంతులు మనుషుల వల్ల జరుగుతున్నవనేది అందరూ అంగీకరించిన విషయమనీ, కాబట్టి ప్రభుత్వం దీన్ని తీవ్ర విషయంగా గుర్తించి తగు చర్యలు తీసుకోవా

(మిగతా 2 వ పేజీలో)

విజయవాడ ఆస్పత్రికి స్థల పరిశీలన

ఇంకో ఆరునెలల్లో నిర్ణయం జరుగుతుందని మంత్రి వెల్లడి

విజయవాడ, ఫిబ్రవరి 27

"ఇక్కడ ఆసుపత్రికి ఇంకో ఆరు నెలల్లో స్థలనిర్ణయం చేస్తాం ఇలాగే ప్రతి ముఖ్యపట్టణంలోనూ ప్రధాన ఆస్పత్రి నిర్మాణానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుంటుంది" అంటూ ఆరోగ్యశాఖా మంత్రి శ్రీ ఎ వి జి రాజు ఆంధ్ర ప్రదేశ్ జాతీయ వైద్య సంఘం వారు నేడిక్కడ బెజవాడ మెడికల్ అసోసియేషన్ కార్యాలయంలో ఇచ్చిన సన్మానానికి సమాధానమిస్తూ చెప్పారు

వైద్యసంఘం అధ్యక్షులు డాక్టర్ బి హెచ్ వి విశ్వనాథంగారు మంత్రి గారిని, సభికులను ఆహ్వానించారు ప్రధాన కార్యదర్శి డాక్టరు యస్ దానుమంతరావుగారు మెమొరాండం సమర్పించారు,

ఆరోగ్యశాఖామంత్రి శ్రీ [illegible] రాజు యిలా ప్రసంగించారు [illegible]

"ఇప్పుడు ఆస్పత్రిస్థలం చూడటానికి ప్రధానంగా వచ్చాను ఉదయం అంతా విద్యాధరపురం, సత్యనారాయణ పురం, [illegible] స్థలం, కానూరు ప్రాంతం, గుణదల ప్రాంతం ఈ ఐదుస్థలాలుచూసి వచ్చాను [illegible] నిర్ణయంజరగటానికియింకా ఆరు [illegible] పట్టవచ్చు అందువల్ల [illegible] ప్రస్తుత ఆస్పత్రిలో 100 [illegible] ఏర్పా[illegible]లని విన్న[illegible] ఒక [illegible]

శ్రీ సారథి
కుల[illegible]
అరుణ
యరధ మానంలో మంచిచెడ్డలు మరచింది.
దేవతలాంటి తోటికోడల్ని దూషించింది.
వేదనాపూరం పెట్టింది... ఎవరకు తనతప్పు
మ గుర్తించింది.
దేవుళ్ళం రెండోవతమ్ముడు కాటిధ

ఏజన్సీ ప్రా
షట్లు [illegible]

బడ్జెట్ శ్రీ మఠ “రమే పరమార్థమా ?”

ముఖ్యమంత్రి అయినం 'ట్లనుండి, అగ్రనాయ అభినందన పరంపరలు ... శ్రీ సంజీవయ్యగారికి ... వారు ఉబ్బి తబ్బిబ్బయ్యారు ... న్నాయన నేను ఆంధ్రప్రదేశ్ ... మంత్రి నవడంతో గాంధీజీ ...ం నిజమైనాయి" అని తన కలనే గాంధీజీ కన్నట్లు ప్రసంగాలు ప్రారంభించారు ఆయన,ఆయనఅమాత్యుల్లో 'రైన అల్లూరివారూ అక్కడక్కడా 'మ్యూనిస్టుపార్టీ ఏ హరిజనణ్ణయినా ...లా పైకి తీసుకు వచ్చిందా" అని ...వాళ్ళు వేయడానికి పూనుకున్నారు

ఒక హరిజనుడు ఒకానొక ఉన్నత పదవికి రావటమే హరిజనోద్ధరణ అయితే బ్రిటిషు పరిపాలన సాగుతున్న రోజుల్లోనూ కొందరు ఉన్నతపదవుల్లో ...లేదు కాగా అలాగే అనుకుందామన్నా ఇప్పటికి స్వరాజ్యంవచ్చి పుష్కరం దాటింది ఇన్నేళ్ళకు ఒక హరిజనుడు ముఖ్యమంత్రి అయ్యాడు ఈ "భాగ్యానికి" అధికారంలోకి రాని పార్టీలపై ఇది సవాల్ అనడం కోతలరాయుళ్లకు చెల్లవచ్చు గాని సరైన హరిజన సేవకులకు చెల్లదు పైగా సంజీవయ్యగారిని అధికారం వరించింది ఆయన ఘనతచూచి కాదు బ్రహ్మానందరెడ్డిగారు ముఖ్యమంత్రి కావాలని శ్రీ సంజీవరెడ్డిగారుపట్టు పట్టారు తానే కావాలని శ్రీ అల్లూరి కొందర్ని సమీకరించుకున్నారు ఇద్దరిలో ఎవరూ పోటీకి సాహసించలేక పోయారు "గాలికి పోయే పేలపిండి రామార్పణం" అనడానికి ఇద్దరిమధ్యా ఒడంబడిక కుదిరింది

తనకు దక్కిన "స్వార్థాన్ని పరమార్థం" అని సంజీవయ్యగారు చిత్రించగా, దక్కనిదాన్ని 'రామార్పణం' చేసి ముక్తి పొందగోరుతున్నారు కాంగ్రెసు నాయకులు

ఇంతకూ ఇన్ని పాట్లువారికి ఎందుకు వచ్చినట్లు? ఆర్థికంగానూ, సాంఘికంగానూ గత పుష్కరకాలంలో హరిజనోద్ధరణకు వారు పూనుకున్నట్లయితే కమ్యూనిస్టులు 'చేజిక్కించుకున్న హరిజనులను" బయటకు లాగడం ఎలాగ అనే సమస్య వారిని ఎదుర్కొనేదిగాదు అందుకు ఎవరిని పాచికగా ప్రయోగించుదామా అనే ఆవేదనా అవసరమయ్యేదికాదు

ఆర్థిక దోపిడీని అంతమొందించగల సిద్ధాంతాన్ని చేపట్టారు కనుక కమ్యూనిస్టులు కష్టజీవుల మన్ననలను పొందుతున్నారు ఒక వ్యక్తికి అశేజూం, ఆకాశానికి ఎత్తి, అతనిచేత తమ పని చేయించుకోవటం కలవారికి కద్దు అట్టడుగున పడున్న వర్గాన్ని విముక్తి చేసి, ఆ వర్గంలోని వ్యక్తులను కూడా పైకి తేగలిగిందే కమ్యూనిజం కమ్యూనిస్టు రాజ్యాలన్నింటా సామాన్యకార్మికులు మహోన్నత పదవులను నిర్వహిస్తున్న విషయం జగద్విదితం

శ్రీ సంజీవయ్యగారు హరిజనుడైనందుకు అట్టడుగున ఉన్న వర్గాన్ని పైకి తెచ్చే ఆర్థిక కార్యక్రమం, భూపంపకం చేపడితే ప్రయోజనముంటుంది కాని కమ్యూనిస్టు వ్యతిరేకత చేపడితే కలవారికి పూడిగం చేసి పెట్టేందుకే ఉపయోగిస్తుంది ఆ అధికారం

“అడుగులోనే హంసపాదు”

శ్రీ సంజీవయ్యగారు ముఖ్యమంత్రి అవడంతోనే ఆరంభించారు కమ్యూనిస్టు వ్యతిరేకప్రచారం అదీ సామాన్య మోతాదులోకాదు శ్రుతిమించి రాగాన పడ్డంతగా ప్రారంభించారు కొత్త మంత్రివర్గం పదవీస్వీకారం చేసింతర్వాత మొదటి శాసనసభా సమావేశపు ఆరంభదశలోనే అడితప్ప ...నికికూడా వారు పూనుకోవటం ...నే హంసపాదు" అన్న ...న్నాదు

ముఖ్యమంత్రి బోనకల్లులో ఉపన్యసించింది యీ నెల 11వ తేదీన "విశాలాంధ్ర"లో ఆయన ఉపన్యాసం ప్రచురించబడింది 17వ తేదీన ఆ ఉపన్యాసం తప్పని వెంటనే ...ంచడానికి ఆయనకు 25వ తేదీ వ్యవధి దొరకలేదు ...త్యాన్ని తిరస్కరిస్తూ ...గా మాట్లాడినట్లు ...లేదు కమ్యూని ...ట్టింది" ... ...ంజీ ...ండి" ...యితే ముఖ్య ...ప్రసంగం చెయ్యలేదు! ...వయ్యగా ఆప్రబోధంచేశారు వెన ...సారి శ్రీ సంజీవరెడ్డిగారు కోయిలకుంట్లలో ముఖ్యమంత్రిగా మాట్లాడలేదట్లి, కాంగ్రెసు నాయకుడుగా మాట్లాడాక తరువాత శాసనసభా సమావేశంలో సవరణ చెప్పవలసి వచ్చింది కాని ఇప్పటి ముఖ్యమంత్రి ముందుగానే మేల్కొన్నారు! ముఖ్యమంత్రిగా కొంచెంసేపు ప్రసంగించి తర్వాత జేబులోనుంచి టోపీ తీసి బల్ల మీద పడవేసి "ఇదుగో ముఖ్యమంత్రి పదవి ఇక్కడ పెడుతున్నాను" అని మరీ మాట్లాడారు కాంగ్రెసు నాయకుడుగా తనకళ్ళల్లో కాంగ్రెసుకు ఏమాత్రమూ బలంలేదు అయినా "ఆత్మరక్షణకోసం" పరాయి ప్రాంతాల నుంచి 'శాంతిసేన వచ్చింది కమ్యూనిస్టులు కలిసిరావాలి," "తనిఖీలను ఓడించాలి" అని నినాదాలు యిచ్చారు ఆ మీటింగులో ముఖ్యమంత్రిగా కొంతసేపూ, కాంగ్రెసు నాయకుడుగా కొంతసేపు, శ్రీ సంజీవయ్యగారు ప్రసంగించారు

"విశాలాంధ్ర" ప్రతిపక్షపత్రిక అని బుకాయించడం తేలికే కాని ప్రజలచేత, శాసనసభ అధికార్లచేత నమ్మించడం తేలికగాదు కోయిలకుంట్లలో శ్రీ సంజీవరెడ్డిగారు చేసిన ప్రసంగం ఒక్క 'విశాలాంధ్ర'లోనే పడ్డదని 1958లో మొదట బుకాయించినా, తర్వాత ... నిజం అని ఒప్పుకోక తప్పలేదు ... ఆగస్టు 12వ తేదీన శాసనసభ ... విషయం చర్చకు రాగా శ్రీ సం... రెడ్డిగారు చెప్పినమాటలివి "నేను ... అధికార హోదాలో వెళ్ళలేదు ... కాంగ్రెస్ నాయకుడుగా వెళ్ళాను రాజకీయ ఉపన్యాసం చేశాను పైగా 'నేను అప్పుడు ఆ వేళలో వుండి ఉపన్యసించాను కూడా" ఈమాటలతో ఆ ఆందోళన చల్లారింది

అలాగే ఘటన జరిగింతర్వాతనైనా ...జత కనపరచడం 'గుడ్డిలోమెల్ల ... సంజీవయ్యగారు ఇప్పుడు ...కాదనడం ఆత్మరక్షణకోసం ... ఖూనీచేయడమే పార్టీయే ...న్న భావంలో ముఖ్యమంత్రి ...ండగా చివరికి జిల్లా ప్రభు ...లే విస్తుబోయారనే ...మ్మం ప్రజలకు తెలుసు ...లుకుబడిని కేవలం అధికారం నిలబెట్టుకోవాలనే ధోరణిని ...తే కల్లడిస్తే మిగతా వారి చెప్పారా ఆ మాట కొత్తే ...వారికంటే 'జులుం చూప ...గసు నాయకులు ఎక్కడి లేకపోలేదు ఖమ్మంశాఖ ...క్కన వుండగానే శ్రీకుండలి ...వు ఆ 'జులుం చూపించారు కాకపోతే "ఆ అధికారాన్ని ...త పెడితే అయిదురోజుల్లో" ...చేస్తానన్నారు ఆ విషయం ...శాలాంధ్రలోనే కాదు 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్ లోకూడా పడ్డది చివరకు ...ండలి కృష్ణారావువంటి "ఉద్రేకపరుల"నుండి మంత్రిగారు "ఆత్మరక్షణ" చేసుకోవలసి వచ్చింది "ప్రభుత్వమూ మంత్రులనే వాళ్ళు ఉన్నారనీ" ఆ ప్రభుత్వం కేవలం పార్టీనిసమర్థించుకోవడంగాక "హింస ఏ పక్షాన్నుంచి జరిగినా చర్య తీసుకోవలసి వస్తుందనీ" మంత్రి శ్రీ మందుముల నరసింహారావుగారు ప్రకటించవలసి వచ్చింది

ఆ మాత్రం విజ్ఞతను ముఖ్యమంత్రి ప్రదర్శించక్కరలేదా? ప్రభుత్వం మాటల్లోనే కాక చేతల్లో సైతం అవిభక్తమైన జాగ్రత్త తీసుకోకుండా వుంటే శాంతిభద్రతలు,ప్రజాస్వామ్యం అమల్లో వుండగలవా?

— రవి

1959లో కాశ్మీర్‌లో సరిహద్దు దాడులు

జమ్మూ, ఫిబ్రవరి 26

కాశ్మీర్ రాష్ట్రంలో 1959 సంవత్సరంలో 1191 సరిహద్దు దాడులు, 85 ప్రేలుళ్లు సంభవించాయని కాశ్మీర్ ప్రధాని బక్షీ గులాం మహమ్మద్ నేడు రాష్ట్ర శాసనసభలో తెలియజేశారు

ఐరాస ప్రసార టెలివిజన్ నిపుణులు

బొంబాయికి రాక

బొంబాయి, ఫిబ్రవరి 26

ఐరాస ప్రజాసమాచార కార్యాలయంవారు నియమించిన తొమ్మిది మందిగల ప్రసార, టెలివిజన్ నిపుణుల బృందం ఒకటి నేడు ఢిల్లీనుండి యిక్కడకి చేరుకుంది

ఈ బృందంలో అయిదు ఆసియా దేశాలకు చెందిన నిపుణులు వున్నారు ఈ బృందానికి "ఈ కేఫ్" సమాచార శాఖ అధిపతి సేనార్ సెసార్ ఓర్టిజ టినిళో నాయకుడు

ఈ బృందంవారు ఆసియాలోని రేడియో కేంద్రాలనుండి, ఐరాస రేడియో కేంద్రం నుండి ప్రసారమయే కార్యక్రమానికి వార్తలను సేకరించి పెట్టేందుకు ఆసియా దేశాలలో పర్యటన జరుపుతున్నారు

ఐరాస బృందం నేడు ట్రాంబే లోని భారత అణుశక్తి కర్మాగారాన్ని సందర్శించింది

నర్సింగ్‌హోమ్‌లో శ్రీ అశోక మెహతా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26

ప్రజాసోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ అశోకమెహతాను నేడిక్కడ వెల్లింగ్టన్ నర్సింగ్ హోమ్‌లో చేర్చారు

ఆయన ఆరోగ్యం సంతృప్తికరంగానే కోలుకుంటున్నట్లు వైద్య అధికారులు తెలిపారు

రెండురోజులక్రితం ఆలీఘా సమీపంలో జరిగిన కారుప్రమాదంలో శ్రీ మెహతాకు తలపైనగాయంతగిలింది కాలర్ ఎముక చిట్లింది ప్రస్తుతం ఆయనకు కొద్దిపాటిజ్వరం తగులుతోంది

‘ధరలను అరికట్టే సూచనలు లేవు’

బడ్జెట్‌పై చర్చలో కాంగ్రెసు సభ్యుడు శ్రీ శేషాద్రి విమర్శ

[విశాలాంధ్ర విలేఖరి]

హైదరాబాద్, ఫిబ్రవరి 26

ఆంధ్రప్రదేశ్ శాసనసభలో నేడు బడ్జెట్‌పై చర్చ ప్రారంభమైంది ప్రతిపక్షనాయకుని ప్రసంగం తరువాత కాంగ్రెస్‌సభ్యుడు శ్రీ ఎన్ సి శేషాద్రి మాట్లాడుతూ, ద్రవ్యోల్బణ పరిస్థితులను గురించి ఆర్థికమంత్రి చెప్పారుగాని వీటిని అరికట్టడానికి తగు మార్గాలను చెప్పలేదన్నారు

ఇంకా ఇలా అన్నారు

"దొంగ రవాణాను ప్రభుత్వం అరికట్టగలిగితే అత్యవసర సరుకుల ధరలు తగ్గిఉండేవి ముఖ్యంగా పంచదార, బియ్యం, చింతపండు వగైరాల దరలు తగ్గి ఉండేవి రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలంటే పరిశ్రమలు నెలకొల్పడం ఒక్కటే మార్గం లఘుపరిశ్రమలకు ఈ బడ్జెట్‌లో కేటాయించింది 85 లక్షలు మాత్రమే అయితే లఘుపరిశ్రమలలో సాధించిన ఉత్పత్తి, తదితర విషయాలు ఏమీ తెలియవు పారిశ్రామికాభివృద్ధి సంస్థను ఏర్పరచడం అభిలషణీయమే హర్షించదగినదే అయితే ప్రస్తుతం ఉన్న ఆర్థికపెట్టుబడిసంస్థ (ఫైనాన్స్ కార్పొరేషన్) నిర్వర్తించుతున్నదేమిటో తెలియదు ఇది ఇంకా ఎక్కువగా వినియోగపడేటట్లు చూడాలి పరిశ్రమలు అభివృద్ధి పొందాలంటే ప్రైవేటు, ప్రభుత్వరంగాలు రెండూ సహకరించుకోవాలి తుంగభద్ర ఎగువకాల్వకు 138 లక్షలు ఈ సంవత్సరం కేటాయించారు మధ్య పెన్నారు రెగ్యులేటరు పథకంలో సున్న పుకట్టుబడి పని ఆరంభమైంది అయితే కాల్వ త్రవ్వకం పనిమాత్రం ప్రారంభం కాలేదు వాణిజ్య పన్ను విధించడం, సూత్రప్రాయంగా తప్పు ఈ పన్నులను మినహాయింపు చేయడమే కాదు రద్దు చేయాలని కోరుతున్నాను

శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య (కాంగ్రెసు) మాట్లాడుతూ పన్నులు లేకుండా ఆర్థికమంత్రి బడ్జెట్ ప్రవేశపెట్టినందుకు అభినందించారు "ఆంధ్ర ప్రాంతంలో మున్సిపాలిటీలకు 12లక్షలు కేటాయించారు ఇది అక్కడ అభివృద్ధి పొందే పట్టణాలకు ఎమాలసకూ సరిపోదు సూళ్ళు, రోడ్లునిర్మించాలంటే మున్సిపాలిటీలకు చాలాకష్టమవుతూంది కనీస అవసరాలను తీర్చాలన్నా చాలా కావాలి మున్సిపాలిటీలు తమంతతాము రుణాలను ప్రకటించడం సాధ్యం కాదుకనక ప్రభుత్వమే మున్సిపాలిటీలన్నింటికి కోటిరూపాయల రుణాన్ని ప్రకటించాలి లైసెన్సుదారులకు అందుతున్న ఇనుము, ఉక్కు బ్లాక్ మార్కెట్ లోకి పోతుంది దీనిని అరికట్టాలి అన్నారు

శ్రీ రాజగోపాలనాయుడు (స్వ) బడ్జెట్‌నచూస్తే డబ్బు కేటాయింపు, డబ్బు ఖర్చు కనిపిస్తుందిట్లు తేలఖ్యాయం, సాధించిన విజయాలు ఏమిటో కనపడవు ద్వితీయ ప్రణాళికలో ఉత్పత్తి పెరిగింది కాని ద్రవ్యోల్బణంకూడా ఆ నిష్పత్తిలో పెరిగింది దాదాపు 400 కోట్ల రూపాయలను అధికచలావణీ ప్రవేశపెట్టారు కాని ధరలను తగ్గించడానికి యేమీ చేయలేదు ఇటువంటి ద్రవ్యోల్బణ విధానాలను విమర్శించవలసిందిగా కేంద్రానికి చెప్పాలి అవేకాని ఉత్పత్తి అధికం చేయడంలేదని ప్రజలను నిందించి ప్రయోజనంలేదు ప్రస్తుతానికి పన్నులులేవని ఆర్థికమంత్రి అంటున్నారు కాని పంచాయతీలు, పంచాయతీ సమితులద్వారా కొత్తపన్నులు విధించే కొత్త పద్ధతిని అనుసరించనున్నారు

రాయలసీమ ప్రాంతంలో కరవు పరిస్థితులు వున్నాయి కాని దీని ప్రసక్తి ఎక్కడా లేదు

ఎరువుల తెచ్చుకోవాలంటే ఎన్నో బాధలున్నాయి ఎన్నెన్ని చేతులద్వారానో తిరిగి రావలసి ఉంటున్నది పంచాయతీ అధ్యక్షుడు, వ్యవసాయశాఖ డిమానిస్ట్రేటరు, పంచాయతీ సమితి అధ్యక్షుడు, మరొకరు - వీరందరు రైతుకు సర్టిఫికేట్లు యిస్తేకాని ఎరువులు యివ్వడం లేదు"

మంత్రుల టెలిఫోన్లకు రు 20 వేలు

శ్రీ బసవ మానయ్య (స్వ) మాట్లాడుతూ ఏటేటా ఇంగ్లండులో మూడు లక్షలు విందులకు ఖర్చుచేయవలసి వస్తోందన్నారు ఖర్చుల నిమిత్తం గవర్నర్లకు ఎన్నెన్నో మొత్తాలనుకేటాయిస్తున్నారు కుర్చీలు, బెంచీలకు రు 30 వేలు, విందులకు రు 60 వేలు ఈ విధంగా కేటాయించుతున్నారు ఇదేవిధంగా మంత్రులకుకూడా విపరీతంగా వ్యయం అవుతూంది ఒక టెలిఫోన్లకే మంత్రులకు 20 వేలు అవుతూంది అంటే ఎన్ జి వో ల విషయం వచ్చేసరికి పొదుపు వస్తుందన్నమాట

దక్షిణ భారతదేశంలో అసలు కేంద్రప్రభుత్వం పరిశ్రమలను అభివృద్ధి చేయడంలేదు

ఏదైనా ప్రణాళిక జయప్రదమైందని చెప్పాలంటే ధరలు తగ్గినపుడు మాత్రమే నిజంగా జయప్రదమైందని చెప్పాలి ప్రభుత్వ ద్రవ్యోల్బణ పరిస్థితులనైనా అరికట్టాలి లేదా జీతాలనైనా పెంచాలి ఇక భూసంస్కరణల విషయంచూస్తే ప్రభుత్వం తలపెట్టినసంస్కరణలవల్ల రైతాంగానికి ఏమీ లాభం లేదు బంజరుభూముల పంపకంసమస్య ఏమాత్రం పరిష్కారం అవలేదు ఖనిజాలనుత్రవ్వేపనికి కంట్రాక్టర్లకు ఎందుకు యివ్వాలి? గనులను ఎందుకు జాతీయం చేయరాదు? మలమలమాడి వచ్చే బీద ప్రజానీకానికి ఈ ప్రణాళికల ప్రయోజనమేమిటి? మంయింత తిన్నాం ఇక్కడకువచ్చి కూర్చున్నాము కాని బీద ప్రజానీకం గతేమిటి? వాళ్ళెట్లా కొనుక్కోగలరు? వారిసంగతి చూడకపోతే ప్రభుత్వం క్షీణించుకుంది వళ్ళీ ఎన్నికల నాటికైనా ఈ పని తప్పకుండా చేయాలి"

కత్తిరింపులు

పండితనెహ్రూకుఇదివరకుతెలియనివిషయం!

కేరళ ముస్లింలీగు ప్రణాళికలో ఏమున్నదో పండిత నెహ్రూకు తెలియకుండానే ఎన్నికల్లో ముస్లింలీగు, కాంగ్రెసు పొత్తుకుదిరిపోయింది! ముస్లింలీగు ప్రమాదకర ధోరణిని గురించి వారు కొత్తగా చదివినట్లు చెబుతున్నారు కాని శ్రీ ఇ యం యస్ నంబూద్రిపాద్ "ప్రధానమంత్రికీ, ప్రపంచానికీ యీ విషయం విదితంచేయడాకి డిసెంబరులోనే ప్రయత్నించారు. దిగువ వ్యాసభాగాన్ని డిసెంబరు 31వ తేదీ "విశాలాంధ్ర" ప్రచురించింది ... ంబరు 27వ తేదీ "న్యూఏజ్"పత్రిక ఇంగ్లీషులో అదేవ్యా...న్ని ప్రచురించింది

"అనేక విషయాలకు సంబంధించిన విధాన (పాలసీ) ప్రకటనలపై కూడా ఈ మూడు పార్టీల మధ్య పరస్పర వ్యతిరేక ధోరణులు, భిన్నాభిప్రాయాలూ ఉన్నాయి వాటినిగూర్చి నేనీ వ్యాసంలో చర్చించబోవడంలేదు అయితే ఒకసమస్యపై మాత్రం మూలంలోనే చాల భిన్నాభిప్రాయాలున్నాయి దీనిని మాత్రం విడవకుండా వుండలేము అదే కుల, మత ప్రాతిపదికపై రాజకీయపార్టీలు ఏర్పడ్డం దీన్నిగూర్చి ముస్లింలీగ్ ఎన్నికల ప్రణాళికలో ఏముందో చూడండి

'ఒకే గాఢమైన సత్వం గల కొంతమంది రాజకీయ నాయకులున్నారు భారతదేశం లౌకికరాజ్యమనీ, అందువలన ఇక్కడ మతరీత్యావున్న మైనారిటీలకు ఎలాంటి అసౌకర్యాలు వుండవనీ వారు గ్రుడ్డిగా ఒక వాదనను అదే పనిగా జపించుతూవుంటారు కాని మతరీత్యా మైనారిటీలకు కొన్ని అసౌకర్యాలు వున్నమాట నిజంకాదా? అలాంటి అసౌకర్యాలు వున్నట్లు మన ప్రధానమంత్రే బహిరంగంగా వొప్పుకొన్నారు ఈ మైనారిటీల ప్రయోజనాలను కాపాడతామని వాగ్దానం చేస్తున్న పాతపార్టీలు, మరికొన్ని కొత్తపార్టీలూ వున్నాయనుకోండి కాని ఈ మైనారిటీల ప్రయోజనాలను ఎలా కాపాడగలుగుతాయి? తమకుగల అసౌకర్యాలేమిటో ఈ రాజకీయ పార్టీలకు చెప్పవలసిన అవసరం ఈ మైనారిటీలకు వున్నదికదా! తమ స్వంత సంస్థఅంటూ ఒకటి లేకపోతే ఈ మైనారిటీలవారు తాము కోరుతున్న విషయాలను ఎలా చెప్పగలుగుతారు? అలాంటి సంస్థ రాజకీయ సంస్థగా వుండటం అవసరంకాదా? రాజకీయాలను వదులుకోవడమంటే జీవితాన్నే వదులుకోవడ మన్నమాట సత్యం కాదా!

కుల మత ప్రాతిపదికపై పార్టీల నిర్మాణం

ఇదే విషయాన్ని మరోమాటలో చెప్పాలంటే ముస్లింలీగు తమ సంస్థను రాజకీయపార్టీగా అట్టేపెట్టుకోవడానికి సిద్ధపడటమేగాక, ఇతర మైనారిటీలవారంతా అలాంటి రాజకీయపార్టీలను నెలకొల్పుకోవాలని సూచించుతున్నమాట ప్రజలు కులాలుగానూ, మతాలుగానూ భిన్నమైవున్న మన దేశంలో యిలాంటి వాదన చేయడమంటే, కులాలను, మతాలను ఆధారంచేసుకొని రాజకీయపార్టీలను నెలకొల్పుకోవాలని చెప్పడమే కాగలదు కదా

అంతేకాదు ముస్లింలీగు మరొక అడుగుకూడా వేస్తున్నది పార్లమెంటులోనూ, రాష్ట్ర శాసనసభలలోనూ ప్రస్తుతమున్న ఏకసభ్య నియోజకవర్గాలను మార్చి, ట్రాన్స్‌ఫర్ కాగల ఓట్లతో దామాషా పద్ధతి ఓటింగుతో బహుసభ్య నియోజక వర్గాలను నెలకొల్పాలని కోరుతున్నది ఈ సూచనను ఆదినుండి ప్రజాస్వామ్యాన్ని విస్తరింపజేయాలనే పద్ధతిలోగాక వేరే ఉద్దేశ్యంతో చేస్తున్నది 'ముస్లిం, తదితర మైనారిటీలవారు శాసనసభకు తమవారి విశ్వాసాన్ని పొందిన ప్రతినిధులనే ఎన్నుకొనేటట్లు చేయడానికి' వారి సూచనలను చేస్తున్నారు దీనినే మరోమాటలో చెప్పాలంటే ఆవిభక్త భారతదేశంలో యింతకుముందున్న ప్రత్యేక నియోజకవర్గాలకుమారుగా దాదాపు అలాంటిదే మరొక పద్ధతిని సూచించడమన్న మాట

లీగు స్వభావంలో మార్పులేదు

ఇప్పుడు కేరళలోవున్న ముస్లింలీగు రాజకీయ స్వభావానికి మహమ్మదాలీ జిన్నాగారి పాతముస్లింలీగుతో నిమిత్తంలేదని ఇటీవల ప్రధాని నెహ్రూ వెల్లడించిన అభిప్రాయానికి అర్థంలేదని ఇప్పుడు స్పష్టంగా రుజువవుతున్నది జిన్నాగారి "14 అంశాలకూ, నేటి ముస్లింలీగు కోర్కెలకూ తరతమ భేదం మాత్రమే గలదని అర్థం కావడంలేదా? అందువలన కాంగ్రెసువారిలో అత్యధికులు, జాతీయ దృక్పథంగల యితరులు ముస్లింలీగుతో పొత్తును కుదుర్చుకోవడం పూర్తిగా అసాధ్యమైన విషయం

అయితేనేమి, ఇప్పుడు కేరళలోని కాంగ్రెసుపార్టీ ముస్లింలీగుతో కలిసి ఉమ్మడి కార్యక్రమానికి పూనుకున్నది కాంగ్రెసు, పి యస్ పి, ముస్లింలీగు నాయకులు ఉమ్మడి పర్యటన కార్యక్రమాన్ని ఏర్పరచుకొన్నారు ఈ పర్యటనలో శంకర్, పట్టంథానుపిళ్లె, బఫాఖ్యా తంగల్ (లీగు), మన్నత్ పద్మనాభన్ (నాయర్ కుల సంఘం) గార్లు ఒకే వేదిక నుండి ఉపన్యాసాలు యిస్తారు ప్రజలంతా ఈ మూడు పార్టీల అభ్యర్థులనే బలపరచాలని వారు కోరుతారు"

ఆంధ్రరాజధానికి సోవియట్ వ్యవసాయ మంత్రి రాక

హైదరాబాద్, ఫిబ్రవరి 26

సోవియట్ వ్యవసాయ మంత్రి వి వి మత్స్‌కేవిచ్ బొంబాయి నుండి విమానంపైన నేడిక్కడకు వచ్చారు రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి విమానాశ్రయంలో వారికి స్వాగతం యిచ్చారు

సోవియట్ మంత్రి నగరంలో ఉన్న కొద్దిసేపులో ఒక ద్రాక్షతోటను, సాలార్‌జంగ్ మ్యూజియమ్‌ను సందర్శించారు సోవియట్‌లోని వ్యవసాయ పద్ధతులను గురించి ఆంధ్ర మంత్రితో చర్చించారు

సాయంత్రం విమానంపై సోవియట్ మంత్రి బెంగుళూరు వెళ్లారు

ఫ్రెడరిక్ మార్చిపై కేసు ఉపసంహరణ

మదురై, ఫిబ్రవరి 25

అమెరికా ప్రఖ్యాత సినీనటుడు ఫ్రెడరిక్ మార్చి, అతని సతి, న్యూయార్క్‌కు చెందిన వైద్యనిపుణుడు, ఆయన భార్యపై ఇటీవల వారివద్ద బ్రాందీసీసా గలదని నేరమారోపించి పెట్టిన కేసును మదురైజిల్లా కలెక్టరు ఉపసంహరించుతూ ఆర్డరుజారీచేశారు

ఈ విదేశ యాత్రికులు మద్యపాన నిషేధ చట్టాన్ని అతిక్రమించారని అరెస్టుచేసి, వానితరువాత జామీనపై విడుదల చేసిన విషయం పాఠకులకు విదితమే

రాష్ట్రప్రభుత్వ ఆదేశంపై వారి కేసు ఉపసంహరణకు ఆజ్ఞలను జారీ చేశామని జిల్లాకలెక్టరు తెలియజేశారు

శాసనసభలో వాయిదా తీర్మానం

(1వ పేజీ తరువాయి)

తున్నాయి ఆంధ్రదేశం మిగులు రాష్ట్రమైనప్పటికీ చిక్కులు తప్పడం లేదు ఈ మిగులులో ఎక్కువ కేరళకు పోతూంది

ఆహారధరలు పెరగడానికి వరో కారణం కూడా వుంది ఇటీవల కాలంలో రైతాంగం ఆర్థిక స్తోమత పెరిగింది అందుచేత వారు నిలదొక్కుకుని ధాన్యం విడుదల చేయకుండా ఎక్కువ ధరలకు ఎదురుచూస్తూ నిల్వ చేసి వుంచుతున్నారు ఈ ధరల పెరుగుదలకు ప్రధాన కారకులు భూస్వాములు, వర్తకులేనని చెప్పవలసివుంది

మూడో కారణం చెప్పవలసివస్తే, ఈ మధ్యకాలంలో ప్రజల కొనుగోలుశక్తి పెరగడంవలనవారిఆహారఅలవాట్లు మారిపోయాయి రెండవరకం బియ్యం వాడేవారు యిప్పుడు మొదటి రకం బియ్యం వాడుతున్నారు అందుచేత మొదటిరకంబియ్యంధర రు 80లు లగాయతు రు 90లు వరకు పెరిగిపోయింది కొవ్వు పదార్థాలు తదితర మిశ్రమ ఆహార పదార్థాలు లేనందున, బియ్యం ఒక్కటే ప్రధాన ఆహారమైనందున బియ్యం వాడకం ఎక్కువ అయిపోతున్నది

"ఈ అన్నికారణాలకుతోడు ఇతర సరకుల ధరలుకూడా పెరగడం,దీనితో బాటు ఆహారధాన్యాల ధరలు పెరగడము జరుగుతుంది

ఇన్ని కారణాలు ఎదురుగా కనబడుతుంటే ప్రభుత్వం ఏదో నిర్లక్ష్యంగా కూచున్నట్టు చెప్పడం సరికాదు

దేశం మొత్తంగానే నేడు ద్రవ్యోల్బణ పరిస్థితులు వ్యాపించి ఉన్నాయి ఇందువలన కూడా ఆహార ధాన్యాల ధరలు పెరుగుతున్నాయి

ధరలు పెరుగుతున్న పరిస్థితులను చూసి 1957 లోనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వీనిని అరికట్టడానికి తగు పద్ధతులను అవలంబించుతూ వచ్చాయి 1957 జులైలో కేంద్ర ప్రభుత్వం దక్షిణ ఆహారమండలం ఏర్పరచింది ఈ మండలం దాటి బియ్యం ఎగుమతి చేయరాదని నిషేధించింది మన రాష్ట్రంలో మిగులు జిల్లాల్లో సేరుగా కేంద్ర ప్రభుత్వం బియ్యం సేకరణకు పూనుకొన్నది 1957 సెప్టెంబరులో ఉభయ గోదావరి, కృష్ణా, గుంటూరు, నెల్లూరు, శ్రీకాకుళం, చిత్తూరు, వరంగల్, నిజామాబాద్‌జిల్లాల్లో ధాన్యం, బియ్యం ధరలపై కంట్రోలు విధించింది ఈనిబంధన ఇంకా అమలులోనే ఉంది 1958 డిసెంబరులో ధాన్యం వర్తకులందరు లైసెన్సుతీసుకోవాలని ఆంధ్రప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది వంద మణుగుల మేరకు ధాన్యం అమ్మకం కొనుగోలుచేసే వర్తకులందరు విధిగా ఇందువలన లైసెన్సు తీసుకోవాలి

'లక్ష టన్నులు నిల్వచేద్దామని అనుకున్నాం'

ప్రభుత్వం మరొక ముఖ్యమైన చర్యకూడా తీసుకుంది చౌకడిపోల ద్వారా బియ్యం అమ్మించడానికిగాను లక్ష టన్నులను సేకరించడానికి నిర్ణయించింది అయితే సకాలంలో సేకరణకు తగు యంత్రాంగాన్ని, ఏర్పాటులను చేయలేకపోవడంవలన ఈ లక్ష్యం సాధించలేకపోయింది అందుచేత రాజధాని జంట నగరాలలో మాత్రమే చౌకడిపోలను తెరవడానికి వీలైంది ఇక్కడ 9 వేల టన్నులు అవసరం ఆమేరకు సరఫరా చేశారు

చౌకడిపోలద్వారాసరఫరాచేస్తున్న రెండవ రకం బియ్యంధరలు మద్రాసు ప్రభుత్వం నిర్ణయించిన ధరలతో పోల్చి చూసినప్పటికీ సరసంగానే ఉన్నాయి మద్రాసులో రెండవరకం బియ్యం సేరు 88 నయా పైసలు, మొదటిరకం సేరు 1 రూపాయి మూడు నయా పైసలు ధర ఉంది రాజధాని జంటనగరాలలో యీ చౌక బియ్యం డిపోలను కొనసాగించాలని ప్రభుత్వం అభిప్రాయపడుతుంది విశాఖపట్నం, విజయవాడ వంటి ప్రధాన పట్టణాల్లో కూడా చౌక డిపోలను తెరవాలని నిర్ణయించాము

ఇన్ని చేసినప్పటికీ కొన్నిచోట్ల పాలు జరగకుండా ఉండటంలేదు ఇరుగు పొరుగు రాష్ట్రాలకు దొంగతనంగా బియ్యం రవాణా అయిపోతోంది ముఖ్యంగా బొంబాయి రాష్ట్రానికి ...లో ఉద నిజామాబాదు మీదుగా బొంబాయికి దొంగతనంగా చేరవేసే ఉద్దేశ్యంతో పశ్చిమ గోదావరి జిల్లా నుండి 43 బస్తాల బియ్యం ఎగుమతి చేశారు దీనిని ప్రభుత్వం కట్టుకుంది

మరోవిషయం ధాన్యం, బియ్యం ధరలు కొన్ని జిల్లాల్లో అయితే కంట్రోలుచేశాయి కాని మిగిలి జిల్లాల్లో కంట్రోలు చేయలేదు ఇవన్నీ ఏకఖండంగా కూడా లేవు ఇందువలన అనేక చిక్కులు ఏర్పడుతున్నాయి నిజామాబాద్‌జిల్లాలో ధరలకంట్రోలు ఉంది కరీంనగర్ జిల్లాలో కంట్రోలు లేదు అందుచేత నిజామాబాద్ జిల్లా నుండి కరీంనగర్‌కు దొంగరవాణా కాకుండాఅరుపుచేయడానికి వీలుకావడం లేదు

అయితే ధరలు ఇంతకంటె పెరిగిపోయే సూచనలులేవు మరో మూడు నెలల్లో తగ్గేసూచనలు ఉన్నాయి

ఆహారధాన్యాల అధికధరల నివారణకు ఒకేఒక పరిష్కారమార్గం ఉంది అది ఆంధ్రప్రదేశ్‌ను ప్రత్యేక ఆహార మండలంగాచేయడమే ఆహారధాన్యాలలో ప్రభుత్వవ్యాపార పథకం ఉంది ఇది ఒక అఖిలభారత విధానం గనుక దీనినంతనూ పర్యాలోచన చేయవలసి ఉంది

ఆహారసమస్యను ఒక రాష్ట్రంలో పరిష్కరించడం సాధ్యంకాదు దేశవ్యాపిత సమస్య అందుచేత ఆ స్థాయిలోనే పరిష్కరించాలి 1953 నుండి రెండవరకం బియ్యంధర ఏవిధంగా పెరిగిందో ఈ అంకెలవలన తెలుస్తుంది

	మణుగు ధర
1953	రు 18 67
1954	15 88
1955	13 77
1956	18 17
1957	19 91
1958	19 50
1959	20 22

గోదావరి లోయ ప్రాంతంలో బొగ్గు

గనుల పరిశోధనకు పథకం ఆమోదించినట్లు మంత్రి వివరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 26

గోదావరి లోయ ప్రాంతంలో బొగ్గుగనుల పరిశోధన నిమిత్తం డ్రిల్లింగ్ జరిపే ఒక పథకాన్ని ఆంధ్ర ప్రభుత్వం ఆమోదించిందని పరిశ్రమల మంత్రి శ్రీ ఎ సి సుబ్బారెడ్డి నేడు శాసనసభ ప్రశ్నోత్తరా...మయంలో తెలియజేశారు

ఒక్కొక్కటి వెయ్యి అడుగుల లోతున మూడుచోట్ల భూమిలోపల రంధ్రాలు త్రవ్వవలసి ఉంటుందని, భద్రాచలం తాలూకా గొల్లగూడెం, ...పవరం, తోటపల్లిలో ఈ పని జ...తుందని మంత్రి తెలియజేశారు ...టపల్లిసమీపంలోని త్రిపుర నేనివీ ...లో ఇప్పటికప్పుడే ఈ త్రవ్వకం ...ర్యక్రమం ప్రారంభమైందన్నారు ఇంకా ఇలా అన్నారు "ఇక్కడ 308, నుండి 330 అడుగులలో ఒక అడుగు మందంగల బొగ్గుపొర ఉన్నట్లు తెలుస్తున్నది 600 అడుగుల లోతుకు వెడితే అయిదునుండి ఏడు అడుగుల మందాన బొగ్గుపొర లభించే సూచనలు ఉన్నాయి

ఇటీవల వరదవచ్చినపుడు ఈ ప్రాంతం మునిగిపోవడం వలన డ్రిల్లింగ్ ఆపుచేయబడింది తిరిగిత్వరలో ప్రారంభిస్తారు ఇక్కడ ఒకేచోట రంధ్రం పని ఆరంభమైంది ఇది 600 అడుగులు లోతుకు వెళ్లిన తరువాత మరిరెండు చోట్ల డ్రిల్లింగ్ ప్రారంభించవచ్చు

గోదావరి లోయలో బొగ్గులభించే సూచనలున్న ప్రాంతాలను భూగర్భ పరిశోధన భారత సంస్థవారు పరిశీలించారు కొత్తగూడెం గనుల ప్రాంతంలో కొన్నిచోట్ల గోండువన లక్షణాలుకల రాతిబొగ్గు ప్రదేశాలున్నట్లు కనుకొన్నారు ద్వితీయ ప్రణాళికాకాలంలో ఈ ప్రాంతాలలో కూడా డ్రిల్లింగ్ కార్యకలాపాలు కూడా చేర్చబడినాయి అయితే ఈ పరిశోధకుల ఫలితాలు ఇంకా తెలియలేదు భూగర్భ పరిశోధన భారత సంస్థవారు తోఁపిన సమాచారాన్ని బట్టి భద్రాచలం ప్రాంతంలో బొగ్గుపొరలు వ్యాపించి ఉన్నట్లు తెలుస్తూంది

గోదావరి కరకట్టలు

గోదావరి కరకట్టలను ఎత్తుచేసే నిమిత్తం ఆర్థిక సహాయం చేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరామనీ, కాని యింతవరకు సమాధానం రాలేదనీ పబ్లిక్ వర్క్సు శాఖా మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు ఒక ప్రశ్నకు సమాధానం యిచ్చారు 1 కోటి 9 లక్షలు వ్యయం కాగల పథకాన్ని వరదనివారణ బోర్డు సంసిద్ధం చేసిందని మంత్రి తెలియజేశారు

ఇరిగేషన్, వ్యవసాయం

ఇరిగేషన్, వ్యవసాయ శాఖలను

పొగాకుద్వారా కేంద్రానికి ముడుతున్న పొగాకు పన్నులో మనరాష్ట్రానికి ఎక్కువ వాటా కావాలి పశుపోషణ, అటవీశాఖలతో కలిపి ఒకే మంత్రిత్వంక్రిందకు తీసుకురావాలన్న కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ పరిపాలన కమిటీ సూచనను రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తోందని ... శ్రీ ...ంజీవయ్య ఒక ప్రశ్నకు జవాబు యిచ్చారు

బస్ కార్మికులకు ఉద్యోగాలు

కృష్ణాజిల్లాలో బస్‌లను జాతీయం చేసిన ఫలితంగా నిరుద్యోగులైన సుమారు 1100 మందికి రోడ్డురవాణా సంస్థలో ప్రత్యామ్నాయంగా పనులు చూపినట్లు రవాణా శాఖామంత్రి శ్రీ ఎస్ బి పి పట్టాభిరామారావుగారు ఒక ప్రశ్నకు సమాధానం యిచ్చారు కార్మికులను, ఉద్యోగులను తీసుకొనే విషయంలో రోడ్డు రవాణా సంస్థ తగిన నిబంధనలను రూపొందించుతూందని అనుబంధ ప్రశ్నకు మంత్రి సమాధానం యిచ్చారు

పోజ్నాన్‌లో రైల్వే మరమ్మత్తు పనివారి సమ్మె

వార్సా, ఫిబ్రవరి 26

పోజ్నాన్ (పోలెండు)లో రైల్వే మరమ్మత్తు ఫ్యాక్టరీలోని అయిదు వేలమంది కార్మికులు గత శుక్రవారం సమ్మె చేసినట్లు । సాధారణంగా నమ్మదగిన వర్గాలనుండి తెలుస్తున్నదని రాయిటర్ విలేఖరి తెలిపాడు

అధికారులు పనిభారాన్ని పెంచినందుకూ, అందువల్ల తమ సంపాదనలో కలిగిన తగ్గుదలకూ, నిరసనగా వీరు సమ్మెచేసినట్లు తెలుస్తున్నదని ఆ విలేఖరి వార్త

ఆవేళ మొదటి ష్‌ఫ్ట్ అంతా సమ్మె సాగిందనీ, రెండవ మూడవ ష్‌ఫ్ట్‌లలో పాక్షికంగా జరిగిందనీ అతను తెలిపాడు కార్మికుల కోర్కెలను గురించి ట్రేడ్‌యూనియన్ నాయకులు, ఫ్యాక్టరీ అధికారులు చర్చలు జరిపారు

ఈ సందర్భంలో ముప్ఫైమంది అవాంఛనీయమైన వ్యక్తులను అధికారులు అరెస్టుచేశారు రెండో రోజు నుండి ఫ్యాక్టరీలోపని మామూలుగానే సాగిందని ఆ విలేఖరి తెలిపాడు

పోలెండులోసమ్మె చట్టసమ్మతమే ఇతరమార్గాలన్నీ విఫలమయిన మీదట సమ్మె చేయడానికి కార్మికులకు అక్కడ హక్కున్నది

బెల్జియన్ మాజీ రాజు లియోపోల్డ్, ఆయన సతీమణి బ్రస్సెల్స్ నుండి బొంబాయి వచ్చారు

◆ ◆ ◆

1960 61 సంవత్సరానికి పంజాబ్ ప్రభుత్వ బడ్జెట్ అంచనాలను ఆర్థిక మంత్రి రాష్ట్రశాసనసభలో ప్రవేశపెట్టారు

రైల్వే బడ్జెట్

(1వ పేజీ తరువాయి)

లనీ శ్రీ రామానందతీర్థ (కాం) అన్నారు

కొందరు సభ్యులు, కొత్త రైల్వే మండలాలు ఏర్పాటు చేయాలని కోరారు శ్రీ విఠల్ రావు, శ్రీ స్వామి రామానంద తీర్థ ఆంధ్రకు కొత్త రైల్వే మండలి ఏర్పాటు చేయాలని ...చేశారు రైల్వేల అవినీతి నిర్మూలన సంఘం సిఫార్సు చేసినట్లుగా 8 వేల మైళ్ల రైలుమార్గానికి మించి ఏ మండలం లోను వుండరాదని, ఇది రైల్వేలను సమర్థవంతంగా,పొదుపుగా నిర్వహించడానికి తోడ్పడుతుందని శ్రీ విఠల్ రావు అన్నారు

విశాలాంధ్ర
సోవియట్ అనుబంధం

సోవియట్‌దేశంలో వ్యవసాయాభివృద్ధి

ఆధునిక పద్ధతులతో వ్యవసాయాభివృద్ధి

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ ప్లీనరీ సమావేశంలో క్రుశ్చేవ్ ప్రసంగం

1959 డిశంబరు 25వ తేదీన సోవియట్ కమ్యూనిస్టు పార్టీ కేంద్రకమిటీ ప్లీనరీసమావేశంలో ప్రసంగిస్తూ నికిటా క్రుశ్చేవ్, సప్తవర్ష ప్రణాళికా దశాంతానికి (1959 1965) తలసరి మాంసం ఉత్పత్తి విషయంలో అమెరికాను అందుకోడానికి సోవియట్ దేశానికి అద్భుతమైన అవకాశాలున్నాయని తెలియజేశారు ఇందుకు 1965 లో మాంసం వుత్పత్తి, సప్తవర్ష ప్రణాళిక నిర్దేశించిన 16 మిలియన్ టన్నులకు బదులు 20 నుండి 21 మిలియన్ టన్నులు వుత్పత్తి చేయవలసి వుంటుంది అంటే సగటున సాలుకు సుమారు 16 శాతం యీ వుత్పత్తి పెరగాలన్న మాట

“సోవియట్ దేశంలో వ్యవసాయాభివృద్ధి చాలా బాగా సాగుతున్నద”ని క్రుశ్చేవ్ అన్నారు

ఈ ఏడాది 2,845 000,000 పూడ్ల ధాన్యం సేకరించబడింది (ఒక పూడ్ సుమారు 16 కిలోగ్రాములకు గాని 36 పౌన్లకు గాని సమానం సుమా) గత నాలుగేళ్ళలో సగటుధాన్యం సేకరణ 3 బిలియన్ పూడ్లయింది అంతకు ముందు నాలుగేళ్ళలో 2 బిలియన్ పూడ్లయింది

ఈ సంవత్సరం దేశంలో 86 లక్షల టన్నుల మాంసం వుత్పత్తి అయింది 1959 తొలి 11 నెలల్లో సమిష్టి క్షేత్రాలలోనూ, ప్రభుత్వ క్షేత్రాలలోనూ మాంసం వుత్పత్తి 32 శాతం పెరిగింది మాంసం కొనుబడులు 36 శాతం పెరిగింది

ప్రత్తి ప్రొక్యూర్‌మెంటు 4,689000 టన్నులు అయింది “మన దేశ చరిత్రలో యింత ఎక్కువగా ఎన్నడూ ప్రత్తి సేకరణ జరగలేదు” అన్నారు క్రుశ్చేవ్

ప్రభుత్వం సమిష్టి క్షేత్రాల నుండీ, ప్రభుత్వ క్షేత్రాల నుండీ నాటికి 83 వంతుల మాంసం కొన్నదని క్రుశ్చేవ్ అన్నారు. పాలవిషయంలో ఈ కొనుబడి 92 శాతం “ఇది సామ్యవాద వ్యవసాయ పద్ధతికి ఒక ఘన విజయం సామ్యవాద విభాగమే నగరాలకు ప్రధానంగా మాంసం, పాలు సరఫరా చేస్తున్నది మాంసంవగైరాలకు గల గిరాకిని సమిష్టి క్షేత్రాలూ, ప్రభుత్వ క్షేత్రాలు యీడేరుస్తున్నవి” అన్నారాయన

1959 లో సోవియట్ దేశం వెన్న వుత్పత్తిలో తలసరి అమెరికాను దాటిపోయిందని క్రుశ్చేవ్ అన్నారు

ఈ ఏడాది సోవియట్ దేశం 845,000 టన్నుల వెన్నను వుత్పత్తి చేసింది, అంటే తల ఒక్కంటికి సగటున 4కిలోగ్రాము లన్నమాట అమెరికన్ వ్యవసాయశాఖవారి అంచనాల ప్రకారం యీ ఏడాది అమెరికా (రైతులుచేసే, వుత్పత్తితో సహా) 658,000 టన్నుల వెన్న లేదా తలవక్కంటికి 3 7 కిలోగ్రాములు వుత్పత్తి చేస్తుంది.

వ్యవసాయ పదార్థాల వుత్పత్తిని ఎక్కువ చేయడానికి శ్రమ వుత్పత్తి శక్తిని మరింత పెంపొందించడం ఒక నిర్ణయాత్మకమైన అంశం అన్నారు క్రుశ్చేవ్

“శ్రమ ఉత్పత్తి శక్తిని ఎక్కువ చేయడమంటే యాంత్రీకరణ యంత్రాలపై బాగా ప్రావీణ్యం సంపాదించడం వాటిని వుపయోగించుకోవడాన్ని తెలుసుకోవడం అన్నమాట. దీనిపై మనమిప్పుడు ప్రత్యేక శ్రద్ధ వహించాలి”అన్నారు క్రుశ్చేవ్

వ్యవసాయంలో మన మిప్పుడు పంటలువేసే ప్రదేశాన్ని ఎక్కువ చేయడమే కాకుండా, వుత్తమ వ్యవసాయ పద్ధతులద్వారా అధిక శ్రమ వుత్పత్తిశక్తిని సాధించి పంటను ఎక్కువ చేయాలి, వుత్పత్తి ఖర్చులు తగ్గించాలి, అన్నారాయన

“పంటభూముల వైశాల్యాన్ని ఎక్కువచేసి అధిక వుత్పత్తిని సాధించడం కాకుండా, భూమిని అధిక నైపుణ్యంతో సాగుచేసి, ప్రతిహెక్టరు భూమినుండీ ఖర్చుపెట్టిన ప్రతి శ్రమ యూనిట్‌కూ గరిష్ట ప్రమాణంలో పంట పండించాలి 'యిదీ మన ధోరణి” అన్నారాయన

అయితే వ్యవసాయాభివృద్ధిలో యింకా అనేక పెద్ద లోపాలున్నాయని క్రుశ్చేవ్ అన్నారు. ముఖ్యంగా యీ ఏడాది కజక్‌స్తాన్ తన కర్తవ్యాలను నెరవేర్చలేక పోయిందనీ, ప్రధానంగా వ్యవసాయపు పని అసంతృప్తికరమైన పద్ధతిలో జరిగిందనీ ఆయనన్నారు.

కజక్‌స్తాన్‌లో ధాన్యంపంట బాగా పండింది కాని నిర్వహణ సరిగ్గా లేకపోవడంవల్ల పంటను పూర్తిగా కోయడం జరగలేదు నవంబరు 11 నాటికి ధాన్యం పంటలు 1,718,000 హెక్టర్ల ప్రదేశంలో కోయడం జరగలేదు.

కజక్‌స్తాన్‌లో నిర్వహణ సరిగ్గా లేకపోవడంవల్ల ప్రభుత్వం చాల నష్టపోయింది. అయితే కజక్ రిపబ్లిక్, ముఖ్యంగా వుత్పత్తిని, ప్రభుత్వానికి మాంసం అమ్మకమూ ఎక్కువ చేయడంలో, చాల విజయాలు సాధించింది అని నొక్కిచెప్పారు క్రుశ్చేవ్

సమిష్టి క్షేత్రాలకూ, ప్రభుత్వ క్షేత్రాలకూ ఇంజనీర్లనూ, మెకానిక్కులను ఎక్కువ తర్ఫీదు చేసి యివ్వడం తక్షణ కర్తవ్యమని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ ప్రథమ కార్యదర్శి ఉద్ఘాటించారు

ప్రత్తి, పంచదారదుంప, బంగాళాదుంపలు, సోయా చిక్కుడు, మామూలు చిక్కుడు, తదితర పంటలను కరీర శ్రమలేకుండా సాగుచేసే సమస్యను పరిష్కరించవలసిన సమయం వచ్చింది అన్నారాయన ఇందువల్ల శ్రమవుత్పత్తి శక్తి బాగా పెరిగి, వుత్పత్తి ఖర్చులు తగ్గుతాయి

కేడర్లను సవ్యంగా పంపకం చేయడం, వారికి శిక్షణ, చాకచక్యంగా వారిని వుపయోగించుకోవడం యిదే గ్రామసీమలలోని పని అంతటికీ మూల విషయం అన్నారాయన

సమిష్టి క్షేత్రాలలో శ్రమకు ప్రతిఫలం గురించి చెబుతూ క్రుశ్చేవ్ అది వ్యవసాయోత్పత్తి పెరుగుదలకు ప్రోత్సాహమివ్వాలని అన్నారు

సమిష్టి క్షేత్రాలలో శ్రమకు ప్రతిఫలమిచ్చే ఎలాంటి పద్ధతిని మనం ప్రవేశపెట్టాలంటే, అది ఎవరికైనాసరే అత్యధికమూ, పూర్తిగా అసమర్థనీయమూ అయిన ఆదాయాలను అరకట్టి, సహకార వుత్పత్తి ఇతోధికాభివృద్ధికై సమిష్టి రైతులకు ప్రోత్సాహం కల్పించేటటువంటిదై వుండాలి అన్నారాయన

వ్యవసాయపు పని యాంత్రీకరణనూ, సమిష్టి రైతుల నైపుణ్యాన్ని, శ్రమ నిర్వహణనూ మరింత అభివృద్ధి చేయడంతోబాటు, పారిశ్రామిక సంస్థలలో వలెనే సమిష్టి క్షేత్రాలలో మరింత అభ్యుదయకరమైన ఉత్పత్తి కోటాలనూ, పనికి ప్రతిఫలమిచ్చే రేట్లనూ (పీసురేట్లు) జాగ్రత్తగా పునరాలోచించి ఏర్పరచడం మంచిది

ఇది శ్రమ వుత్పత్తి శక్తిని ఎక్కువ చేస్తుంది, [illegible] ప్రతిక్షేత్రవుత్పత్తి విస్తృతికి [illegible] చేకూరుతుంది. సమిష్టి రైతుల జీవన ప్రమాణాన్ని వృద్ధి చేస్తుంది

సోవియట్ దేశం సప్తవర్ష ప్రణాళికలోని తొలి సంవత్సరాన్ని గొప్ప ఉత్సాహంతో పూర్తి చేస్తుంది 11 మాసాలలో పారిశ్రామికోత్పత్తి ప్లానులో సూచించినది 7 7 శాతమే అయితే వాస్తవంగా 11 3 శాతం పెరిగింది ఇది చాల మంచి ప్రోత్సాహకరమైన ప్రారంభం

సప్తవర్ష ప్రణాళిక తొలి సంవత్సరంలో ఒక వెయ్యికి పైగా కొత్త పారిశ్రామిక సంస్థలు పని ప్రారంభిస్తాయి ఇవి చాల పెద్దవి ప్రజల జీవన ప్రమాణాన్ని యింకా పెంపొందించే పథకాలు జయప్రదమవుతున్నాయి.

1959 తొలి 11 మాసాలలోనూ ప్రజలకు మాంసం పదార్థాల అమ్మకం 20 శాతమూ, పాడి పదార్థాలు 10 శాతమూ గుడ్లు 9 శాతమూ, పంచదార 10 శాతమూ, గత ఏడాది 11 నెలలతో పోలిస్తే ఎక్కువయింది

వ్యవసాయ ప్రగతిని గూర్చి చెబుతూ క్రుశ్చేవ్, 1953 లోనూ, 1955 లోనూ సోవియట్ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ ప్లీనరీ సమావేశాల నిర్ణయాల తర్వాత (వ్యవసాయ రంగంలో అప్పుడుండిన లోపాలను పార్టీ పట్టుదలగా బయటపెట్టింది) అమెరికాలోని అభివృద్ధినిరోధక పత్రికలు, సమిష్టి వ్యవసాయ క్షేత్రాలు అపఖ్యాతిపాలయాయనీ, సోవియట్ వ్యవసాయరంగంలో సంక్షోభం ఏర్పడిందనీ ప్రచారం చేశాయని అన్నారు ” ఇప్పుడు సోవియట్ ప్రజలు వాటికి “సంక్షోభాన్ని” చూపించారు ఇది యింకా ప్రారంభం అవి దానికి అలవాటుపడడం మంచిది ” అన్నారాయన

తలసరి వెన్న వుత్పత్తిలో మేము అమెరికాను దాటిపోయాము మా మొత్తం పాల వుత్పత్తికూడా అమెరికాలోని వుత్పత్తికంటె అధికమే మాంసం వుత్పత్తిలో కూడా మేము అమెరికాను దాటిపోయే కాలం అట్టే దూరంలేదు, అన్నారు క్రుశ్చేవ్

ఆయనింకా యిలా అన్నారు “పశుసంబంధమైన పదార్థాల వుత్పత్తిలో మేము అమెరికన్లను అందుకొని అధిగమించినట్లయితే వారు మాపై కోపగించ నవసరంలేదు ఎందుకంటే అందువల్ల వారికేమీ దెబ్బతగలదు మాదేశంలో ఎక్కువగా మాంసం, పాలు, వెన్న వున్నట్లయితే మా ప్రజలు మరింత సుఖంగా జీవిస్తారు.

ఈ కేంద్ర కమిటీ ప్లీనరీ సమావేశం వ్యవసాయ రంగంలోని శక్తులను సమీకరించే సమావేశం కొంతవరకు, విస్తృతం చేయబడిన యీ ప్లీనరీ సమావేశం ఒక విధమైన పార్టీ మహాసభ లాంటిది దీనికి అనేక మంది పార్టీ కార్యకర్తలు, శాస్త్రజ్ఞులు, సమిష్టి క్షేత్ర అధ్యక్షులూ, వుత్పత్తిలో కొత్త విషయాలు కనిపెట్టినవారూ వచ్చారు “నిత్యం పార్టీతోబాటు పనిచేస్తున్నప్పటికీ పార్టీకి చెందని యితరులు అనేకమంది యిక్కడున్నారు పార్టీ కార్యకలాపాలు సమస్త ప్రజల కార్యకలాపాలతో విలీనమవుతున్నాయి పార్టీకి చెందని వారు పార్టీ సభ్యులతో చేతులుకలిపి పనిచేస్తున్నారు ఇదే మనశక్తికి మూలాధారం,” అని నొక్కి చెప్పేరు క్రుశ్చేవ్

సప్తవర్ష ప్రణాళిక రెండవ సంవత్సరంలో వ్యవసాయాభివృద్ధి ఫలితాలను సమీక్షించడానికి 1960 డిశంబరులో బహుశా ఒక ప్రత్యేక ప్లీనరీ సమావేశం జరుగుతుందని ఆయనన్నారు ఇది అందరికీ చాల వుత్సాహం కలిగిస్తుంది

సోవియట్ దేశం అద్భుతమైన విజయాలు సాధించిందని మరొకసారి క్రుశ్చేవ్ ఉద్ఘాటించారు సామ్రాజ్యవాదానికి శత్రువులైన వారు సోవియట్ దేశ విజయాలవల్ల నిరుత్సాహపడుతున్నారు అటువంటి విజయాలవల్ల మనం మరింత ఆత్మవిశ్వాసంతో నూతన విజయాల సాధనకు పురోగమించగలము మనం ఉన్నత శిఖరాలకు చేరుతున్నాము చాల వేగంగా పురోగమిస్తున్నాము కాబట్టి యింకా ఎక్కువ వేగంగా యింకా నూతనశిఖరాలకు చేరుకోవడం మనకిప్పుడు సులభం, అన్నారాయన

మాల్డావియా రిపబ్లిక్ టిరాస్‌పాల్ జిల్లా పార్కనీ గ్రామ బోర్డింగు స్కూలు విద్యార్థిని జెన్యావాలోపినా మేలురకమైన కోడిపిల్లలను ఉత్పత్తి చేయుటలో మేటి

సహకారవ్యవసాయం

రచన

వై. బోరిసోవ్

వ్యక్తిగత వ్యవసాయం కంటే సహకార వ్యవసాయంలో నిశ్చితమైన లాభాలు ఉన్నాయన్న దాంట్లో యెటువంటి సందేహమూ ఉండడానికి వీల్లేదు ఎందువల్లనంటే సహకార వ్యవసాయంలో ఉత్పత్తి సాధనాలను సమర్థవంతంగా, పొదుపుగా వినియోగించుకోడానికి వీలుంటుంది ఈ పద్ధతి వ్యవసాయంలో ఆధునిక యంత్రాలను, ఉత్తమ సాంకేతిక పద్ధతులను ప్రవేశపెట్టడానికి యెక్కువ అవకాశాలు ఉంటాయి వ్యక్తిగత కమతాల్లో చెల్లాచెదరై ఉండిపోయే మనవ్యశక్తినీ, భౌతిక మూలాధారాలను ఒక్కచోటుకు చేర్చుతుంది వెనుకబడిన వ్యవసాయ పద్ధతికి చిహ్నమైన కొయ్యనాగలి స్థానంలో ఆధునిక యంత్రాలను ఉపయోగించడం సాధ్యమవుతుంది చిన్నవి, వెనుకబడినవీ అయిన వ్యక్తిగత కమతాలు బాగా అభివృద్ధి పొందిన పెద్ద సమిష్టి కమతాలుగా రూపొందడం చారిత్రకావసరం రైతు విముక్తి పొందడానికి యిదొక్కటే మార్గం అతడు స్వశక్తుడైనను క్రుంగదీస్తున్న దారిద్ర్యంనుండీ వెనుకబాటు తనంనుండీ బయటపడడానికి దీనికిమించిన మార్గం వేరే లేదు

కాని ఒక ప్రత్యేకమైన సాంఘిక పరిస్థితుల్లో మాత్రమే రైతాంగం సమిష్టి వ్యవసాయ విధానాన్ని సాధించుకోడానికి వీలుంటుంది అక్టోబరు విప్లవానికి పూర్వముండిన్న పరిస్థితుల్లో సహకార సంఘాల కార్యకలాపాలు పరిమితమై ఉంటుండేవి అప్పుల నివ్వడం, వస్తువులను సరఫరా చేయడం, పంటను అమ్మిపెట్టడం మాత్రం అప్పటి సహకార సంఘాలు నెరవేరుస్తూ ఉండేవి సహకార సంఘాలు, అవి అస్తిత్వంలో ఉన్న ఆర్థిక, సాంఘిక వ్యవస్థలకు సంబంధం లేకుండా ఉండజాలవు ప్రభుత్వాధికారం, పరిశ్రమలు, బ్యాంకులు వాటిపై ఒక ప్రత్యేక ప్రభావాన్ని కలుగజేసి వాటికొక విశిష్ట రూపాన్నిస్తాయి కాబట్టి సహకార సంఘాల స్వభావం, అవి అస్తిత్వంలోఉన్న సాంఘిక వ్యవస్థపైన ఆధారపడి ఉంటుంది

జారు రాజులనాటి రష్యాలో సహకార సంఘాలు

ఇంతకుపూర్వం తెలియజేసినట్లు విప్లవానికి పూర్వపు రష్యాలోగూడా సహకారసంఘాలు ఉంటుండేవి కాని, నేటి సోషలిస్టు సహకార సంఘాలకూ, అప్పటి సహకార సంఘాలకు పోలికయే కొంచెము కనబడదు అన్ని పెట్టుబడిదారీ దేశాల్లో ఉన్నట్టుగానే ఆ కాలంనాటి రష్యాలోగూడా వ్యక్తిగత సంస్థలకు భిన్నమైన పెట్టుబడిదారీ సహకార సంస్థలు ఉంటుండేవి జవుళి, పంచదార మొదలైన గుత్తవ్యాపార సంస్థలలాంటి వాటితో సన్నిహిత సంబంధాలు వుంటుండేవి గుత్తవ్యాపార సంస్థలకు ఆ సహకార సంఘాలు "వ్యవసాయపు ముడిసరుకులను చేకూర్చిపెడుతుండేవి మార్కెటింగు సహకార సంఘాలు నిజానికి రైతులనుండి సరుకులను కొని, గుత్త వ్యాపార సంస్థలకు అమ్మే గుత్త వ్యాపార సంస్థల ఏజన్సీలుగా వుంటుండేవి గ్రామీణ ప్రాంతాలకు వ్యవసాయ పనిముట్లు, యెరువులు మొదలైనవాటిని సరఫరా చేసే సహకార సంఘాలు కూడా పూర్తిగా గుత్తపెట్టుబడి సంస్థలపైన ఆధారపడి వుంటుండేవి పరపతి సహకార సంఘాలకు సంబంధించినంతవరకూ అవి బ్యాంకులపైన ఆధారపడివుంటుండేవి

గ్రామీణ సహకార సంఘాలు కులక్కులచేత-గ్రామీణ ప్రాంతపుధన వంతులచేత — నడపబడుతూ వారి ప్రయోజనాలకే ఉపయోగపడుతూ ఉండేవి ఆ సహకార సంస్థలు రైతుల ఇబ్బందులను తగ్గించడానికి బదులు, వారు ధనిక రైతులపైన మరింత యెక్కువగా ఆధారపడేటట్లు చేస్తుండేవి

అప్పటి సహకార సంఘాల కూడికను గమనించినట్లయితే వాటి స్వభావం బాగా అర్థమయిపోతుంది ఉదాహరణకు, వెన్నను తయారుచేసే సహకార సంఘాలలో దాదాపు 60 శాతం సభ్యులు ధనిక రైతులే పేద రైతులకు వాటిలో స్థానం

(మిగతా 4వ పేజీలో)

న్యూఢిల్లీ ప్రపంచ వ్యవసాయ ప్రదర్శనలోని సోవియట్ ప్రదర్శనశాలను తిలకిస్తున్న శ్రీ క్రుశ్చేవ్, శ్రీ నెహ్రూ

సూరత్‌ఘర్ వ్యవసాయక్షేత్రం

జాతీయ ఆర్థికాభ్యున్నతికి మహోపకృతి

భారత, సోవియట్ సహకారానికి మేలుబంతి

రచన

శ్రీ సురేంద్రకుమార్

ఒక చెంప దహించి వేస్తుంటుంది ఎండ ఇంకొక చెంప తెరిపిలేని ఇసుక తుఫానులు తుఫానుల మధ్య పొరజాచుకొంటున్న పెద్ద పెద్ద ఇసుక తిన్నెలు—ఇది సూరత్‌ఘర్‌లో అడుగు పెట్టగానే కనుపించే మొట్టమొదటి దృశ్యం భారత దేశానికంతటికీ పెద్దదైన యాంత్రీకృత వ్యవసాయ క్షేత్రం అననుకూలమైన ఈ రాజస్తాన్ ప్రాంతంలో నెలకొల్పబడ్డదంటే నాకు అసలు నమ్మశక్యం కాలేదు రైలు దిగాక మోటారులోని నాతోపాటు యాంత్రీకృత వ్యవసాయ కేంద్రం దాకా వస్తున్న మన్నాను ఈ మాట వినగానే అతను కలవరపడ్డట్టు నావంక కళ్ళు విప్పార్చి చూడ మొదలు పెట్టాడు ఒక క్షణం ఆలోచించి మీరు పోవలసింది రూసీ వ్యవసాయి క్షేత్రానికా?” అని అడిగాడు

ఆ సూరత్‌ఘర్ వ్యవసాయ కేంద్రానికి 'రూసీ ఫారమే” అన్న ఈ పేరు వాడుకలో వచ్చినట్లుంది అయినా ఇప్పుడు ఈ 'రూసీ ఫారం లో రష్యన్లు లేనేలేరు నాకిది ఆశ్చర్యమనిపించింది ప్రధాన కార్యాలయం దగ్గర విచారిస్తే, అవును, తమ పని ముగించుకొని రష్యన్ నిపుణులంతా తిరిగి స్వదేశానికి వెళ్లిపోయినారని అక్కడి అధికారులు నాతో అన్నారు అక్కడక్కడ వరుసవరుసలుగా పెట్టబడివున్న వందలాది వ్యవసాయ యంత్రాలవంక చూపుతూ “అయితే ఇప్పుడు జటిలమైన ఈ సోవియట్ యంత్రాలచేత పనిచేయించడం, వీటిని నడపడం, అవసరమైతే బాగుచెయ్యడం, వాటిని నిర్వహించుకోవడం మొత్తం ఈ పనులన్నీ, సోవియట్ ప్రవీణుల నిమిత్తంలేకుండా జరుపుకో వన్నమాట అంతేనా?” ప్రశ్నించాను ఆ ప్రశ్నకు స చెబుతూ క్షేత్ర ప్రధానాధి మేజర్ జనరల్ మహాదేవ్ సి “ప్రతిదీ మీరే ప్రత్యక్షంగా తెలుసుకోవచ్చును కదా, రండి” వ్యవసాయ శాఖాధికారి శ్రీ ఎస్ డి గుప్తాను పిలిచి వారు యాత్రకు తిప్పిచూపమ న అనేక రోడ్లను, పొలా పొదలను దాటుకుంటూ మా రయ్యమని పోతున్నది మనుషులూ, మరలూ కొనసాగిస్తున్న ఆ బృహత్తర కృషి విస్మయం కలిగిస్తున్నది పెద్ద పెద్ద కోతయంత్రాలు, ట్రాక్టర్లు, బుల్‌డోజర్లు, ఖనన యంత్రాలు సరుకులబండ్లు, ఒకటేమిటి? వివిధాలైన ఈ బృహత్తర యంత్రాలను మన భారతీయ ప్రవీణులే నడుపుతున్నారు

క్షేత్రం నెలకొల్పబడిన తరువాత మహత్తర ఫలితాలు సాధించబడ్డాయి క్షేత్రపు అధీనంలోవున్న 29,166 ఎకరాల భూమిలో ఇప్పటికి 16,988 ఎకరాలు సాగుకు తీసుకురాబడ్డాయి, ఈ క్షేత్రపు వ్యవసాయ ప్రవీణుడు శ్రీ గుప్తా 1960 ప్రథమార్థం పూర్తయ్యేటప్పటికి దాదాపు 30,000 ఎకరాల భూమి సాగుకొస్తుందని చెప్పారు సోవియట్ వ్యవసాయ యంత్రాలు, వీలయినంత ఎక్కువ భూమిని సాగుకు తీసుకురావడానికి రేయింబవళ్లు పని చేస్తున్నాయి. 1960 మధ్యకల్లా మొదటి [illegible] పైగా పని పూర్తి చెయ్యబడుతుంది ఇంత స్వల్పకాలంలో ఈ కృషి నెరవేర్చబడడానికి దోహదం చేసింది ప్రధానంగా యంత్రాలనక తప్పదు గడిచిన ఋతువులో వచ్చిన గోధుమ పంటనుబట్టి వ్యవసాయ యాంత్రీకరణ ఎంత ప్రయోజనాత్మకమైనదో అర్థం చేసుకోవచ్చు సగటున మనదేశంలో గోధుమపంట ఎకరానికి 7 మణుగులను మించలేదు ఈ యాంత్రిక వ్యవసాయ క్షేత్రంలో సగటు ఎకరానికి 20 మణుగుల గోధుమ రాబట్టబడ్డది

ఇప్పటికి సాగుకు తీసుకవచ్చిన 14,154 ఎకరాల భూమిమీద క్షేత్రానికి మంచి ప్రతిఫలం వచ్చింది 1956-57వ సంవత్సరంలో ఖరీఫ్ పంటలు పెట్టబడలేదు రబీ మీద 20,190 మణుగులు వచ్చింది. ఆ తరువాతసంవ మణుగుల ఖరీఫ్ పంట, 1 గుల రబీపంటవచ్చింది పంటలలో వచ్చింది

వ్యవసాయోత్పత్తి ఎంతో ముందంజ వేయగలుగుతుంది

ఈ సూరత్‌ఘర్ వ్యవసాయ క్షేత్ర కృషి ఒక్క ధాన్యోత్పాదనకే పరిమితమై ఉండదు మేలురకపు విత్తనాలను కట్టడం ఉద్యానాలను తోట

(మిగతా 4వ పేజీలో)

స్టాలిన్ సమిష్టిక్షేత్రంలోని తమ దళంయొక్క మొక్కజొన్న పంటను పరీక్షిస్తున్న పై డోలియుక్ (రెండుసార్లు హీరో ఆఫ్ సోషలిస్టు లేబర్)

పరిశ్రమలేని సోవియట్ వ్యవసాయాభివృద్ధికి ప్రాతిపదిక

సోవియట్ దేశంలో వ్యవసాయాభివృద్ధి శీఘ్రగతిని కొనసాగుతున్నది గత ఐదు సంవత్సరాల్లో సోవియట్ దేశంలో మొత్తం వ్యవసాయోత్పత్తి సాలీనా 8.6 శాతం చొప్పున పెరుగుతూ వస్తున్నది ఇది చాల శీఘ్రగతిని కొనసాగుతున్న వ్యవసాయాభివృద్ధి సోవియట్ దేశ జాతీయార్థిక రంగాభివృద్ధి కోసం ఉద్దేశించబడిన సప్తవర్ష ప్రణాళికలో ముఖ్యమైన వ్యవసాయ దినుసుల ఉత్పత్తి విషయంలో 70 శాతం అభివృద్ధిని సాధించే లక్ష్యం పెట్టుకొనబడినది సప్తవర్ష ప్రణాళికా కాలంలో ఇప్పటికి ఇంకా ఒక్క సంవత్సరమే గడచినప్పటికీ, సోవియట్ దేశ వ్యవసాయ రంగం బ్రహ్మాండమైన అభివృద్ధిని సాధించింది ఈ విషయం యీమధ్య జరిగిన సోవియట్ దేశ కమ్యూనిస్టు పార్టీ కేంద్రకమిటీ ప్లీనరీ సమావేశంలో (డిసెంబరు 1959) ధృవపడింది సమిష్టి వ్యవసాయక్షేత్ర రైతులూ ప్రభుత్వ వ్యవసాయ క్షేత్ర రైతులూ యీ సమావేశంలో మాట్లాడుతూ, సప్తవర్ష ప్రణాళికను అనుకున్న సమయంకంటే ముందే - నాలుగు లేదా ఐదు సంవత్సరాలలోపల - పూర్తి చేస్తామని ప్రకటించారు సోవియట్ల దేశంలో నేడు ధాన్యం, బంగాళదుంపలు, పత్తి మొదలైన వ్యవసాయ దినుసులు బ్రహ్మాండమైన మొత్తాల్లో ఉత్పత్తి చేయబడుతున్నాయి ఉదాహరణకు సోవియట్ దేశం నేడు పాలను, వెన్నను అమెరికాకంటే యెక్కువగా ఉత్పత్తి చేస్తున్నది

ఈ విజయాలు సాధించబడడానికి గల రహస్యాలేమిటి? జారు రాజుల పరిపాలనలో వెనకబడి ఆదిమస్థితిలో ఉంటూవచ్చిన మా దేశ వ్యవసాయ రంగం బాగా అభివృద్ధి పొందిన ఉన్నతోత్పాదక శక్తిగల ఆర్థికశాఖగా రూపొందడానికి గల కారణాలేమిటి?

రష్యాలో సాంఘిక సంబంధాలతో సహా అన్ని విషయాలలోనూ మౌలికమైన మార్పులను తీసుకొని వచ్చిన అక్టోబరు మహావిప్లవమే ఇందుకు మొదటి కారణం భూమి వ్యక్తిగత ఆస్తిగా ఉంటూవచ్చిన పరిస్థితులు అంతరించాయి అది ప్రజల ఆస్తిగా మార్చబడి వ్యవసాయం చేసేవారి హస్తగతం చేయబడింది

రైతులకు భూమిని యివ్వడంతో పని పూర్తికాలేదు వారికి అవసరమైన సహాయాన్నంతా చేయవలసి వచ్చింది మంచి వ్యవసాయ పద్ధతులు వారికి నేర్పింపబడ్డాయి [illegible]కి యెరువులు, వ్యవసాయ [illegible]లు సరఫరా చేయవలసి [illegible] సోవియట్ ప్రభుత్వము, [illegible]ట్ దేశ కమ్యూనిస్టు [illegible]లపట్ల యెల్లప్పుడూ [illegible] వచ్చాయి.

రంగంయొక్క అవసరాలను దృష్టిలో పెట్టుకొని రూపొందింపబడుతూ వచ్చింది బాగా అభివృద్ధిని పరిశ్రమలు లేకపోయినట్లయితే వ్యవసాయ రంగంలో యింతటి వేగంతో కూడిన అభివృద్ధినీ, యింతటి ఘన విజయాలను సాధించడం అసాధ్యమయిపోయేది ఉదాహరణకు పంటను యెక్కువగా పండించే విషయాన్ని తీసుకొందాం ఈ విషయం భూమిని చక్కగా సేద్యం చేయడంపైన ఆధారపడి ఉంటుంది ఆదిమకాలపు నాగలి సహాయంతో యిది సాధ్యంకాదు ఇందుకు యంత్రాలు అవసరం ఈనాడు సోవియట్ దేశం శక్తివంతమైన ట్రాక్టర్లు మొదలైన విభిన్న యంత్ర పరికరాలను ఉత్పత్తి చేస్తున్నది మా దేశపు తూర్పు మండలాల్లో రెండు సంవత్సరాల కాలంలోపల మూడుకోట్ల అరవైలక్షల హెక్టార్ల బంజరు భూమి సేద్యంలోకి తీసుకొని రాబడింది ఈ భూమిద్వారా సోవియట్ల దేశానికి అదనంగా మూడుకోట్ల యాభైలక్షల టన్నుల ధాన్యం లభించింది యంత్రాలు లేనిదే యీ మహత్తర విషయాన్ని సాధించడం సాధ్యమేనా? ఎన్నటికీ సాధ్యం కాదు! వ్యవసాయరంగానికి అవసరమైన యంత్రాలన్నింటిని సోవియట్ పరిశ్రమలు సరఫరా చేస్తాయి రెండు సంవత్సరాల కాలంలో కజక్‌స్తాన్, ఓల్గా ప్రాంతం, సైబీరియాలలోని బీడు భూముల సేద్యంకోసం 350 000 ట్రాక్టర్లు, ఇంకా పెద్ద సంఖ్యలో ఇతర యంత్రాలు, పనిముట్లు సరఫరా చేయబడ్డాయి

రచన పొపోవ్

పంటకోత, నూర్పుడు పనులు యెంతటి కష్టమైనవో రైతులందరికీ తెలుసు ఉదాహరణకు పత్తిపొలాల్లో పత్తిని తీయడం విషయం తీసుకుందాం. ఇది చాలా కష్టమైన పని. మా మధ్య ఆసియా రిపబ్లిక్‌లలోని పత్తిపొలాలు అనేక కిలోమీటర్ల విస్తీర్ణంలో వుంటాయి రైతులు శ్రమ లేకుండా పత్తిని ఏరడానికిగాను సోవియట్ ఇంజనీర్లు ఒక కొత్తరకం యంత్రాన్ని తయారు చేశారు

అనేకరకాల యంత్రాలు

సోవియట్ దేశ వ్యవసాయరంగం గోధుమ పంటనుకోసి నూర్చడానికి బంగాళదుంపలను బయటికి తీయడానికీ, పశువులకు గ్రాసాన్ని తయారు చేయడానికీ ఖనిజపు యెరువులను వేయడానికీ వివిధరకాల యంత్రాలను ఉపయోగిస్తున్నది పంటను యెక్కువగా పండించడానికి యివన్నీ అవసరం, ఏ విభిన్న ప్రాంతాల్లో ఖనిజపు యెరువు ఉత్పత్తి కోసం పెద్ద యంత్రాగారాలు నెలకొల్పబడ్డాయి ఉజ్బెక్ సోవియట్ సోషలిస్టు రిపబ్లిక్ రాజధాని టాష్కెంటుకు సమీపంలో ఉన్న చిర్ చిక్ అనే పట్టణంలో ఇటువంటి యంత్రాగారం ఒకటి నిర్మింపబడింది ఇక్కడ విద్యుచ్ఛక్తి సహాయంతో నీరునుండి, గాలినుండి నత్రజని యెరువులు సరాసరిని తయారు చేయబడుతాయి ఈ యెరువులు పత్తిపొలాలకు సరఫరా చేయబడుతున్నాయి

సోవియట్ దేశంలో పొలాలకు నీటి వసతులను కలిగించే పని పెద్ద పెట్టున కొనసాగుతున్నది మధ్య ఆసియా రిపబ్లిక్‌లలో అనేక కాల్వలు తవ్వబడుతున్నాయి కారా - కుమ్ కాలువ యిప్పుడు నిర్మాణంలో ఉన్నది స్టెప్పీ భూములకు నీటి సదుపాయాలను కల్పించే పని కొనసాగుతున్నది మట్టి త్రవ్వకపు యంత్రాలు, బుల్‌డోజర్లు, స్క్రేపర్లు, గ్రేడర్లు మొదలైనవి లేకపోయినట్లయితే యీ పనంతా సాధ్యమయి ఉండేదికాదు ఈ యంత్రాలుగూడా మా పరిశ్రమల చేత తయారు చేయబడుతున్నాయి ఉరల్స్‌లో ఉన్న ఒక యంత్రాగారం బ్రహ్మాండమైన ఎక్స్‌కవేటర్లను తయారు చేస్తున్నది ఈ ఎక్స్‌కవేటర్ల బక్కెట్టు ఒక్కొక్కటి ఒక మోటారు లారీని ఉంచడానికి వీలైనంత పెద్దది

యంత్రాల ఉత్పత్తికోసం ఇనుము అవసరమన్న విషయాన్ని మరువకూడదు ఇనుము, ఉక్కు లేనట్లయితే ట్రాక్టర్లు, ఎక్స్‌కవేటర్లమాట అటుంచి మామూలు నాగలిని తయారుచేయడమైనా సాధ్యం కాదు సోవియట్ దేశం నేడు ఇనుమును, ఉక్కును బ్రహ్మాండమైన మొత్తాల్లో తయారు చేస్తున్నది

పారిశ్రామిక రంగం అభివృద్ధి అయినప్పుడే వ్యవసాయాన్ని యాంత్రీకృతం చేయడం సాధ్యపడుతుంది



కజక్‌లో 28 గార్డ్సుమెన్ జిల్లాలోని పాన్‌ఫిలోవ్ వ్యవసాయ క్షేత్రంలో యంత్ర సహాయంతో జంటవిత్తనాలు నాటుతున్న దృశ్యం

అక్టాయబర్ సమిష్టి క్షేత్రంలో కూరగాయ మడులకు హెలికాప్టరుతో తెగుళ్ళమందు చల్లుతున్న దృశ్యం

సప్తవర్ష ప్రణాళిక - సోవియట్ వ్యవసాయ ప్రగతి

ఈ సంవత్సరారంభంలో మాస్కో మండలంలోని వోస్కోయి మార్తా సమిష్టి వ్యవసాయక్షేత్ర సభ్యుల ఒక సమావేశం [illegible] ఆ సమావేశం నన్ను బాగా ఆకర్షించింది రాబోయే ఏడు సంవత్సరాల్లో తమ క్షేత్రంయొక్క ఆర్థికాభివృద్ధి గురించి తీవ్రంగా చర్చించారు

మాస్కో మండలంలోని ఈ సమిష్టి వ్యవసాయ క్షేత్రం అంత పెద్దదీ కాదు ఎక్కువ అభివృద్ధి పథంలో ఉన్నదీ కాదు ఒక విధంగా "మధ్యరకం" వ్యవసాయక్షేత్రం

ఈ "మధ్యరకం" సమిష్టి వ్యవసాయ క్షేత్ర సభ్యులు 1959 65 లో నెరవేర్చడానికి యెటువంటి లక్ష్యాలను ముందు పెట్టుకున్నారు?

ఈ సమిష్టి వ్యవసాయ క్షేత్రానికి యిప్పుడు 150 ఆవులు ఉన్నాయి సప్తవర్ష ప్రణాళిక అంతానికల్లా ఆవుల సంఖ్యను మూడురెట్లుకు పెంచడానికి, ఒక్కొక్క ఆవునుండి సాలీనా సగటున 8 700 కిలోగ్రాముల పాలను తీయడానికి వారుపథకం వేసుకున్నారు ఆడ గొర్రెల సంఖ్యను 700 లకూ, కోళ్ళ సంఖ్యను 17,000 వేలకూ తేనె పట్టులను 600 లకు హెచ్చించడానికి గూడా వారు నిర్ణయించుకున్నారు

మహత్తర లక్ష్యాలు

వ్యవసాయోత్పత్తికోసం గూడా యిటువంటి మహత్తర లక్ష్యాలే పెట్టుకొనబడ్డాయి 1965 నాటికల్లా 900 టన్నుల ధాన్యం పండింపబడుతుంది బంగాళాదుంపలు 1,800 టన్నులు, కూరగాయలు 900 టన్నులు పండింపబడుతాయి దినుసుల ఉత్పత్తిగూడా యిదే విధంగా వృద్ధిచేయబడుతుంది

ఆర్థికాభివృద్ధికి గల యిటువంటి అపారమైన అవకాశాలమూలంగాయీ సమిష్టి వ్యవసాయ క్షేత్రాదాయం ఈ ఏడు సంవత్సరాల కాలంలో 35,000,000 రూబుళ్ళు అవుతుంది దీని ఫలితంగా సమిష్టి వ్యవసాయ క్షేత్ర రైతులకు వారుచేసే పనికి ముట్టే ప్రతిఫలం దాదాపు రెండింతలకు పెరుగుతుంది ఈ విధంగా వారి పని రోజు యూనిట్ విలువ 25 రూబుళ్ళకు హెచ్చుతుంది

ఈ సమిష్టి వ్యవసాయంయొక్క ఆదాయంలో కొంతభాగం కేపిటల్ నిర్మాణాల కోసం వినియోగింపబడుతుంది ఒక శిశు సంరక్షణాలయం, ఒక బాలోద్యానవనం, ఒక అష్టవర్ష పాఠశాల, మూడు స్నానగృహాలు, ఒక హోటల్, ఒక క్లబ్బు, ఒక చిన్న హాస్పటలు, వృద్ధులకు ఒకగృహము నిర్మింపబడుతాయి ఆధునిక వసతులు గల కొత్తగృహాలను నిర్మించుకోడానికి 90 సమిష్టి వ్యవసాయ రైతు కుటుంబాలకు ధనాన్నీ, గృహనిర్మాణ వస్తువులను యివ్వడంద్వారా సహాయం చేయడానికి సమిష్టి వ్యవసాయ క్షేత్రం కార్యనిర్వాహక సంఘం నిర్ణయించింది స్వయంచలన పద్ధతిని పనిచేసే ఒక టెలిఫోను ఎక్స్‌చేంజిని యేర్పాటు చేసుకోడానికి గూడా నిర్ణయింపబడింది వందమందికి దీని ద్వారా టెలిఫోను సౌకర్యాలు కల్పింపబడుతాయి

78 000 సమిష్టి వ్యవసాయ క్షేత్రాలు

వోస్కోయిమార్తా సమిష్టి వ్యవసాయక్షేత్ర రైతులు ఏడుసంవత్సరాల కాలంలో నెరవేర్చదలుచుకొన్న నిర్దిష్ట లక్ష్యాలు యివి ఈనాడు సోవియట్ దేశంలో 78 000 సమిష్టి వ్యవసాయక్షేత్రాలు ఉన్నాయి వాటిలో ప్రతి ఒక్కటి ఆర్థిక సాంస్కృతికాభివృద్ధికోసం ఇలాగే దీర్ఘకాల ప్రణాళికను తయారు చేసుకొన్నది

కొత్తసప్తవర్ష ప్రణాళిక వ్యవసాయ రంగంలో మహత్తరాభివృద్ధిని తీసుకొని రావడానికి ఉద్దేశింపబడుతున్నది దేశ జనాభాకు అవసరమైనంత ఆహారాన్నీ, పరిశ్రమలకు అవసరమైనంతగా ముడిసరకులను ఉత్పత్తి చేయగలిగే స్థాయికి వ్యవసాయోత్పత్తిని తీసుకురావాలన్న కర్తవ్యాన్ని సోవియట్ దేశకమ్యూనిస్టుపార్టీ 21 వ మహాసభ ప్రజలముందు పెట్టింది

ఈ యేడు సంవత్సరాల కాలంలో సమిష్టి వ్యవసాయ క్షేత్రాలు, ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాల మొత్తం ఉత్పత్తి 1958 తో పోల్చినట్లయితే 70 శాతం హెచ్చుతుంది వ్యవసాయోత్పత్తి యిక్కడ ఉదహరింపబడుతున్న స్థాయికి తీసుకొనిరాబడుతుంది ధాన్యం ఉత్పత్తి 164-180,000000 టన్నులు

రచన

ఎ అలెగ్జాండ్రోవ్

పత్తి ఉత్పత్తి 5,700,000-6,100 000 టన్నులు, పంచదార దుంప ఉత్పత్తి 76-84 000,000 టన్నులు, పాల ఉత్పత్తి 100-105,000000 టన్నులు బంగాళాదుంపలు, కూరగాయలు పారిశ్రామిక పంటల ఉత్పత్తిగూడా బాగా పెరుగుతుంది ఉదాహరణకు, దేశ ప్రజలకు 1965 నాటికల్లా ఇప్పుడు లభిస్తున్న దానికంటే నాలుగురెట్లు యెక్కువగా ద్రాక్షపళ్ళు, రెండురెట్లు యెక్కువగా యితర పండ్లు లభిస్తాయి

వ్యవసాయరంగంలో పనిచేస్తున్నవారు తమ కృషి ద్వారా దేశ జనాభాకు సమృద్ధికరంగా అన్నీ లభించేట్టు చేయడమేగాక, తాముగూడా పూర్వం కంటే ఎక్కువగా లాభాన్ని పొందుతారు ఈ యేడు సంవత్సరాల కాలములో దేశం మొత్తం మీద సమిష్టి వ్యవసాయక్షేత్ర రైతుల ఆదాయం 40 శాతం హెచ్చుతుంది

సప్తవర్ష ప్రణాళికను విజయవంతంగా పూర్తి చేయడానికి అవకాశాన్ని కల్పించేందుకు వ్యవసాయ రంగానికి ప్రభుత్వం ఒక మిలియన్ ట్రాక్టర్లను, 400,000 ధాన్యపు కంబైన్లను పెద్ద సంఖ్యలో యితర యంత్రాలను అందజేస్తుంది సమిష్టి వ్యవసాయ క్షేత్రాలు, ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాల విద్యుచ్ఛక్తి ఉత్పాదక స్థాయి దాదాపు రెట్టింపవుతుంది

సోవియట్ ప్రభుత్వము, కమ్యూనిస్టుపార్టీ వ్యవసాయ జనాభా అవసరాలపట్ల నిరంతరం శ్రద్ధను చూపుతున్నాయి రాబోయే ఏడు సంవత్సరాల్లో ప్రభుత్వం 150,000 మిలియన్ రూబుళ్ల విలువగల మొత్తాన్ని కేపిటల్ పెట్టుబడులకు వినియోగిస్తుంది సమిష్టి వ్యవసాయ క్షేత్రాలు స్వయంగా కేపిటల్ నిర్మాణాలకు కేటాయించే మొత్తాలతో చేర్చినట్లయితే 1959 - 1965 మధ్య కేపిటల్ పెట్టుబడుల మొత్తం 500,000 మిలియన్ రూబుళ్ళకు పెరుగుతుంది 1952 - 1958 మధ్య పెట్టబడిన పెట్టుబడులకు యిది రెట్టింపు

కాని, సప్తవర్ష ప్రణాళికలోని విశిష్టత దానియొక్క కేపిటల్ పెట్టుబడుల విషయంలో మాత్రమే లేదు తక్కువ వ్యయంతో యెక్కువ ఉత్పత్తిని సాధించడానికి అవకాశాల్ని కల్పించేందుకు తోడ్పడడంలో గూడా దాని విశిష్టత ఉన్నది ఈ సందర్భములో, యీ మధ్య మాస్కోలో యేర్పాటు చేయబడిన సోవియట్ దేశ ఆర్థిక విజయాల ప్రదర్శన సోవియట్ రైతులకూ, వ్యవసాయ ప్రవీణులకూ అత్యంతంగా తోడ్పడుతున్నది ఈ ప్రదర్శన "ప్రజల విశ్వవిద్యాలయం" అని పిలువబడుతున్నదంటే అందులో అర్థం లేకపోలేదు సమృద్ధికరమయిన పంటలను యెలా పండించాలో, ఆవులు యెక్కువ పాలనిచ్చేట్లు చేయడానికి యేమిచేయాలో గ్రామాలను సుందరంగా తయారు చేయడానికి యేమిచేయాలో యీ ప్రదర్శన లక్షల కొలది జనానికి తెలియజేస్తున్నది

ఉక్రెయిన్, జార్జియా, ఉజ్బెకిస్తాన్ లట్వియా, బైలోరష్యా తదితర రిపబ్లిక్‌లలోని రైతులు అనుసరిస్తున్న ఉత్తమమైన సాంకేతిక పద్ధతులను గురించి యీ ప్రదర్శన అందరికీ తెలియజేస్తున్నది

సప్తవర్ష ప్రణాళికా కాలంలో సమిష్టి వ్యవసాయ క్షేత్రాలకు మధ్య ఉండే సంబంధాలు బాగా బలపడుతాయి విద్యుత్ కేంద్రాలను, రోడ్లను నిర్మించడానికీ, వ్యవసాయ దినుసులను ప్రాసెసింగ్ - చేసేందుకు ఫాక్టరీలను నెలకొల్పడానికీ సమిష్టి వ్యవసాయ క్షేత్రాలు సమిష్టిగా కృషి చేస్తాయి

ఉత్పాదక శక్తులు పెంపొందడంతో గ్రామీణ జీవితంలో గొప్పమార్పులు వస్తాయి సమిష్టి వ్యవసాయ క్షేత్ర గ్రామాల రూపురేఖలే మారిపోతాయి హాస్పటళ్ళు, పాఠశాలలు, బాలోద్యానవనాలు, క్లబుల నిర్మాణానికే కాకుండా పూర్తిగా యంత్రాలతో పనిచేసే 'బేకరీలను (రొట్టెలు తయారు చేసే యంత్రాగారాలు), గుడ్డలు శుభ్రపర్చే యంత్రాగారాలను నిర్మించడానికి గూడా పథకాలు తయారు చేయబడ్డాయి దీనిమూలంగా సమిష్టి వ్యవసాయక్షేత్ర రైతు వనితలు ఇండ్లదగ్గర అనవసరపు శ్రమను పడవలసిన అవసరం వుండదు

గ్రామాలకు కొత్త రూపం

బాగా అభివృద్ధి పొందిన సమిష్టి వ్యవసాయక్షేత్ర గ్రామాలు అప్పుడే కొత్త రూపాలను దిద్దుకుంటున్నాయి పెద్దపెట్టున గ్రామాలలో పూలతోటలు వేయబడుతున్నాయి

1958లో జరిగిన సోవియట్ దేశ కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ ప్లీనరీ సమావేశంలో ప్రసంగిస్తూ ఎన్ ఎస్ కృశ్చేవ్ యీ విధంగా అన్నారు "ఉత్పత్తిస్థావరాల్లో మంచి వాతావరణం, చక్కని యిండ్లు క్లబ్బులు మామూలు పాఠశాలలు బోర్డింగ్ పాఠశాలలు, మంచి రోడ్లు, విద్యుచ్ఛక్తి, రేడియో టెలివిజన్ సౌకర్యాలు, సినిమా హాళ్లు- ఇవి భవిష్యత్తులో సోవియట్ గ్రామాల లక్షణాలుగా ఉంటాయి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి సప్తవర్ష ప్రణాళికా కాలంలో యిటువంటి పునాదివేయబడుతుంది

సహకార వ్యవసాయం

(3 వ పేజీ తరువాయి)

ఉండేదే కాదు

ఆనాటి రష్యాలోని గ్రామీణ సహకార సంఘాలలో అధికభాగం (60 - 80 శాతం) పరపతి సహకార సంఘాలే అయినప్పటికీ, ఆస్తిని తాకట్టు పెట్టందే అప్పులను యిచ్చేవికావు సహజంగానే పేదరైతులు అలా తాకట్టుపెట్టలేక పోయేవారు అందువల్ల వారికి అప్పులు లభించేవికావు ధనిక రైతులకే యెక్కువగా అప్పులు దొరికేవి అలా అప్పుగా తీసుకొన్న మొత్తంలో అధికభాగాన్ని వారు అక్రమమైన మార్గాల్లో ఖర్చుచేస్తుండేవారు పరపతి సంఘాల నుండిపొందిన అప్పు మొత్తాలను పేదరైతులకు యెక్కువ వడ్డీకి అప్పుగా యిస్తుండేవారు

కొత్తసహకార సంఘాలు

జారురాజుల నాటి రష్యాలో సహకార సంఘాలు అప్పటి ఆర్థిక, సాంఘిక వ్యవస్థలకు బంధింపబడి వుండడం వల్ల కొద్దిమంది ధనిక రైతుల ప్రయోజనాలకు మాత్రమే ఉపయోగపడుతూ ఉండేవి కాని శ్రామిక రైతాంగం సహాయంతో కార్మికవర్గం రాజకీయాధికారాన్ని హస్తగతం చేసుకోవడంతో పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి ఉత్పత్తిసాధనాలన్నీ ప్రభుత్వ హస్తగతమయ్యాయి అక్టోబరు విప్లవం, సమాజం యొక్క పునాదిలో మార్పును తీసుకొనిరావడం ద్వారా సహకార సంఘాల సాంఘిక స్వభావాన్నే సంపూర్ణంగా మార్చివేసింది వాటికి విస్తృతమైన అవకాశాలు కల్పింపబడ్డాయి సమాజంలో వాటి పాత్రకు ప్రాముఖ్యత యివ్వబడింది వాటి సంపూర్ణాభివృద్ధికి మార్గం ఏర్పడింది

లెనిన్ సహకార పథకం

సహకారసంఘాల ప్రాముఖ్యతనూ, నూతన వ్యవస్థలో అవి నిర్వహించబోతున్న పాత్రనూ లెనిన్ వెంటనే గ్రహించారు సహకార సంఘాలకు అత్యంతమైన ప్రాముఖ్యతను యిస్తూ, "సహకార సంఘాలద్వారా, కేవలం సహకార సంఘాలద్వారానే పరిపూర్ణమైన సోషలిస్టు సమాజం నిర్మింపబడాలని అంటూవుండేవారు సోవియట్ దేశ వ్యవసాయాభివృద్ధికి మార్గాలేవో, సహకార సంఘాలద్వారా సోషలిజ నిర్మాణంకోసం శ్రామిక రైతులను సమీకరించడం యెలాగో ఆయన స్పష్టంగా తెలియజేశారు మార్కెటింగ్ సహకారసంఘాలు, సరఫరా సహకారసంఘాలు ముందుగా స్థాపింపబడాలన్నారు ఆతర్వాత ఉత్పాదకుల సంఘాలుకూడా నెలకొల్పబడాలని చెప్పారు లెనిన్ చేసిన సహకార పథకమే సోవియట్ వ్యవసాయంలో సహకారకృషికి కారణమయింది కేవలం ఐచ్ఛికంగా రైతులు సమిష్టి వ్యవసాయంలో సమీకరింపబడేందుకు అది ఉద్దేశింపబడింది

సహకార సంఘాల కూడికలో మార్పు

శ్రామిక ప్రజల చేతుల్లోకి ప్రభుత్వాధికారం వచ్చిన కొత్త పరిస్థితుల్లో సహకారసంఘాలు శ్రామిక రైతులకు లాభదాయకంగా రూపొందాయి వారి ప్రయోజనాలకు అనుకూలంగా పని చేయసాగాయి సహజంగానే సహకార సంఘాల కూడికగూడాపూర్తిగా మారిపోయింది విప్లవానికి పూర్వం సహకారసంఘ సభ్యుల్లో పేదరైతుల నూటికి యేడుగురైనా ఉండేవారు కారు విప్లవానంతరం పదిసంవత్సరాలు గడిచేటప్పటికి సహకారసంఘాల సభ్యత్వంలో పేదరైతుల సంఖ్య దాదాపు 60 శాతానికి పెరిగింది



తజిక్ వ్యవసాయ శిక్షణా కేంద్రంలోని 2వ సం॥ విద్యార్థులు ఉపాధ్యాయుని సహాయంతో ప్రాక్టికల్ శిక్షణ పొందుతున్న దృశ్యం

సూరత్ ఘర్

[3వ పేజీ తరువాయి]

లకు కావలసిన రకరకాల అంట్లను, మొక్కలను సిద్ధపరచడం మేలుజాతి పశువులను ప్రజననం చెయ్యడం, గొర్రెలు, కోళ్లు, పక్షులు మొదలైన వాటిని ప్రచండం ఈ క్షేత్ర లక్ష్యాలలో ప్రముఖస్థానాన్ని పొందుతున్నాయి ఈ కృషికి అప్పుడే పథకాలు సిద్ధపరచబడ్డాయి పని త్వరలో మొదలవబోతున్నది

ఈ సోవియట్ యంత్రాలు ఇప్పటికి నెరవేర్చినదంతా జరుగవలసివున్న మహత్తర కృషికి నాంది ప్రాయమైనదే ఎడారిని పూర్తిగా లొంగదీసుకోవాలన్న చిరవాంఛిత మానవ లక్ష్యాన్ని, అపూర్వమైన ఆకలను, ఆయంత్రాలే ఆచరణలో సిద్ధింపజెయ్యవలసి ఉన్నది ఈ స్వప్నం ఈడేర్చబడేటంతవరకూ మానవుడే యంత్రాలు నెరవేర్చవలసివున్న పనిని ముందుకు తీసుకపోవలసి ఉన్నది క్షేత్రపురోడ్లకిరుప్రక్కల, కాలువగట్టుల ప్రక్కన తీరు తీరులుగా చక్కటి "సిసాం" (టూకమాన) వృక్షాలు లక్షకుపైగా నాటబడ్డాయి పంటలు తుఫానులవల్ల, ఎడారిగాడ్పులవల్లా దెబ్బతినకుండా ఈ వృక్షాలు రక్షకమండలాలలా గాపనిచేస్తాయి దీనివల్ల ఇంత పెద్ద ఎత్తున యాంత్రికీకరణం ద్వారా కొనసాగించ బడుతున్న శ్రమ నిష్ఫలమై పోకుండా పరిరక్షించవీలవుతుంది పచ్చదనాన్ని చవిచూచి ఎరుగని ఆధరిత్రి కవి నీడనిచ్చే గొడుగులు

సూరత్‌ఘర్ వ్యవసాయ క్షేత్రానికి పోకముందు నాకు, ఆహార, వ్యవసాయయంత్రాంగశాఖకు సంబంధించిన అధికారులు కొన్ని విషయాలను తెలియజేస్తూ, స్థానిక ప్రజలచేత "రూసీ ఫారం" అని పిలవబడుతున్న ఈ వ్యవసాయ క్షేత్రపు బృహత్తర కృషి ఇప్పుడిప్పుడే మొదలవుతున్నదని అన్నారు కానీ 800 మందికి పైగా ప్రజలు ఈ క్షేత్రంలో వివిధ రంగాలలో కొనసాగిస్తున్న కృషిని, వరినాట్లు వేస్తుండడం ఆరడుగులకుపైగా ఎదిగిన చెరుకు గడలకు దబ్బకట్టుతుండడం, పశువులు ఈ పంటలను పాడుచెయ్యకుండా, పంటలకు తెగుళ్లు మొదలైవి సోకకుండా రక్షణ చర్యలన్నీ తీసుకుంటుండడం కళ్ళారా చూచిన తరువాత - వ్యవసాయ క్షేత్రపు ప్రథమాధ్యాయం, ఆ తరువాతి పుటలు విప్పుకొంటున్న విషయాన్ని గుర్తించ గలిగాను పుడమి పంట పండబోతున్నట్టుగా వున్నది!

భారత వ్యవసాయాభివృద్ధికి - ఈ 'రూసీ ఫారం' ఒక ఉజ్వల ఘట్టం కాబోతున్నది ఈ క్షేత్రం ఒక పెద్ద గీటురాయి అవుతూ జాతీయ సంపత్తికి ఒక మహోన్నతి అవుతున్నది ఇప్పటికే గోధుమ పంటలో సగటున మూడింతల అభివృద్ధి సాధించబడ్డది ఇంకా అనేక మహత్తరవిజయాలు సాధించబడబోతున్నాయి జలాభావం, ఎడారులు, కరువులు, వజ్ర సంకల్పుడైన మానవుడికి ఇక అడ్డంకులు కాబోవు ఈ సూరత్‌ఘర్ యాంత్రికీకృత వ్యవసాయ కేంద్రం అక్షరాలా ఆ అంశాన్ని ఎలుగెత్తి వేనోళ్ళ చాటుతున్నది అందుచేతనే భారత ప్రభుత్వం ఈ సూరత్‌ఘర్ వ్యవసాయ క్షేత్ర విధానానుసారం మరికొన్ని క్షేత్రాలను నెలకొల్పటానికి గల అవకాశాలను పరిశీలించటానికి వ్యవసాయ యంత్రాంగశాఖ కార్యదర్శి శ్రీ కె ఆర్ దామ్లే అధ్యక్షతను ఒక పరిశీలక సంఘాన్ని నియమించింది.

‘ప్రజాస్వామ్యాన్ని, ఆర్థికవిధానాలను పురోగమింపచేయండి’

రాజ్యసభలో శ్రీ భూపేష్ గుప్త ప్రసంగం

భారతదేశంలో కాంగ్రెసు ప్రభుత్వం అనుసరిస్తున్న, అనుసరించబోయే ఆర్థిక విధానాలపైనా, దేశ విదేశీయ రాజకీయ విధానాలపైనా ప్రజాస్వామ్య విస్తరణపైనా రాష్ట్రపతి పార్లమెంటులో చేసిన ప్రసంగంపై రాజ్యసభలో కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేష్‌గుప్త మాట్లాడారు

ప్రభుత్వం నేడనుసరిస్తున్న రాజకీయార్థిక విధానాల్లో ఉన్న అవకతవకలను విమర్శిస్తూ ప్రజాస్వామ్యం ఏ విధంగా కుంచింపబడుతుందో, రాజకీయాల్లోకి మతశక్తుల ప్రవేశంవలన ఎట్టి ప్రమాదం ఏర్పడుతుందో ఆయన వివరించారు రాజ్యసభలో చేసిన ప్రసంగం పూర్తిపాఠాన్ని ఈ దిగువ ఇస్తున్నాం

అధ్యక్షా!

"సింహళ ప్రధాని బండారు నాయకేను హత్యచేసినందులకు రాష్ట్రపతి వెలిబుచ్చిన సంతాప సానుభూతి భావాలతో నేను ఏకీభవిస్తున్నాను రాష్ట్రపతి తన ప్రసంగంలో బండారు నాయకే హత్య ఉదంతమును వెల్లడించడం మంచిదే

రాజకీయ జీవితంలో తమ వాంఛలు నెరవేర్చుకొనేందుకు తీవ్ర అభివృద్ధి నిరోధకశక్తులెంతవరకైనా వెళ్తాయని ఈ హత్యా సంఘటన మనకూ, ప్రతి దేశానికీ, ప్రపంచ మందంతటా గల అభివృద్ధికర శక్తులకొక పెద్ద హెచ్చరిక చేస్తోంది

సింహళ రాజకీయ జీవితంలో కొన్ని అభివృద్ధి నిరోధక మేఘాలు క్రమ్ముకొంటున్నట్లు కన్పిస్తోంది ఆ మేఘాలు త్వరలో [illegible] సింహళంలో పార్లమెంటరీ సంస్థలూ ప్రజాస్వామ్యమూ వర్ధిల్లునని ఆశిద్దాం

ప్రజలకు సివాళులు

[illegible] ఎవరో సంతకాలు పెట్టినంతమాత్రాన ఇంతవరకూ ప్రజాభిప్రాయానికి విరుద్ధంగా, బలవంతంగా గుజరాత్ మహారాష్ట్ర ప్రజలపై బొంబాయి రాష్ట్రం రుద్దబడింది ఇప్పుడైనా బొంబాయి రాష్ట్రాన్ని విభజించడానికి నిర్ణయించడం హర్షనీయమైంది

సర్దుబాటయినట్లుగా కన్పడే నిజాన్ని, గుజరాత్ మహారాష్ట్ర ప్రజలు దృఢచిత్తంతో పోరాటంసల్పి మార్చగలరని మేము చెప్పాం

స్థిరపడి పోయిందనుకున్న దాన్ని మార్చి, తమకు జరిగిన ఘోరఅన్యాయాన్ని కొద్ది సంవత్సరాల్లో తొలగించుకున్న వీరోచిత గుజరాత్, మహారాష్ట్ర స్త్రీ పురుషులను నే అభినందిస్తున్నాను

ఈ సమస్యపై త్వరలో బిల్లు వస్తుందని ఆశిస్తున్నాను బిల్లు చర్చకు వచ్చేవరకూ, జరుగుతూన్న వివిధ ఏర్పాటులపై విమర్శించదలచుకోలేదు కాని నేనొక్కటి విషయం చెప్పాలి నేడు కలిగిన జ్ఞానోదయమే ప్రభుత్వానికి 1956 సంవత్సరంలో కల్గివుంటే, బహుశా బొంబాయిలోనూ అహమ్మదాబాద్‌లోనూ 126 మంది ప్రజలను కసాయికోత కోయవలసిన పని లేకపోయేది

దేశముఖ్ పతిపాదన

రాష్ట్రపతి ప్రసంగంలో, ప్రజాస్వామ్యంపై కొన్ని సమస్యలనుగురించి ప్రస్తావించడం జరిగింది ప్రజాస్వామ్యాన్ని దృఢతరం చేయాలనిచెప్పబడింది ఈ సందర్భంలో, కేంద్రమాజీ ఆర్థికమంత్రి శ్రీ సి డి దేశముఖ్ ఈ మధ్య మద్రాసులోనూ, ఇతర ప్రాంతాల్లోనూ చేసిన ముఖ్యమైన ప్రకటనలను ఈ సభా దృష్టికి తేదలచాను

ప్రభుత్వంలో అత్యున్నతపదవుల్లో ఉన్న కొంతమంది తమ అధికారాన్ని ఏ విధంగా దుర్వినియోగం చేసిందీ ఏవిధంగా అవినీతిలో వ్యవహరించిందీ విశ్వసనీయవర్గాలద్వారా తనవద్ద సమాచారమున్నదని దేశముఖ్ చెప్పారు తనవద్దనున్న సమాచారాన్నిబట్టీ తెలిసినదాన్నిబట్టీ, తనవద్దనున్న ఫిర్యాదులూ, ఆరోపణలపై స్వతంత్ర న్యాయ విచారణ సంఘం నియమించాలని ఆయన కోరారు

అలాంటి మంత్రులెవరో మనకు తెలియ చేయబడింది మనకు ప్రతిరోజూ వారిని గురించి సమాచారం వస్తూనేఉంది నేను ఆ విషయాల్లోకి పోనవసరం లేదు మా సమాచారం ప్రకారం అటువంటి అవినీతిపరులు ఎవరో కాదు, కేంద్రమంత్రులు, ఇప్పటి మంత్రివర్గంలో, అలాంటి వారు నల్గురున్నారు, మరొకరు బయట ఉన్నారు

శ్రీ దేశముఖ్ యిప్పుడు స్వతంత్ర వ్యక్తి ఈ విషయంలో ఆయన పాక్షిక రాజకీయ ప్రయోజనంలో ప్రవర్తిస్తున్నారని, ఆయన నెవరూ, చివరకు ఆయన శత్రువనేవాడున్నా, ఆ శత్రువుకూడా నిందించలేరు దేశముఖ్ ప్రకటనలతో కొంత కలవరం చెందినా, మంత్రివర్యులాయన స్వచ్ఛందమైన నిజాయితీపరుడని అంగీకరిస్తారనుకొంటాను

దర్యాప్తు చేయండి!

ప్రభుత్వ ఉన్నతపదవుల్లో ఉన్నవారు అవినీతిగానూ, అధికార దుర్వినియోగం చేశారని అటువంటి ప్రముఖ వ్యక్తి బాధ్యతతో ప్రకటన చేసినప్పుడు, ఆ విషయమై నిష్పాక్షిక న్యాయ విచారణ సంఘం నియమించాలని ప్రధాన మంత్రిని కోరినప్పుడు తప్పనిసరిగా న్యాయ విచారణ సంఘాన్ని నియమించవలసిందే

ఆ అవినీతిపరుల పేర్లు కావాలని ప్రధాన మంత్రి కోరారు కాని దేశముఖ్ వారి పేర్లనివ్వలేదు తనకందిన సమాచారాన్ని నిష్పాక్షిక స్వతంత్ర దర్యాప్తు సంఘంముందు వివరించడానికి తానుసిద్ధమని ఆయన చెప్పారు దేశముఖ్ ఆవిధంగా చెబుతున్నారంటే, ఆయన ఆ సమస్యపై ఎంత తీవ్రంగా ఉన్నారో ద్యోతకమవుతుంది తానేమి మాట్లాడుతున్నాడో ఆయనకు తెలుసు ఇటువంటి ప్రకటన చేయటంలో గల బాధ్యత ఏమిటో లేక యిటువంటి కోర్కెను కోరటంలో గల బాధ్యత ఏమిటో ఆయనకు పూర్తిగా తెలుసు

దేశముఖ్ అంతటి ప్రముఖుడీ ప్రకటన చేయడంతో దేశమంతా దిగ్భ్రాంతి చెందింది అటువంటపుడు కాంగ్రెసు నాయకత్వంగాని, లేక కాంగ్రెసుఅధిష్టానవర్గంగాని ఏ అధిష్టానవర్గమైనా కానివ్వండి, ఆయన న్యాయసమ్మతమైన కోర్కెను ఎందుకు నిరాకరించిందో అర్థం కావడంలేదు

తీవ్రమైన ఆరోపణలు

నేను ఆరోపణలు చేస్తే మీరు దర్యాప్తుకు ఉత్తర్వులు చేయరని నాకు తెలుసు మీరు నా ఆరోపణను విష్ణు సాహేబు పంపు, ఆ తర్వాత ఎవరి వాజ్మూలమో ఏకపక్షంగా తీసుకుని, సమస్య తీరిపోయిందంటారు కాని దేశముఖ్ మీ అభిమాన సహచరుడూ, చాలా సమర్థుడైన ఆర్థిక మంత్రీను ఆయన నా పార్టీకి చెందిన వాడేమీ కాదు, మీ పార్టీకి చెందినవాడే అటువంటి వ్యక్తి ఒక తీవ్రమైన ఆరోపణచేసి, దర్యాప్తును కోరినపుడు, ఆ కోర్కెను అంగీకరించడం సరైంది ఆయన కోర్కెను మన్నించకపోవడమంటే, మరొకరియా, పరిపాలనను నిరుత్సాహపరచడమే

దేశముఖ్ ప్రధాన మంత్రికి సమాచారం అందజేయక పోవడమంటే ఆయన నా విధంగా ఎందుకివ్వడంలేదో అర్థంచేసుకోవచ్చు బహుశా ఆరోపణలుచేయబడే వ్యక్తులు ప్రధాన మంత్రికి సన్నిహితులు కావచ్చు లేదా ఆయన మంత్రివర్గసహచరులు కావచ్చు అలాంటివారే అయివుంటారు అందువలన శ్రీ నెహ్రూ నిజాయితీయందు దేశముఖ్‌కు విశ్వాసమున్నా, ఈ విషయాన్ని ప్రధాని చేతుల్లో పెట్టడానికి ఆయన కిష్టంలేదు

ఈ సమస్య వ్యక్తిగత నిజాయితీ సమస్య ఒక్కటేకాదు ప్రజలకు సంబంధించిన విషయాలు ఒక ప్రత్యేక పద్ధతిలో నిర్వహించబడాలి ఈ విషయంలో, ప్రజా వ్యవహారాలను నిర్వహించడంలో సరైన పద్ధతి నిష్పాక్షిక దర్యాప్తుకు ఉత్తర్వు చేయడమే

మంత్రి వర్గంలో ప్రధాన మంత్రి సహచరులే విషయంలో సంబంధమున్న వారు కావచ్చునన్న సూచనను బట్టి, ప్రధాని నిష్పాక్షిక విచారణ సంఘాన్ని నియమించాలన్న కోర్కెను మరింతగా అంగీకరించవలసివుంది ప్రజా పరిపాలన పటిష్టత దృష్ట్యా విచారణ సంఘాన్ని నియమించడం అవసరం

ఆంధ్రలో పంచాయితీలు

ఇక ప్రజాస్వామ్యంపై అనేక సంగతులు చెప్పబడ్డాయి రాష్ట్రపతి ఆంధ్ర పంచాయతీ ఎన్నికలను గురించి, లేదా ఏదో పంచాయతీ రాజ్యమన్నదాన్ని గురించి ప్రస్తావించారు ఆ రాజ్యం ఎటువంటి రాజ్యమో అవగతం చేసుకోవడానికి నేను ప్రయత్నం చేశాను ఆంధ్రప్రదేశ్‌లో గల 17 వేల పంచాయతీల్లోనూ, 16 వేల 5 వందల పంచాయతీలకు మాత్రమే ప్రత్యక్ష ఎన్నికలు జరిగాయి రహస్య ఓటింగు లేదు ఓటింగు బహిరంగమే సాంఘిక శక్తులు పనిచేస్తున్న దృష్ట్యా ఆ ఎన్నికలపద్ధతి ఏ విధంగా పనిచేసిందీ మీరే గ్రహించవచ్చు

శ్రీ భూపేష్ గుప్త

వర్గ విభజన వర్గాలవరకూ గ్రామాల్లో మంత్రుల జోక్యం జరిగింది భూస్వాములు పెద్ద పెద్ద మొత్తాల్లో సొమ్మును ఖర్చు పెట్టారు ఆంధ్రలో ఒక గ్రామంలో భూస్వాములు రు75 వేలు ఖర్చు పెట్టారని అక్కడి ప్రజలు రిపోర్టు పంపారు అదండీ డబ్బు ఖర్చు పెట్టబడిన తీరు

మొత్తంరాష్ట్రంలో 450 బ్లాకులు, నాన్-బ్లాకు ప్రాంతాలేర్పడ బడ్డాయి వాటిల్లో 680 బ్లాకులను జమీందార్లు, బడా భూస్వాములు రాజాలు స్వాధీనం చేసుకున్నారు కొన్ని సందర్భాల్లో, రు 25 వేలనుండి రు 40 వేలవరకూ లంచాలక్రింద యివ్వబడ్డాయి ఈ బ్లాకులను స్వాధీనం చేసుకోవడానికి ఆ విధంగా డబ్బు ఖర్చుపెట్టబడింది ఇకపయోత్య, ఎన్నో ఉన్న జిల్లాపరిషత్తుల్లో, ఈ భూస్వామిక శక్తులే స్వాధీనం చేసుకున్నాయి

ఎదుటి పక్షానికి అధికసంఖ్యాకబలమున్నదనుకున్నప్పుడు, ఇతర జిల్లాల నుండి వచ్చిన కాంగ్రెసు పార్లమెంటు సభ్యులను ఆ జిల్లాలో సభ్యులుగా చేసి తమపక్షం బలం పెంచుకొనేవారు ఆ విధంగా అక్కడ కార్యక్రమం అమలు జరుపబడింది అందువలన, ఆంధ్రలో ప్రదర్శితమైన ప్రజాస్వామ్య విస్తృతి రాష్ట్రపతి చెప్పిన విధానంలో అనుసరించబడలేదు అక్కడ జరిగింది ప్రజాస్వామ్యాన్ని తలక్రిందులు చేయబడింది

ఆంధ్రలో ప్రదర్శితమైన పద్ధతి, సంస్థను ఏవిధంగా నిరుత్సాహపరచవచ్చునో, ఎవిధంగా అవినీతి పాలు చేయవచ్చునో, సాంఘికంగా ఉన్నత స్థానంలో ఉన్న శక్తులూ, పాలక వర్గాలతో సంబంధం కలిగి, సమాజంలో కొన్ని ప్రత్యేక హక్కులనూ కల్గి ప్రయోజనాలను పొందే శక్తులేవిధంగా పరిస్థితులను తలక్రిందులు చేయవచ్చునో నిరూపిస్తున్నాయి

బెంగాల్

ప్రజాస్వామిక సంస్థలను దృఢతరం చేయాలంటూ రాష్ట్రపతి ప్రస్తావించారు రాష్ట్రాల్లో ప్రజాస్వామ్యంపై దాడిజరుగుతూంది మీరు కనీసం సవరణలనకూడా అనుమతించరు

ఉదాహరణకు పశ్చిమ బెంగాల్లో పరిస్థితి తీసుకోండి ఆ రాష్ట్రంలో ప్రాథమిక పౌరసత్వాలపై దారుణంగా క్రూరంగా దాడి జరిగింది సుప్రీం కోర్టు అనేది ఉన్నదని నాకు తెలుసు హక్కులకై అక్కడకు వెళ్లవచ్చుననీ తెలుసు ఆ విషయం తిరువాత చూదాం కాని, ఊరేగింపులు, సభల ఆంక్షల బిల్లును పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ప్రవేశపెట్టింది

ఊరేగింపులనూ, వర్గరాలను అదుపులో పెట్టడా కని ప్రకటింపబడింది కాని ఆ బిల్లు, సమావేశాలూ, సభలూ, ఊరేగింపుల హక్కులను భంగపరచడానికే నిజంగా ఉద్దేశింపబడింది అంతేకాదు ఆ బిల్లు మూడు సంవత్సరాల ఖైదును కూడా ప్రసాదిస్తోంది! పోలీసులకు నిరంకుశాధికారాలిస్తోంది

ఈ బిల్లు హక్కులకై కోర్టుకు వెళ్లడానికి వీల్లేకుండా చేస్తోంది ఒకవ్యక్తి అరెస్టుకాబడి, శిక్షింపబడినట్లయితే, ఆ సందర్భంలో పోలీసుల ప్రవర్తనపై గాని, ప్రభుత్వ కార్యనిర్వాహక శాఖ ప్రవర్తన గురించిగాని ఆ వ్యక్తి సుప్రీంకోర్టుకుకూడా వెళ్ళడానికి వీల్లేకుండా చేస్తోంది. మూడు సంవత్సరాల శిక్షా, జరిమానా, శిక్ష విధించే విధంగా ట్రాఫిక్ శాసనం ఏ నాగరిక దేశంలో ఉన్నదో తెలుసుకోవాలని ఉంది

అటువంటి పద్ధతి ఎక్కడుందో తెలుసుకోవాలని ఉంది ఇటువంటి చర్యను దీసుకోకేందుకై కలకత్తాలో ఊరేగింపులపైనా, ప్రదర్శనలపైనా ఆంక్షలు విధించడానికి ఒకకొద్దిసంవత్సరాలుగా కుట జరిగింది

ఇక పోతే ప్రజాస్వామ్యంపై మరొక దాంశంగురించి మీ దృష్టికి తేవాలనుకున్నాను రాజకీయాల్లోకి మతాన్ని ప్రవేశపెట్టిన ఆ పద్ధతి ఒకటి రూపొందింది నేను వ్యక్తులను గురించికాదు మాట్లాడేది క్రైస్తవునిగానో, లేక ముస్లింగానో, లేక హిందువుగానో, మీ రెవరికైనా ఓటు వేసుకోవచ్చు కాని మత విధానాలు రాజకీయాల్లో ప్రవేశించరాదు

లౌకిక రాజ్యాంగం

మన లౌకిక రాజ్యాంగాన్ని భద్రపరచండి లౌకికపద్ధతి మనరాజ్యాంగంలో పొందుపరచబడింది ఈ లౌకిక ప్రతిపత్తి దేశంలో కాపాడబడేటట్లుగానూ, భంగపరుప బడకుండానూ, ఉల్లంఘింపబడకుండానూ, జాగ్రత్తగా చూడవలసిన బాధ్యత కేంద్రప్రభుత్వంపైనా, రాష్ట్రపతిపైనా ఉన్నది

ఇక్కడ నేను రెండు విషయాలు మీ దృష్టికి తెస్తాను కమ్యూనిస్టు పార్టీకి పనిచేస్తే చర్చిగంచి బహిష్కరిస్తానని బెదరిస్తూ ఫాదరు జోసు వెంచపని కాన్సెరి ఫ్రాన్సిస్ కొకలేఖ వ్రాశాడు ఆ ఫాదరు వ్రాసిన అసలు పుత్తరం నావద్దవుంది

మరో విషయం మంగుళూరు బిషప్పు 21 వ తారీఖున వ్రాసిన పుత్తరం ఆ పుత్తరంలో యీ విధంగా వుంది

"క్రైస్తవుడన్నవాడు కమ్యూనిస్టు అభ్యర్థులకు ఓటువేస్తే, ఆ క్రైస్తవుడు బహిష్కరింపబడునన్న విషయం స్పష్టంగా మనసులో పెట్టుకోవాలి"

ఈ ఉత్తరం మంగుళూరులో బిషప్పు పెత్తనం క్రిందవున్న కేథలిక్కు మతస్థులందరకూ వుద్దేశింపబడి వ్రాయబడింది ఇదీ పరిస్థితి ఈ విషయాన్ని చాలా తీవ్రంగా పరిగణించవలసి ఉంది

"దేశమందంతటా తిరిగి ముస్లింలీగు పునరుద్ధరింపబడుతుంది దేశ విభజన జరగక ముందు, లీగు కాంగ్రెసులో కలిసి బ్రిటిషువారితో పోరాడకపోవడం శోచనీయం ఆ విధంగా లీగు పోరాడి ఉంటే, బహుశా దేశం రక్షింపబడి ఉండేదేమో" అని కొంతమంది పెద్ద మనుష్యులు నాతో చెప్పారు

భారతదేశంలో కమ్యూనిస్టులు చాలా తక్కువమంది అనీ, చాలా బలహీనంగా ఉన్నారనీ, ఇంచుమించు బాల్యారిష్టంలో ఉన్నారనీ ఊహింపబడుతుంది అటువంటి కమ్యూనిస్టుపార్టీ నెదుర్కొనేందుకు, బ్రహ్మాండమైనట్టీ, ఘనమైనట్టీ నాయకులున్న బ్రహ్మాండమైన బలంగల కాంగ్రెసు పార్టీ పి యస్ పి వంటి పార్టీలతో కలియడమేగాక, ముస్లింలీగును కూడాగాఢంగాకౌగలించుకుంది. బెంగాల్‌లోనే ముస్లింలీగ్ పునరుద్ధరింపబడుతున్న సంగతి నేను చెబుతున్నాను తెలుసుకోండి పునరుద్ధరణ కమిటీలు ఏర్పరుపబడుతున్నాయి జాతీయముస్లిములీవిషయాని కేం చెబుతారో నాకు తెలీదు

ఆశ్చర్యకరమైన సంతృప్తి

ఆ తర్వాత రాష్ట్రపతిఆర్థికరంగంపై ప్రసంగించారు ఆ ప్రసంగం తప్పుద్రోవలకు మళ్లించేటట్లుగా ఉంది ఆప్రసంగం ఆశ్చర్యకరమైన సంతృప్తిని వ్యక్తపరుస్తోంది మన దేశ ఆర్థిక పరిస్థితిపై విమర్శనాయుతమైన ఒక మాట కూడా లేదు

మొదటగా ఆహారపరిస్థితి తీసుకోండి. అవును, ఆహారోత్పత్తిలో కొంత పెరుగుదల కన్పించింది మనకు నేడు 7 కోట్ల 30 లక్షల టన్నుల ఆహారముంది కాని ఆహరోత్పత్తిక స్థిరత్వమున్నదా? వచ్చే సంవత్సరం, ఈ సంవత్సరం పంటంతా పండుతుందన్న హామీ ఏవది? అటువంటి హామీ ఏదీ లేదు ఒక్కొక్కప్పుడు కాలమానం బాగుంటే మంచి పంటపండుతుంది దానికి మనం అంతగా ప్రాముఖ్య మివ్వవలసిన పనిలేదు మనకు కావలసిందల్లా ఆహారోత్పత్తిలో స్థిరత్వమే అట్టి స్థిరత్వమే మనకు లేదు 7 కోట్ల 30 లక్షల టన్నుల ఆహారమున్నా దేశములో వివిధప్రాంతాల్లో కొరతవుంది

ఇంకా భారీఎత్తున ప్రభుత్వమే ఆహార ధాన్యాల వ్యాపారాన్ని కొనసాగించాలని గత సంవత్సరం జాతీయ అభివృద్ధి సమితి సిఫారసు చేసింది మనం చెప్పుకోవలసినంతగా, ఆ కార్యక్రమం విధ్వంసం చేయబడింది ఆ విధ్వంసం లోపలనుండీ, బయటనుండీ కూడా జరిగింది

మేమీ విషయం ప్రధాన మంత్రితో చెప్పాం సరైన యంత్రాంగం నెలకొల్పితేతప్ప, ఆహారధాన్యాల్లో ప్రభుత్వమే వ్యాపారం సాగించాలన్న దానిలో నమ్మకమున్న సరైన వారిని నియమిస్తేతప్ప, ఏమీ పని జరుగదని మే మానాడే హెచ్చరిక చేశాం ఆ కార్యక్రమమంతా తప్పుగా నడిచిందని యీనాడు మాకు చెప్పబడ్డుంది.

ఆహార మంత్రి గత ఆరునెలల లోగానో ఏమో యీ పదవిలో ఉన్నారు ఆయన ఆహార విధానమేమిటి? ఆయన మాకు కమ్మటి ఉపన్యాసాలిచ్చారు, ఇదిగో కావలసినంత ఆహార ధాన్యాల నిల్వలన్నారు ఆ ప్రసంగాలన్నీ పచ్చి బుకాయింపులుగా మారవచ్చునని ఆశిస్తున్నాను ఆయన ఉత్పత్తిని గురించి చెప్పారు కాని ఉత్పత్తిని పెంచేందుకు ఆయన కొక విధానంలేదు

ఆహార విధాన మనేది ఏమీ లేనే లేదు ఆహార విధానమార్గం తప్పుడు దోవ ననుసరిస్తున్నట్లు కన్పిస్తుంది అమలుజరుపబడక పోయినప్పటికీ, ఏదో ప్రభుత్వ విధానంలో ఉన్నకాస్త మంచినికూడా ఆయన వదిలిపెట్టి పూర్తిగా దొంగనిల్వలూ, అక్రమ లాభాలూ సంపాదించే వారిపై ఆధారపడుతున్నారు

భూసంస్కరణలు ముఖ్యం

ఈసందర్భంలో, భూసంస్కరణలు ముఖ్యమైనవిషయం విత్తనాలూ, ఎరువులూ, నీటివసతులూ అందించి, తృతీయ ప్రణాళికలో 11 కోట్ల టన్నుల ఆహారోత్పత్తిని పెంచాలన్నది ధ్యేయం అది విజయవంతంకాదని నే చెబుతున్నాను ఈ పదకొండు కోట్ల టన్నుల లక్ష్యాన్ని, 10½ కోట్ల టన్నులకు తగ్గించాలన్నట్లుగా ప్రసంగాలు జరుగుతున్నాయి

11 కోట్ల టన్నుల లక్ష్యాన్ని చేరేటందుకుగాను, 10½ కోట్లుగాక, మరో 50 లక్షల టన్నుల లక్ష్యాన్ని ఎలా సాధించాలా అన్నదే సమస్య వారి పద్ధతి తప్పనేది స్పష్టం అందుకు వ్యవసాయ సంస్కరణలు తీసుకురావడ మనేదే ముఖ్యం దున్నేవానికే భూమి చెందాలి అసలు కీలకవిషయం అది

ఒత్తిడివస్తూంది ఆ ఒత్తిడి స్వతంత్ర పార్టీ ఒత్తిడని మీరు చెప్పవచ్చు కాంగ్రెసులో వెలుపలా, బయటా స్వతంత్రులాటీవర్గాలగా పిలిచినా పిలువవచ్చు మీరా ఒత్తిడికి లొంగారు ఇక ఇప్పుడా వ్యవసాయ సంస్కరణలను గురించి మాటైనా లేదు ఆ మాటలుకూడా మీరు వదిలేశారు

ధరల పెరుగుదల విషయం తీసుకోండి ద్వితీయప్రణాళిక మొదటిరెండు సంవత్సరాలకన్నా యిప్పుడు ధరలు పెరిగాయి అధికార అంచనా ప్రకారం ధరలు 30 శాతం పెరిగాయి ఆ సూచిక టోకు ధరల సూచిక ఇక చిల్లర ధరల సూచిక యింకా ఎక్కువ వుండివుండాలి

దీని ఫలితమేమంటే, ధరల పెరుగుదలవలన పేద ప్రజలు నానా బాధలు పడుతున్నారు కాని, రాష్ట్రపతి ప్రసంగంలో ఈ విషయం గురించి సూచనగానైనాలేదు

ధరలే విధంగా అదుపులో పెట్టబడునో అన్న విధానం ఏ విధంగానూ సూచనప్రాయంగానైనా లేదు అటువంటి విధానమేటూ లేకపోతే మీరు గావించాలనుకుంటూన్న ఆర్థిక పునర్నిర్మాణం సరైన పద్ధతుల్లో సాధ్యం కాదు అంతేకాదు, అటువంటి విధానములేకుండా మీరు ప్రజలకు మంచి జీవన ప్రమాణాన్నందించలేరు వారి కష్టాలనూ, బాధలనూ తొలగించలేరు

నిరుద్యోగం పెరుగుదల

ఇకపోతే నిరుద్యోగమూ పెరుగుతోంది ద్వితీయ ప్రణాళికా కాలంలో శ్రమ మార్కెట్టులోనికి ఒక కోటి జనాభా వచ్చి ఉండాలి ఆ ప్రణాళికా ధ్యేయమేమంతి? ఇంతవరకూ వారి ఉత్తి మొత్తము, అతి విశ్వసనీయ అంచనాల ప్రకారం, 40 లక్షలమంది అందువలన మరో 60 లక్షలమంది కొత్తవారికి ఏమీ యింతవరకూ భృతి ఏర్పడలేదన్న మాట

అదీ ద్వితీయ ప్రణాళికా కాలంలో ఏర్పడిన దుష్ఫలితం అందువలన ద్వితీయప్రణాళికలో అడుగుపెట్టినప్పటికన్నా, ఇంకా ఎక్కువ నిరుద్యోగ దుష్ఫలితంతో మనం తృతీయ ప్రణాళికలో అడుగిడుతున్నాం

తృతీయ ప్రణాళికను గురించి తెగచెప్పడం జరుగుతూంది తృతీయ ప్రణాళిక సందర్భంలో రెండు ప్రశ్నలుత్పన్నమవుతాయి భారీపరిశ్రమపైనా యంత్ర నిర్మాణ పరిశ్రమపైనా నొక్కిచెబుతున్నందుకు ప్రభుత్వానికి నా ధన్యవాదాలు ఆర్థిక విధానాన్ని మరింత దృఢతరం చేయడానికీ, ఆర్థిక విధానం స్వయం పోషకంగా తయారు కావడానికి ఈ పరిశ్రమలవుసరమనేది నిస్సందేహం

అయితే, ఈ విధానానికి సరైన పద్ధతికూడా అవసరం తానను భవం నుండి నేర్చుకోవాలన్న ధోరణిగాని, ఆసక్తిగానిఎక్కడాప్రభుత్వానికి కన్పించడంలేదు మనకు రెండుసమస్యలెదురవుతున్నాయి ఒక సమస్య వేటికి ప్రాధాన్యత యివ్వాలన్నది, రెండవది ప్రణాళిక వనరులు ప్రణాళిక రూపం పెద్దదిగా ఉండాల్సిందే చివరకు రు 10 వేల కోట్లు మొత్తం ప్రణాళిక కూడా ఏ మంత పెద్దది కాకపోవచ్చు ఆ ప్రణాళిక యింకా పెద్దదిగా ఉండవచ్చు ఇక వనరులకు సంబంధించిన సమస్యల్లో, మనం యిప్పటినుండే ఒక ఖచ్చితమైన నిర్ణయానికి రావాలి

వనరుల సమస్య

మనం ప్రణాళికకు డబ్బును ఎక్కడనుండి సంపాదించగలం? సామాన్య మానవునిపై ఎక్కువ పరోక్ష పన్నులు విధించి, భూమి పన్ను పెంచీ, ఆర్థికభారంలో ఎక్కువ భాగాన్ని పేదరైతులపై ఉంచడం ద్వారా డబ్బు రాబట్టాలని వారాలోచిస్తూన్నట్లు కన్పిస్తూంది ఆ విధానం పనికిరాదు

పేదలవద్దకు వెళ్లేముందు, చెల్లించగల ధనవంతుల నుండి ముందు రాబట్టాలని మేము సూచిస్తున్నాం పేదలపై యిప్పటికే విపరీత పన్నుల భారం వేయబడింది ఆ పేదలకు కిక కావలసింది సహాయం

పేదలు త్యాగాలు చేయకూడదని కాదు నేను చెబుతూంది వారు శ్రమశక్తి ద్వారా, త్యాగం చేస్తారు వారు ఆర్థికంగా కూడా త్యాగాలుచేస్తారు కాని వారినట్టి త్యాగం చేయమనే ముందు మీరు ధనవంతులనూ, కోటీశ్వరులనూ, బడా కోటీశ్వరులనూ, పెద్ద పెద్ద లాభాలు సంపాదించే వారిని చెల్లించగల వారి నేంచేస్తున్నారో తెలుసుకొనేందుకు పేదప్రజలకు హక్కుంది

ఈ సందర్భంలో, వనరులను కనుగొనే మామూలు పద్ధతుల నుండి కొత్త దారులు త్రొక్కవలసివస్తుంది మన ఆర్థికాభివృద్ధికీ ఆర్థిక రంగ విస్తృతికీ, పన్నుల విధానం ఎక్కువ తోడ్పడదు

మనకు కావలసినదల్లా లాభాలు సంపాదించిపెట్టే ప్రభుత

(మిగతా 6వ పేజీలో)

జగత్ప్రఖ్యాతినందిన
శతమూలాదిలేహ్యము
లోహభస్మసిందూరము
మహాపాద సుఖవ్యాదులవలనకలుగు మచ్చలు బొబ్బలనుమాన్పి రక్తము శుభ్రపరచి జలము నరముల పటుత్వము పుష్టి కలుగజేయును స్త్రీల ఋతుసంబంధమైన బాధలు అమిత నొప్పిమాన్పి నష్టసంతానము నివారించి తప్పక మంచి సంతానము కలుగజేయును
40 రోజులకు 40 తు॥ రూ/20
శాస్త్రీయమైన ఆయుర్వేదౌషధములు లభించును.
శ్రీ భుజంగరాయ వైద్యశాల
[illegible] తూర్పుగోదావరి జిల్లా.



అమృతాంజనము
నొప్పులతో కూడిన వ్యాధులు ముదరకముందే కుదురుతాయి
అమృతాంజనము బాధను నివారించడమే గాక బాధ కారణాన్ని కూడా నిర్మూలిస్తుంది ఇది రక్త సంచయాన్ని శమింపజేసి రక్త ప్రవాహాన్ని క్రమపరచుటకు ఉపకరించును
ప్రతిసారి దీనిని అతి కొంచెమే ఉపయోగించవలసి ఉండడంచేత ఒక బుడ్డి నెలలతరబడి వస్తుంది.
అమృతాంజన్ లిమిటెడ్, మద్రాసు - బొంబాయి-1 కలకత్తా & న్యూ ఢిల్లీ



ముస్తాబు ద్రవ్యముల చరిత్రలో ఇంతవరకు తయారుకాని కొంగ్రొత్త ఫేస్ పౌడర్లు!
గోకుల్ కాంటోర్ టాయిలెట్ పౌడరు
గోకుల్ శాండల్‌వుడ్ టాయిలెట్ పౌడరు
గోకుల్ బ్యూటీ పౌడరు
టి.యస్.ఆర్. & కో., కుంభకోణమ్.

కనబడుటలేదు

చలసాని పూర్ణ కుటుంబరావు వయస్సు 19 సం మెట్రిక్ చదువుతూ 2 నెలల క్రిందట ఎక్కడికో చెప్పకుండా వెళ్ళిపోయాడు ఎత్తు సుమారు 5' 4" చామనచాయ, కీచుగొంతుక, కొద్దిగా పిల్లకళ్ళు, కుడికంటిక్రింద నల్లటి మచ్చచార ఈతని జాడ తెలిపిన తగిన బహుమతి యివ్వగలను

చలసాని కోటయ్యనాయుడమ్మ, భట్లపెనుమర్రు, దివితాలూకా,(కృ జి)

కుష్టు స్థాపితము 1920 బొల్లి
మేహపాడ చర్మ సుఖవ్యాధులకు గ్యారంటే చికిత్స కేటాగుడచితము
REDDY RDY
రెడ్డి అండ్ కో.
శ్రీకృష్ణాశ్రమము
గోపాలపురం. (తూ॥గో॥జిల్లా)

సినెడెక్స్
గజ్జి తామర పుండ్లు
మొదలగు చర్మవ్యాధులకు
దివ్యాంజనము

శూలహారిణి

పరిణామ శూలలకు లేక కడుపునొప్పులకు ప్రసిద్ధిగాంచిన దివ్యౌషధము. పై వ్యాధి ఎన్ని సంవత్సరముల నుంచి ఉన్నా ఎంత సోడా పుప్పు తిన్నా ఏ వయసులోయున్నా ఆపరేషన్ లేకనే బాగుచేయబడును

15 రోజుల మందు ఖరీదు రు 20/ ముందుగా రు 5/ అడ్వాన్సు పంపవలెను

అనుభవ వైద్యశాల
హెడ్ ఆఫీసు నెల్లూరు
బ్రాంచి 177 గోవిందప్ప నాయక్ వీధి మద్రాసు—1
స్టాకిస్టులు జ్యోతి మెడికల్ హాల్ గవర్నరుపేట, విజయవాడ-2
గుడివాడ హనుమంతరావు తెనాలి
పద్మనాభమెడికల్ స్టోర్ గుంటూరు

వ్యాధిగ్రస్తులు

1 పోలియో, 2 ముఖము, మెడ, నడుము, అంగములు, అర్ధ శరీరము, లేక నిండు శరీరమునందు పక్షవాతం గలవారు 3 హెచ్చు రక్తపుపోటు, 4 మూగ, లేక నత్తి, 5 చెవుడు లేక సరిగా వినపడకుండుట, 6 గ్రుడ్డి లేక మెల్ల, 7 మతిభ్రమ, గలవారు మా డాక్టర్ కవిరాజ్ ఓంప్రకాశ్, ఎం ఏ భిషగాచార్య ధన్వంతరీ, రిజిష్టర్డు ప్రాక్టీషనర్ (ఢిల్లీ) వారిని క్రింది స్థలములలో సంప్రదించండి

హైద్రాబాద్ 4-3 60, ఉ॥ 9 12, మ॥ 1-2 తాజ్ మహల్ హోటల్ కింగ్ కోఠి రోడ్ ఫోన్ నెం 5591

కర్నూలు 5-3-60, ఉ॥ 8-12 శ్రీ వెంకటేశ్వర హోటల్, పోస్టాఫీస్ రోడ్

ధర్మవరం 6 3 60, ఉ॥ 8 11 ఆంజనేయ విలాస్

నెల్లూరు 22 3-60, ఉ॥ 9-12 మ॥ 1-2 నేషనల్ లాడ్జి, బోర్డింగ్ & లాడ్జింగ్

ఒంగోలు 23 3 60, ఉదయం 8-12 & మ॥ 1-2 కొచ్చిన్ కేఫ్

వరంగల్ 24-3 60, ఉదయం 8-12 & మ॥ 1-2 ప్రిన్స్ హోటల్

సలహా రుసుము, చికిత్స, ఖర్చులు ఇతర మకాముల అడ్రసుల వివరాలకు వ్రాయండి

Aryavarta Polio Ashram
Aryavarta Bhavan
79 E Kirti Nagar
New Delhi 15
ఫోన్ 54344, 54565
తంతి Poliocure
బ్రాంచి
114 E, Kamala Nagar Delhi6

పై వ్యాధులచికిత్స గూర్చి రచించిన సచిత్ర గ్రంథం Poliomyelitis & Ayurveda ధర రు 7 50, పోస్టేజి 90 న పై సంప్రతింపులు, ఇంగ్లీషులోగాని హిందీలోగాని జరపండి

సారథి స్టూడియోస్ 'కుల్దైవం' లో గిరిజ, అంజలిదేవి

చిత్రసమీక్ష

త్యాగ సందేశాన్నిచ్చే 'కుల్దైవం'

శాంతిగా, సుఖంగా, ఆనందంగా గడుపుతూన్న సమిష్టి కుటుంబంలో పెద్దకోడలిపై తతిమ్మాకోడళ్ళకు రేగిన అనవసర ద్వేషాగ్ని కుటుంబంలో ఏవిధంగా కల్లోలం రేకెత్తించి, ఎలాంటి విషమ పరిణామాలకు దారి తీస్తుందో చూపుతూ, త్యాగశీలతా సందేశాన్నిచ్చే కరుణారసగాథ అయిన "కులదైవం" అన్న తెలుగుచిత్రాన్ని అందించిననిర్మాతలు సారథిస్టూడియోస్ వారు అభివందనీయులు అంతేకాక, మరొక నూతన దర్శకుని ఆంధ్ర దేశానికి పరిచయం చేసినందుకుకూడా వారికభినందనలు

ప్రథమ ప్రయత్నం అయినా, ఈ కరుణావరు గాథను అడుగడుగునా హృదయం ద్రవించే రీతిలో బిగువుగా, సాఫీగా కథను చిత్రీకరించిన దర్శకుడు శ్రీ కబీర్ దాసు అభివందనీయులు

సంగ్రహంగా కథ యిది. కుటుంబంలోకెల్లా పెద్దవాడైన రత్నానికి, చిన్న వయస్సులోవున్న తమ్ముళ్ళపోషణ బాధ్యత తప్పగించి, తనతండ్రి తనువు చాలిస్తాడు. పెద్ద చదువులేని యువకుడు రత్నం, ధర్మారావు అనే పెద్దరు సహాయంతలన ఒక బట్టల కొట్టు సహాయంతో బట్టల వ్యాపారం చేసి, డబ్బు గడిస్తాడు చిన్నతమ్ముళ్లకు అతి జాగ్రత్తగా చదువు చెప్పించి, పెద్దవాళ్లను చేస్తాడు

రెండవవాడు రాము లా ప్యాసవుతాడు మూడవవాడు రాజు డాక్టరు కోర్సు చదువుతూంటాడు నాల్గవవాడు గోపీ స్కూలు పైనలులోకి వస్తాడు రత్నంభార్య కాంతకూడా త్యాగమూర్తి, నిస్వార్థజీవి ఆమెతో పాటుగా చిన్నప్పుడే వితంతువైన లత అనే అమ్మాయిని తన యింటికి తెచ్చి పోషిస్తుంది వితంతువు అన్న సంగతి లతకు తెలియనివ్వదు

రాముకు ధర్మారావు కూతురు అరుణనూ, రాజుకు ప్రభావతినీ వివాహం చేస్తాడు రత్నం

గృహంలో, ప్రభావతి, అరుణ కాంతిపై అసూయాలూ, స్పర్థలూ అనవసరంగా కలుగుతాయి

అన్న ప్రకాశ్ ప్రోత్సాహంతో, అరుణ, ఆస్తిపంపకాలు కోరుతుంది అన్నదమ్ములకు ఆస్తి విభాగాలయిపోతయి

ఇది యిష్టంలేని రాజు చెడు అలవాట్లకు లోనై వదిన మందలింపుతో, మిలిటరీలో చేర్తాడు కుటుంబం ఛిన్నాభిన్న మవుతుంది. రత్నానికి క్షేవరికం ప్రాప్తిస్తుంది

ప్రాణం పోయేలోపున, పరివర్తన పొందిన తమ్ముళ్ళ సందర్శన చూడగలుగుతాడు రత్నం కాని, రాజునూ, లలిత గోప వివాహాన్ని మాత్రం చూడలేడు

కథలో రత్నంపాత్ర అక్కడక్కడా అసహజంగావుంది ఆ పాత్ర ఈలోకం పాత్రగా కన్పించదు ఏమైనప్పటికీ, సమిష్టి కుటుంబం గాథ రసవత్తరంగానూ, బలవత్తరంగానూ ఈచిత్రంలో చిత్రింపబడింది, చిత్రంలో కొన్ని కొన్ని సన్నివేశాలు కండ్లకు చెమ్మగిల్లేటట్లు దర్శకుడు చిత్రీకరించారు

భాగవతం కథలోఅతకలేదనిపిస్తుంది

ఈ చిత్రంలో గుమ్మడి, అంజలి నటన అత్యంత ప్రశంసనీయం

గిరిజ ఈ చిత్రంలో కొత్త తరహా పాత్రను చక్కగా పోషించింది జగ్గయ్య, షావుకారు తతిమ్మావారు తమ తమ పాత్రలను యథోచితంగా పోషించారు

ఈ చిత్రంలో ఇంకా కృష్ణకుమారి ఆదోని లక్ష్మి, చలం, కృష్ణారావు, కుటుంబరావు, రేలంగి నటించారు.

కథ శ్రీమతి ప్రభావతి సరస్వతి శ్రీ కొండేపూడి సంభాషణలు చాలా బాగున్నాయి

పాటలు శ్రీ కొసరాజు, సముద్రాల (జూనియర్), సంగీతం వేణు ప్రతివారూ చూడవలసిన కుటుంబ గాథ ఈ చిత్రం మార్చి నాల్గవతారీఖు నుండి ఆంధ్రదేశంలో విడుదల అవుతోంది.

ఈ చిత్రంలోని కథ లోగడ తమిళ, హిందీ చిత్రాలుగా (భాభీ) ఖ్యాతి సార్థించుకున్నది.

— కవులూరి

రాజమకుటం

శ్రీ బి యన్ రెడ్డిగారి దర్శకత్వాన నిర్మించబడిన వాహినీ వారి 'రాజమకుటం 44 తేదీబుధవారం నాడు ఆంధ్రదేశం అంతటా విడుదలైంది

శ్రీ రెడ్డిగారు నిర్మించిన మొదటి జానపదచిత్రమిది

రాజ్యంకోసం అన్నను చంపి ఆతరువాత వారసుడైనఅన్న కుమారుణ్ణి కూడా ఎవ్వరికి ఎలాంటి అనుమానం కలుగకుండా హత్య చేయించడానికి ప్రయత్నించి, కుదరక అన్న కుమారుని చేతులలోనే ప్రాణాలు పోగొట్టుకొనిన ప్రచండుని కథ యిది

ఉద్యానవనంలో వసంతోత్సవాలు తిలకిస్తూ వుండగా గాంధార మహారాజును ఎవరో హత్యచేస్తారు

గురుకులంలో విద్యాభ్యాసం చేస్తూ ఈ దారుణవార్త విని, రాజధానికి వస్తున్న రాకుమారుడు ప్రతాపుణ్ణి కూడా దారిలో హత్య చేయడానికి విఫలప్రయత్నం జరిగింది మహారాజుకు నమ్మినబంటుగా వున్న మంత్రికూడా హత్యకు ఆహుతి అవుతాడు

ఆతరువాత ప్రతాపునిపై రాచనగరులోనే మరొక హత్యాప్రయత్నం జరుగుతుంది ప్రతాపుడు తప్పించుకొని హంతకుని పరిష్కరిస్తాడు హంతకుడు ప్రాణాలను విడుస్తూ ఈ హత్యలన్నింటికి తన పినతండ్రి ప్రచండుడేనని అసలు రహస్యం కాస్తా బయటకు పెడతాడు

దానితో ఆవేశపడిన రాకుమారుడు తల్లి సలహాతో నెమ్మదించి పినతండ్రిపై యుక్తితో పగసాధించాలనే నిర్ణయానికి వస్తాడు

ప్రతాపునికి పట్టాభిషేకమనే మిషతో ప్రచండుడు అతనికి విషప్రయోగంచేస్తే రాకుమారుడు దానిని గ్రహించి, చాకచక్యంతో విషం పారవోసి, విషంత్రాగినట్లు నటించి, తత్ఫలితంగా పిచ్చిఎక్కినట్లు నటించుతూ రాజభవనంలో వుంటాడు

"పరదేశి" అను పేరిట ప్రజల్లోకి వెళ్ళి విప్లవం సంఘం పేరిట దుష్ట ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలను సమీకరించడంలో మరొకవైపున నాయకత్వం వహిస్తాడు పెద్ద విప్లవ సైన్యాన్ని తయారు చేస్తాడు తన ప్రేమికురాలు ప్రమీలతో కలసి రహస్యంగా రాచనగరంలోకి ప్రవేశించి, ప్రచండుడు తన కుమారుని భజరంగానికి పట్టాభిషేకం చేస్తున్న సందర్భంలో తిరుగుబాటుకు ప్రయత్నిస్తాడు కాని ఆ ప్రయత్నంలో అనుమానింపబడి కారాగారం బంధింపబడతాడు. చివరికి ప్రమీల సాయంతో జల సమాధికండి బయటపడిన వినతండ్రిని కత్తి యుద్ధంలో చంపి, తల్లికి వార్తని తెలుపుతాడు చివరికి ప్రమీలను పెండ్లాడిరాజుగా ప్రతాపుడు పట్టాభిషేకం చేసుకోవడంతో కథసుఖాంతంగా సమాప్తమవుతుంది

మల్లీశ్వరి, బంగారుపాప మొదలుగాగల ఉత్తమ కళాఖండాలనునిర్మించి ఆంధ్ర ప్రజల ఆదరాభిమానాలను అత్యంతంగా చూరగొని ఆంధ్రలో మేటిఫిలింనిర్మాతలని ప్రఖ్యాతిగాంచిన శ్రీ బి యన్ రెడ్డిగారు జానపద చిత్రాలకు మల్లీశ్వరం? చేసినయనే చెప్పవచ్చు

శ్రీ యన్ టి రామారావు, సులోచన, కన్నాంబ, గుమ్మడి, రాజసులో ముదలుగాగలవారు నటించిన ఈ చిత్రానికి కథను, సంభాషణలను శ్రీ డి వి నరసరాజుగారు వ్రాశారు పాటలను కొసరాజు, నాగరాజు, వేపులపల్లిగార్లు రూపొందించారు ఫొటోగ్రఫీని శ్రీ బి యస్ కొండారెడ్డిగారు నిర్వహించారు సంగీతాన్ని శ్రీ వేణు సమర్పించారు

నటీనటులు తమపాత్రలను చక్కగా నిర్వహించారు పాటలు బాగున్నాయి

మంజిల్

కల్పనా పిక్చర్స్‌వారి హిందీ చిత్రం "మంజిల్" ఈ నెల 20 వ తేదీన 'రాజకుమారి'లో విడుదలైంది.

చక్కటి ప్రకృతి దృశ్యాలతోను, మృదు మధురమైన సంగీతంతోనూ, ప్రేక్షకులను ఆనందపరచే చిత్రమిది

ఇంగ్లండులో ఇంజనీరింగ్ చదివి వచ్చిన కొడుకు సంగీతం "పిచ్చి"లో పడ్డాడని తండ్రి ఆగ్రహోదగ్రుడౌతాడు ప్రేమించిన పుష్ప ప్రోత్సాహంతో రాజు చేరకుండా రాజు ఉత్తరాలు పుష్పకు చేరకుండా తండ్రి అడ్డుపడుతుంది బొంబాయికి పారిపోయి తన అదృష్టాన్ని పరీక్షిస్తాడు అయితే అక్కడ జేబుదొంగల వాత బడి బికారి అవుతాడు కాని ఆతరువాత ఒక కిళ్ళీ కొట్టు వాని ఆదరణతో ఒక గొప్ప సంగీత దర్శకునికి అసిస్టెంటుగా కుదిరి అఖండ ప్రఖ్యాతి సార్జించుతాడు ఇంతలో ఆకంపెనీకి ఫిలింతార రాజును ప్రేమించి, అతనిని తనకు దక్కించుకోవాలనే కాంక్షతో పుష్పనుండివచ్చే ఉత్తరాలు రాజుకు అందకుండా చేసిన తరువాత తనను మరచాడని పుష్ప ప్రేమ ద్వేషంగా పరిణమించుతుంది జీవితంపై విరక్తితో ఆమె ఒక మిలిటరీ ఆఫీసరును పెండ్లాడుతుంది ఆ తరువాత జరిగిన కొన్ని సంఘటనలు ఫలితంగా ఉభయులూ యదార్థాన్ని తెలుసుకొని దంపతులవుతారు

దేవానంద్, నూతన్, కె యన్ సింగ్, డేవిడ్ మొదలైనవారు నటించారు ఈచిత్రానికి ప్రఖ్యాత సంగీత దర్శకుడుయస్ డి బర్మన్ సంగీతాన్ని సమర్పించారు

విజయవాడలో ఫిలిం చిత్రాల ప్రివ్యూ

సారథి వారిచే నూతన సంప్రదాయం

మూడు దినపత్రికలకు, అనేక వార, పక్ష, మాస పత్రికలకు నేడు ప్రచురణ కేంద్రంగావున్న విజయవాడలో తమ సరికొత్త తెలుగుచిత్రం "కులదైవం" ప్రివ్యూను పత్రికా విలేఖరులకోసం ఈనెల 26 వ తేదీన ఏర్పాటుచేసి హైద్రాబాద్ సారథి స్టూడియోస్ వారు,ఒక నూతన సాంప్రదాయాన్ని నెలకొల్పారు ఆంధ్రలో విజయవాడ నగరం యింతకు ముందు సినిమాలకు పెద్ద కేంద్రంగా వుండేది ఐనప్పుడు పత్రికలప్రచురణకు కూడా కేంద్రం కావడంతో ఇకనుండి తెలుగు చిత్రాల ప్రివ్యూను విజయవాడలో ఏర్పాటు చేయాలని ఫిలిం నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లునిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది

తెలుగు చిత్రంలో డైసీ ఇరానీ

అనేక హిందీచిత్రాల్లో నటించి ప్రఖ్యాతిగాంచిన బేబీ నటి డైసీ ఇరానీ మొట్టమొదటి సారిగా తెలుగు చిత్రంలో నటించబోతున్నది.

సారథి స్టూడియో వారు తీస్తున్న అయిదవ చిత్రంలోకి ఆమెను బుక్ చేశారు ఈ చిత్రాన్ని తెలుగు, తమిళ భాషల్లోతీస్తున్నారు తెలుగుచిత్రంలో సావిత్రి బాలయ్య, రేలంగి మొదలైన వారు నటిస్తున్నారు.

శ్రీ భూపేష్ గుప్త ప్రసంగం

(రెండవ పేజీ తరువాయి)

రంగం. కాబట్టి మనం ప్రభుత్వ రంగాన్ని మరింతసమర్థవంతంగా నిర్వహించాలి ఇంకా అంతకన్నా ముఖ్యమైనది ఆర్థిక విధానంలో ప్రభుత్వానికి ప్రాధాన్యత యివ్వడమన్నమాట అటుంచి, బ్యాంకింగులను, వగైరా పరిశ్రమను జాతీయం చేయడం ముఖ్యం తృతీయ ప్రణాళికకు డబ్బు రాబట్టే విధానం యిదీ అటువంటి పద్ధతి ఏమీ సూచించడంగాని, స్ఫురింపచేయడం ఏమీ జరుగలేదు.

మంత్రులు కాదుల్లైన వ్యక్తులన్నది మీ అందరకూ తెలిసినదే వారు కోరుతున్నట్లుగానే వారుండాలనేది అందరి అభిప్రాయమూను వారు ప్రభుత్వ స్థానాల్లో కూర్చున్నారు శ్రీ సంజీవరెడ్డి కిష్టంలేక పోవచ్చుగాని, ప్రభుత్వంలో వారికి గల స్థానాలు వారిపై కొంత బాధ్యత నుంచుతున్నాయి తిరువనంతపురంలో శ్రీ ఎస్ కె పాటిల్ ఈ విధంగా మాట్లాడినట్లు కమ్యూనిస్టు వ్యతిరేక కాని, "ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రికలో ఉంది

"ఒక దేశంలోనూ, ముఖ్యంగా ఒక రాష్ట్రంలోనూ, ప్రజాస్వామ్య పార్టీలకూ కమ్యూనిస్టుపార్టీకీ సహజీవనమన్నది లేదని పాటిల్ ఖచ్చితంగా చెప్పారు"

ఆయన అదేవిధంగా తిరువనంతపురంలో చెప్పారు అంతేకాదు ఆ తరువాత ఆయన ఇంకో అసక్తిదాయక విషయాన్ని చెప్పారు ఆయన చాలా గొప్ప ఉపన్యాసకుడు, అనవసరమైన ఉపన్యాసకుడు

కొట్టాయంలో శ్రీ పాటిల్ ఈ విధంగా చెప్పినట్లు ఆ పత్రికలో పడింది

"కమ్యూనిస్టుల రోజులు దగ్గర పడ్డాయి వారి బ్రతుకింక ఎంతో కాలం లేదు ఈ మధ్యంతరం ఎన్నికల్లో, కేరళ నేగాక, భారతదేశాన్ని మానవ జాతిని కమ్యూనిజాన్నుండి రక్షించాల్సినబాధ్యత కేరళ ప్రజలది"

దేశంలో ప్రధాన ప్రతిపక్ష పార్టీతో సహజీవనం లేదని ఒక మంత్రి చెప్పవచ్చునా? ఇదేనా మీ పార్లమెంటరీ ప్రజాస్వామ్యం? అంతేకాదు ఆయన యించుమించు ప్రచ్ఛన్న యుద్ధ మనస్తత్వంతో ప్రసంగించారు అందులోనూ, గౌరవ అతిథిగా సోవియట్ యూనియన్ అధ్యక్షుడు దేశంలో ఉన్నప్పుడు ఒక మంత్రి ఈ విధంగా ప్రసంగించడం అత్యంత బాధ్యతా రహితమూ, చాల అనుచితమూను

నేను మాట్లాడదలచుకొంది ఇక మరొకఅంశంపైనమాత్రమే రాష్ట్రపతి ఉపన్యాసంలో మౌలికంగా తలెత్తిన పాకిస్తాన్ - భారత సరిహద్దు వివాదం పరిష్కారం కావడం మంచిదే శాంతియుత సంప్రదింపులు సాగించాలన్న విధానం కొన్ని సందర్భాల్లో సత్ఫలితాలిచ్చేటట్లు కన్పిస్తూంది కొన్ని సందర్భాల్లో ఆ విధానం మీ సహనాన్ని పరీక్షిస్తుంది కాని, చివరకు లాభం కలుగుతుంది

ఉన్నత స్థాయిలో సంప్రదింపులు

భారత - చైనా వివాదంలో శాంతియుత సంప్రదింపుల విధానాన్ని నొక్కి చెప్పినందుకు నాకు సంతోషంగా ఉంది ఈ సమస్యపైనా, అంతర్జాతీయ సమస్యల పరిష్కారం నిమిత్తం యుద్ధ మొక సాధనంగా విసర్జించాలన్న అంశంపైనా నొక్కి చెప్పడాన్ని అందరూ హర్షించారు

శాంతియుత విధానావశ్యకతను నొక్కి చెప్పడాన్ని మేం ఆహ్వానిస్తున్నాం కాని, ఉభయ దేశాల ప్రధానులు కలుసుకునే సమయం ఆసన్నమైందని నా భావం భారతదేశం వాదనేమిటో, చైనా వాదమేమిటో పరస్పరం బాగా తెలుసు, ప్రపంచానికీ తెలుసు. దూరంగా ఉండి ఉత్తర ప్రత్యుత్తరాలు జరపడం ద్వారానూ, సుదీర్ఘ పత్రాలను పరస్పరం పంపుకోవడం ద్వారానూ, వచ్చేలాభం ఏమీ ఉండదని నాఅభిప్రాయం

సరైన పరిస్థితుల్లో సంప్రదింపులు జరగాలి ఫలవంతమైన సంప్రదింపుల ప్రయోజనార్థకుగాను ఉభయ దేశాల ప్రధానులుసమావేశం కావడం ఒక అనుకూల వాస్తవ విషయం ఆ సమావేశానికి నేడు చారిత్రక ప్రాముఖ్యముంది.

కొందరు తమ సంకుచిత రాజకీయ ప్రయోజనాలకొరకు ఈ ఉద్రిక్తతను సజీవంగా ఉంచడంలో ఆసక్తి చూపుతున్నారు ఈ పని కొన్ని పార్టీలు చేస్తున్నాయి ఆ య్యా ఇప్పుడు కేరళ ఎన్నికలయిపోయాయి ఈ భారత-చైనా సరిహద్దు సమస్యను పార్టీ రాజకీయాలకు, శ్రీ సంజీవరెడ్డి అత్యల్పిక లాభగాయకంగా ఉపయోగించుకోడం శోచనీయం

కాబట్టి ఈ పదాలు వాడటం యిష్టంలేదు ఎందుకల్లనంటే, ఆ సరిహద్దు సమస్యా పరిష్కారానికై మనం ఉన్నాం కాబట్టి మాటల వలన ప్రయోజనముండదు అందువల్ల "అతిక్రమణ ఉల్లంఘన" అన్నటువంటి పదాలు వాడకుండా వుండవలసింది

అంతర్జాతీయ వివాదాలు స్నేహపూర్వక సంప్రదింపుల ద్వారా పరిష్కారం కావాలన్న విధానాన్ని మీరు సంరక్షిస్తూండబట్టే మీ ప్రతిష్ఠ యినుమడించింది మీరావిషయాన్ని ప్రపంచానికి ప్రబోధిస్తున్నారు మమ్మల్నే మొరటువైనభాష ఉపయోగించామని మీరు నిందిస్తున్నారు

మీరింతకాలమూ శాంతియుత సంప్రదింపులను గురించే మాట్లాడుతున్నారు నేను చెప్పేదల్లా ఉభయ ప్రధానులూ సమావేశం కావాలని ఈ సమావేశంలో పరిస్థితులన్నీ ఒక్కసారి మారిపోతాయని నేను చెప్పను కాని అసమావేశంతో మార్పుమాత్రంవస్తుంది

చిన్నారిలోకం

ఒక చిన్నకథ

న్యాయం

—శ్రీ గంగాధర్

ధర్మాపురం అనే గ్రామంలో ధర్మయ్య అనే రైతు వున్నాడు అతడు ఎంతో మంచివాడు ఒకరికి అన్యాయం చేసినవాడు కాదు అందుచేత ఆ వూరివారికి అతనంటే యెంతో ప్రేమ కాని ఆ వూరిలో వున్న కుటిలయ్యకు మాత్రం ధర్మయ్య అంటే సరిపడేదికాదు కుటిలయ్య ప్రొద్దున లేచిన మొదలు నిద్రించేవరకూ ఎవరిని అన్యాయం చేసి సంపాదిద్దామా అనే ఆలోచనే అవిధంగానే ఎంతో మందిని అన్యాయం చేసి చాలా ఆస్తి సంపాదించాడు అలాంటప్పుడు ధర్మంగా పోయే ధర్మయ్యంటే ఎందుకు సరిపడుతుంది?

ఒకసారి ధర్మయ్య కొడుకు పెళ్ళి వచ్చింది ధర్మయ్య కొడుకు పెళ్లి ఘనంగా చేయాలనుకొన్నాడు కుటిలయ్య దగ్గర ఒక గుజ్జం ఉన్నది అది మంచి ఆట గుజ్జం దానిని కొడుకు పెళ్లికి యివ్వమన్నాడు కుటిలయ్య దానిని యిచ్చాడు దురదృష్టవశాత్తు దానిని ఎద్దు పొడిచింది అది చనిపోయింది

ధర్మయ్య ఎంతో విచారించాడు కాని ఏంచేస్తాడు? కుటిలయ్య వద్దకు పోయి జరిగిన విషయం చెప్పాడు సమయం కొరకు ఎదురుచూస్తున్న కుటిలయ్య నా గుజ్జమే నాకు కావాలన్నాడు ధర్మయ్య కాళ్ళావేళ్ళా బడ్డాడు

'కుటిలయ్యా! నీ గుజ్జాన్ని నేను చంపాలని చంపలేదు దురదృష్టవశాత్తు ఎద్దుపొడిచి నందున చనిపోయింది నేను దానిఖరీదుయివ్వటానికి సిద్ధంగా ఉన్నాను అందుకు అంగీకరించు' అన్నాడు ధర్మయ్య

నాకిదంతా అనవసరం నాగుజ్జాన్ని నాకు తెచ్చి యివ్వు అది నా తాతల నాటి గుజ్జం అన్నాడు

పాపం ధర్మయ్య ఏం చేస్తాడు? దిగులుగా యింటికి తిరిగి వచ్చాడు

కుటిలయ్య న్యాయాధికారికి ఫిర్యాదు చేశాడు

న్యాయాధికారి ధర్మయ్యను పిలిపించాడు ధర్మయ్య జరిగిన విషయమంతా చెప్పాడు తాను గుజ్జం ఖరీదు యివ్వటానికి సిద్ధమేనన్నాడు న్యాయాధికారి అందుకు అంగీకరించమని కుటిలయ్యనుకోరాడు కుటిలయ్య అందులకు అంగీకరించలేదు నాగుజ్జమే నాకు కావాలన్నాడు ఎంత చెప్పినా కుటిలయ్య అంగీకరించలేదు

న్యాయాధికారి కొంత ఆలోచించి తీర్పు రేపు చెబుతానన్నాడు ఇరువురను ఇంటికి పంపించాడు న్యాయాధికారి సాయంత్రం ధర్మయ్యను పిలిపించి యీ విధంగా అన్నాడు ధర్మయ్యా కుటిలయ్య తన పట్టు విడవటంలేదు దీనికి ఒక ఉపాయం ఉన్నది దాని ప్రకారంచేస్తే కుటిలయ్యకు బుద్ధి వస్తుంది" అన్నాడు

"మీరు ఏంచెబితే అది చేస్తాను" అన్నాడు ధర్మయ్య 'రేపు కుటిలయ్యను మీ యింటికి పంపిస్తాను" అని చెవులో ఏదో రహస్యంచెప్పాడు

ధర్మయ్య సంతోషంగా యింటికి వెళ్ళిపోయాడు మరునాడు కుటిలయ్య చాలా పెందలకడనే న్యాయాధికారి వద్దకు వచ్చాడు ధర్మయ్య చాలా సేపటివరకూ రాలేదు

"మీరే స్వయంగా పోయి ధర్మయ్యను పిలిచిరండి ఈ ఆలస్యంచూస్తే అసలు వచ్చే సూచనలు లేనట్లు కనబడుతున్నాయి" అన్నాడు న్యాయాధికారి

కుటిలయ్యకు యీ మాటలు వినంగానే కొంచెం చురుకంది "ఎట్లా రాడో చూస్తా" అంటూ హుటాహుటిని ధర్మయ్య ఇంటికి బోయాడు

ధర్మయ్య ఇంటి వాకిలివేసివున్నది ఒక కేక వేశాడు జవాబురాలేదు పోయి తలుపు కొట్టాడు కుటిలయ్య తలుపు కొట్టటమేమిటి, అది తెరచుకోవటమేమిటి, దర్వాజాపైనున్న పింగాణీ, గాజుసామాను క్రిందపడి ముక్కలు ముక్కలుగా పగిలిపోవటం మేమిటి ఒక్కసారి జరిగాయి

లోపలనుండి ధర్మయ్య "అయ్యో! అయ్యో!" అంటూ కేకలు వేస్తూ వచ్చాడు ఇదంతా చూచి కుటిలయ్య కొయ్యబారిపోయాడు ధర్మయ్య ఊరుకోలేదు

"ఒరే! సుబ్బయ్యా! ఒరే వెంకయ్యా రండిరా! కుటిలయ్య నా యింటికివచ్చి ఎంతపని చేశాడో చూడండి నా తాతలనాటి సామానంతా పాడుచేసి పెట్టుకొన్నాడు ఇన్ని సంవత్సరాల నండి ఎంతో ప్రాణప్రదంగా దాచుకొన్నాను ఈనాటితో సరి" అని దుఃఖిస్తూ గోలచేయడం మొదలు పెట్టాడు నలుగురూ పోగయ్యారు

"ధర్మయ్యా! నాకు తెలియకుండా ఇది జరిగిపోయింది ఈ పాత పాత్రలకు మారుగా క్రొత్తవి కొనియిస్తాను విచారించకు అన్నాడు కుటిలయ్య

"నావస్తువులు నాకు కావాలి క్రొత్తవి నాకవసరంలేదు" అన్నాడు ధర్మయ్య

కుటిలయ్య యెంతో బతిమాలాడు ధర్మయ్య అంగీకరించలేదు న్యాయాధికారికి ఫిర్యాదు చేశాడు న్యాయాధికారి కుటిలయ్యను పిలిపించాడు

కుటిలయ్య జరిగిన సంగతంతా సవిస్తరంగా వినిపించాడు చివరకు యిలా అన్నాడు" ఆవస్తువులకు బదులు క్రొత్తవయినా, లేక డబ్బయినా యివ్వటానికి సిద్ధంగావున్నాను"

ధర్మయ్య నా వస్తువులు తప్ప నాకు మరేమీ అక్కర్లేదన్నాడు

"పగిలినవస్తువులను నేను ఏవిధంగా తీసుకొనిరాగలను ఇది అసాధ్యమయిన విషయం మరేదయినా కోరుకో" అన్నాడు

అప్పుడు న్యాయాధికారి యిలా అన్నాడు

"మీ ఇరువురి వాదనలు విన్నాను కుటిలయ్యా! నీవు నీ గుజ్జం బ్రతికి రాదని తెలిసికూడా ధర్మయ్యమీద కసితీర్చుకోటానికి నీగుజ్జం నీవు తెచ్చి యివ్వమనినిర్బంధించావు అదేవిధంగా ధర్మయ్య తన పగిలిపోయిన వస్తువులనే మరల వెనుకటిరూపంలో తీసుకొని రావలెనని తెలిసే వాటినే కోరాడు ఇరువురూ సమానులే కాబట్టి మీ యిరువురు మీ పట్టుదలలు చాలించి చక్కగా పరిష్కరించుకోండి

"ధర్మయ్యా! గుజ్జం ఖరీదు కుటిలయ్యకు ఇచ్చివేయి"

"కుటిలయ్యా! పింగాణీ గాజు సామాను ఖరీదు ధర్మయ్యకు యిచ్చివేయి ఇరువురూ దీనికి అంగీకరించారా?" అని ప్రశ్నించాడు

ఇరువురూ తలలాడించారు

చూశారా! చిన్నారి బాలలూ! కుటిలయ్య దుర్మార్గం ఒకరికి అన్యాయంచేసే వాళ్ళను ఉపాయంగా శిక్షించాలి కుటిలయ్య దుర్మార్గాన్ని న్యాయమూర్తి ఏ విధంగా శిక్షించాడో చూశారా! మీరుకూడా న్యాయంగా ఉండండేం

విశాఖజిల్లా యువజనోత్సవాల నాటిక ప్రదర్శనాల్లోనూ, ఆ జిల్లాల్లో తదితర పోటీల్లోనూ ప్రథమ బహుమతిపొందిన 'యువజనసమితి, అనకాపల్లి' బృందం.

స్వీకారం

'ఆత్మార్పణ' రచన, శ్రీ చలం వెల రు 2 8 0

అనసూయ - రచన శ్రీ చలం వెల రు 2-0 0

'తిరిగి రాలేదు' - రచన శ్రీ కె లింగరాజు వెల 2-25

విగత ఫలితాలు - రచన శ్రీ ముద్దంశెట్టి హనుమంతరావు వెల రు 2-0-0

'ప్రియదర్శి', 'బాలలోకం' రచన, శ్రీ బి వి నరసింహారావు వెల ఒక్కొక్కటి 62 న పై

'పావురాలు (పిల్లల నవల) రచన కె సభా వెల 75 న పై

పై పుస్తకాలు ఏలూరు ప్రభా ప్రచురణలువారిచే ప్రకటితం

'నాగమ నాయకుడు' (చారిత్రాత్మక నాటకం) రచన శ్రీ పెన్మెత్స రాజు వేణుగోపాలకృష్ణమూర్తి ప్రచురణ జయంతి పబ్లికేషన్సు, బిసెంటు రోడ్డు, విజయవాడ-2

'అల్లూరి సీతారామరాజు (నాటకం) రచన శ్రీ ఆకుల సుబ్రహ్మణ్యం ప్రచురణ సిటీ పబ్లిషింగ్ హౌస్ నెల్లూరు-2

ఉదయగీతి

— ఉదయభాను

ఇన్నాళ్ళకు మళ్ళీ యిట
ఇనబింబం కనిపించెను
కన్నీళ్ళను మ్రింగిపొంగి
కవితార్ఘుని ప్రవహించెను
ఉదయానేక ఘోషలతో
ఉర్విస్థలి వికసించెను
కోటి కోట్ల భావలతో
క్రొత్తమునిషి ఉదయించెను
క్రమ్మిన పొగమంచు చెదిరి
కాంతిరేఖ విచ్చెను
క్రొత్తమ షి బుగ్గ పుణికి
పుడమి జవ్వని నవ్వెను
మ్రింగినవ్యథ పొంగు తరిగి
ఎవలోతులు పెంచునో
కృంగిన మానవతాలతలు
హిమపద్గిరి మించునో
వాలుగాలి భావాలకు
వసుంధరాల మిత్రులు
మమతలేని మత్సరాల
మునిగిపోవు వృద్ధులు..
కాలానికి ముందునడచి
గానం చేస్తారు కవులు
తరతరాల తమస్సులను
ఛిద్రం చేస్తారు ప్రజలు
పురామూర్ఖ జగత్తుపై
పుష్పించును శోధ
చిరంజీవి మానవునికి
చైత్రమాస దీప్తి.
ఆకురాలు కాలమంచు
అసలురాదు భువికి
ప్రతిక్షణం వసంతమే
అనునిత్యం పునర్నవం
ఇన్నాళ్ళకు మళ్ళీ యిట
ఇనబింబం కనిపించెను
కన్నీళ్ళను మ్రింగి పొంగి
కవితార్ఘుని ప్రవహించెను

పంటభీమా పథకం

పంజాబ్ ప్రభుత్వ ఆలోచన

చండీఘర్, ఫిబ్రవరి 26

వచ్చే సంవత్సరం నుండి ప్రయోగ ప్రాతిపదికపై పంజాబ్‌లో పంటభీమా పథకాన్ని ప్రవేశపెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం తలపోస్తోంది

ఇందుకుగాను ఒక్కొక్కజిల్లాలోనూ, ప్రతిజిల్లాలోనూ ఒక్కో కేంద్రాన్ని ఎన్నుకుంటారు ఈ కేంద్రం క్రింద దాదాపు నూరు గ్రామాలుంటాయి ఈ విషయాన్ని నేడు రాష్ట్ర శాసనసభలో ఆర్థిక మంత్రి తెలియజేశారు

1959 లో చైనా ఆర్థికాభ్యున్నతి

1959 లో చైనా ఆర్థికాభివృద్ధి కోసం వేయబడిన ప్రణాళిక అనుకున్న దానికంటే ఎక్కువగా పూర్తిచేయబడింది రెండవ పంచవర్ష ప్రణాళిక (1958-1962) మొత్తానికి పెట్టుకున్న లక్ష్యాలు మూడు సంవత్సరాలు ముందుగానే సాధించబడ్డాయి 1958 లో పెద్ద ముందడుగు పునాదిగా, 1959 లో మరింతగా ముందడుగు వేయడం జరిగింది ప్రభుత్వ స్టాటిస్టికల్ బ్యూరో లెక్కల ప్రకారం 1959 లో చైనాలో మొత్తం 241,300 మిలియన్ యువాన్ల విలువగల వ్యవసాయ, పారిశ్రామికోత్పత్తి అనగా 1958 వ సంవత్సరంకంటే 31 1 శాతం అధికంగా జరిగింది 163 000 మిలియన్ యువాన్ల విలువగల పారిశ్రామికోత్పత్తి జరిగింది అనగా, అంతకుముందు సంవత్సరం కంటే 39 3 శాతం యెక్కువ

1959 లో చైనా దేశం 13 35 మిలియన్ టన్నుల ఉక్కును (మామూలు స్థానిక పద్ధతుల్లో ఉత్పత్తి చేయబడినది కాక) ఉత్పత్తిచేసింది ఇది 1958 లో ఉత్పత్తి చేయబడినదానికంటే 67 శాతం యెక్కువ బొగ్గు ఉత్పత్తి 1959 లో 347 8 మిలియన్ టన్నులకు పెరిగింది అంతకు పూర్వపు సంవత్సరం కంటే ఇది 29 శాతం అధికం

మొత్తం వ్యవసాయోత్పత్తి విలువ 1959లో 78 3 0 మిలియన్ యువాన్లు 1958 లో పండిన సమృద్ధికరమైన పంటకంటే ఇది 16 7 శాతం అధికం 1959 లో కొన్ని దశాబ్దాలుగా యెన్నడూలేనంతటి తీవ్రమైన ప్రకృతి ప్రమాదాలకు చైనా గురిఅయి, సేద్యం చేయబడిన భూమిలో 30 శాతం దెబ్బతిన్నప్పటికి గూడా యిటువంటి అధికమైన పంట పండింది 1959 లో ధాన్యం 270,05 మిలియన్ టన్నులు 1958 లో కంటే 8 శాతం అధికంగా పండింది ప్రత్తి 2 41 మిలియన్ టన్నులు పండింది ఇది 1958 లో పండిన దాని కంటే 14 7 శాతం యెక్కువ

వ్యాపారం చురుకుగా కొనసాగింది 1959 లో నిత్య వినియోగ వస్తువుల ధరలు స్థిరంగా వున్నాయి

పారిశ్రామిక, వ్యవసాయోత్పత్తులలో బ్రహ్మాండమైన అభివృద్ధి చేకూరడమువలన 1959 లో అంతకుపూర్వం సంవత్సరంతో పోల్చి చూచినట్లయితే జాతీయాదాయం 21 6 శాతం పెరిగింది 1959 లో ప్రభుత్వ ఆదాయం 54,000 మిలియన్ యువాన్లకు అనగా 1958 వ సంవత్సరంలోకంటె 29 శాతం అధికంగా పెరిగింది

1959 లో కేపిటల్ నిర్మాణాల కోసం బడ్జెట్ లో మొత్తం 26,7 0 మిలియన్ యువాన్లు కేటాయించబడ్డాయి ఇది అంతకు ముందటి సంవత్సరంలో కేటాయింపబడిన దానికంటే 24 5 శాతం యెక్కువ 1,341 పెద్ద ప్రాజెక్టులనిర్మాణాలు తీసుకోబడ్డాయి. వాటిలో 671 ప్రాజెక్టులలో పని పూర్తిగానో లేక పాక్షికంగానో ప్రారంభమయింది ఇవిగాక మొత్తం 75,000 చిన్నరకం ప్రాజెక్టు నిర్మాణం పనికూడా ప్రారంభింపబడింది వాటిలో 54 000 ప్రాజెక్టులు 1959 లో పూర్తిచేయబడ్డాయి ప్రజా కమ్యూన్లు కూడా అనేక చిన్న ప్రాజెక్టుల నిర్మాణానికి పూనుకున్నాయి

1959 లో చైనా జాతీయార్థిక రంగంలో యీ దిగువ నడిపారించిన ముఖ్య విజయాలు కూడా సాధింపబడ్డాయి

పరిశ్రమలు దుక్క యినుము (మామూలు స్థానిక పద్ధతుల్లో ఉత్పత్తి చేయబడినది కాక) 20 5 మిలియన్ టన్నులు, అనగా 1958 కంటే 115 శాతం యెక్కువ ఉత్పత్తి అయింది విద్యుచ్ఛక్తి 41,500 మిలియన్ కిలోవాట్ గంటలు, అనగా 51 శాతం అధికంగా, క్రూడ్ ఆయిల్ 3 7 మిలియన్ టన్నులు అనగా 63 4 శాతం అధికంగా, సిమెంట్ 12 27 మిలియన్ టన్నులు, అనగా 32 శాతం అధికంగా, కలప 41 2 మిలియన్ ఘనపు మీటర్లు, అనగా 18 శాతం అధికంగా, రసాయనిక యెరువులు 1 3 మిలియన్ టన్నులు, యెక్కువగా, అనగా 64 4 శాతము అధికముగా, లోహపు పనికి వుపయోగించే యంత్ర పనిముట్లు 70,000 అనగా 40 శాతము యెక్కువగా కాగితం 2 18 మిలియన్ టన్నులు (ఇందులో యంత్రాలతో తయారైన కాగితము మొత్తం 1 7 మిలియను టన్నులు) అనగా 31 శాతం యెక్కువగా, పంచదార 1 18 మిలియన్ టన్నులు, 26 శాతం అధికంగా, ఉప్పు 11 04 మిలియన్ టన్నులు, 6 శాతం అధికంగా, ప్రత్తినూలు 8 25 మిలియన్ బేళ్ళు, 35 శాతం అధికంగా, నూలు గుడ్డలు 7,500 మిలియన్ మీటర్లు 32 శాతం అధికంగా ఉత్పత్తి చేయబడింది

వ్యవసాయం ధాన్యం, ప్రత్తి సమృద్ధికరంగా గావుండడమే గాక, సోయాగింజలు, కూరగాయలు, వేరుసెనగ, చెరుకు, పంచదారదుంప, పుష్పొగాకు, తేయాకు మొదలైన వాటి ఉత్పత్తికూడా బాగా అధికమయింది అడవుల పెంపకం, పశువుల పెంపకం, గ్రామీణ ప్రాంతాలలోని ప్రక్కవృత్తులు, మత్స్య పరిశ్రమలలో కూడ బాగా అభివృద్ధి వచ్చింది 1959 లో అదనంగా 18 6 మిలియన్ హెక్టార్ల భూమిలో అడవులు పెంచబడ్డాయి 1959లో దేశంలోని పందుల సంఖ్య 180 మిలియన్లకు పెరిగింది పశువులు, గుర్రాలు మొదలైనవాటి సంఖ్య 85 38 మిలియన్లకు హెచ్చింది 1959 లో ప్రక్కవృత్తులవల్ల కలిగిన లాభం 1958 కంటే రెట్టింపయింది మత్స్యపరిశ్రమలో ఉత్పత్తి 1958 లో కంటే 23 6 శాతం యెక్కువయింది 1959 లో పెద్ద ఎత్తున నీటివనరుల నిర్మాణం కొనసాగడంవల్ల అదనంగా 4 6 మిలియన్ హెక్టార్ల సేద్యపు భూమికి నీటివసతి ఏర్పడింది

వాణిజ్యం చిల్లర అమ్మకాలవిలువ 68 800 మిలియన్ యువాన్లు అనగా 1958 లో కంటే 16 4 శాతంఎక్కువ అయింది 1959 చివరిలో వివిధ వాణిజ్యశాఖల్లో ఉన్న వస్తువులవిలువ అంతకుపూర్వపు సంవత్సరంలోకంటే 26 శాతం అధికంగా ఉన్నది

విశ్వ ఉన్నత విద్యాసంస్థల్లో చదువుకుంటున్నవారిసంఖ్య 810 000 కు పెరిగింది 1958 లో కంటే ఇది 23 శాతం అధికం అన్నిరకాల సెకండరీ పాఠశాలల్లో చదువుకుంటున్న వారి సంఖ్య 12 9 మిలియన్లకూ, ప్రాథమిక పాఠశాలల్లో చదువుకుంటున్నవారి సంఖ్య 90 మిలియన్లకూ పెరిగింది ఇవిగాక, తీరుబడి ఉన్నప్పుడు చదువుకొనే సెకండరీ పాఠశాలలు, కళాశాలలలో విద్యార్థుల సంఖ్య 10 మిలియన్లకు పెరిగింది ఇది 1958 లో కంటే 94 శాతం అధికం

ప్రజల భౌతిక సంక్షేమం ఫ్యాక్టరీ కార్మికులు, కార్యాలయోద్యోగుల వేతనాలు (కొత్త ఫ్యాక్టరీ కార్మికులు, కార్యాలయోద్యోగుల వేతనాలు కాక) 1958 లో కంటే 5 శాతం పెరిగాయి కార్మిక భీమా నిధులు, వైద్య శాఖ ఖర్చులు, సంక్షేమనిధులు, ఇతర మిశ్రమ సదుపాయాలకు ప్రభుత్వం కేటాయించిన మొత్తాలు 1958 లో కంటే 16 శాతం అధికమయ్యాయి (గ్రామీణ ప్రజాకమ్యూన్లలోని సభ్యుల ఆదాయం 10 శాతం పెరిగింది

1958 లోనూ, 1959 లోనూ బ్రహ్మాండమైన విజయాలు సాధింపబడడంతో చైనాదేశపు రెండవ పంచవర్షప్రణాళిక మూడు సంవత్సరాలు ముందుగానే పూర్తయింది ఈవిధంగా 1962 సంవత్సరానికి మొత్తం పారిశ్రామిక వ్యవసాయోత్పత్తికీ, ప్రధానమైన పారిశ్రామిక, వ్యవసాయిక వస్తువుల ఉత్పత్తికీ తీసుకోనబడిన లక్ష్యాలు 1959 లోనే పూర్తి చేయబడడమో, లేక ఆ లక్ష్యాలకుమించి పూర్తిచేయబడడమో జరిగింది

సోషలిజం నిర్మాణం కోసము, పెద్ద ముందడుగు అనుసరింపబడిన విధానంఫలితంగానూ, ప్రజాకమ్యూన్ల ఉత్పత్తిని పెంపొందజేయడానికీ, పొదుపును అవలంబించడానికీ, సాంకేతిక పద్ధతులను పెంపొందజేయడానికీ, కొనసాగించిన ప్రజా ఉద్యమాల ఫలితంగానూ 1959 లో పైన చెప్పినటువంటి బ్రహ్మాండమైన అభివృద్ధి అన్ని జాతీయార్థిక శాఖల్లోనూ సాధ్యమయింది పరిశ్రమలనూ, వ్యవసాయాన్ని ఒకే కాలంలో అభివృద్ధికి తీసుకొని రావడానికీ, భారీ పరిశ్రమలకు ప్రాధాన్యతను యిస్తూనే భారీ పరిశ్రమలను, లఘు పరిశ్రమలను యేకకాలంలో అభివృద్ధిలోకి తీసుకోడానికీ అనుసరించబడిన విధానంవల్ల యీ అభివృద్ధి చేకూరింది

1959 వ సంవత్సరపు పెద్ద ముందడుగుయొక్క విశిష్ట లక్షణమేమిటంటే మామూలు పద్ధతుల్లో, స్థానికాధికారుల చేత నడుపబడుతూవచ్చిన చిన్నరకం, మధ్యరకం పరిశ్రమలు ఆధునిక పద్ధతుల్లో, కేంద్రాధికారులచేత నడుపబడుతూ వచ్చిన పెద్దరకంపరిశ్రమలతో పాటే బ్రహ్మాండంగా అభివృద్ధిలోకి వచ్చాయి స్థానిక పారిశ్రామికోత్పత్తి 1958 లో కంటే 39 3 శాతం అధికమయింది 1959 లో దేశం మొత్తం మీద ఉత్పత్తిచేయబడిన 20 5 మిలియన్ టన్నుల దుక్క ఇనుములో (మామూలు స్థానికపద్ధతులతో సహా) సగానికి పైగా చిన్నరకం, మధ్యరకం పరిశ్రమలచేతనే ఉత్పత్తి చేయబడింది 13 35 మిలియన్ టన్నుల ఉక్కులో మూడవవంతుకు పైగా మధ్యరకం, చిన్నరకం కన్వర్టర్ ఫర్నేసులలో తయారు చేయబడింది

పెద్ద ముందడుగును వేయడం విషయంలో ప్రజాకమ్యూన్లు వహించిన బ్రహ్మాండమైనపాత్ర ప్రత్యేక ప్రాముఖ్యతను కలిగి ఉన్నది చైనా దేశం 1959 లో గురియైన తీవ్ర ప్రకృతి ప్రమాదాల ఫలితంగా 43 8 మిలియన్ హెక్టార్ల సేద్యపుభూమి దెబ్బతిన్నది కాని, ప్రజా కమ్యూన్లు పెద్దవయి ఉండడంవల్లా, పెద్దయెత్తున సమిష్టీకృతం కావడంవల్లా, ప్రకృతి ప్రమాదాల నెదుర్కొనడానికి ప్రజా కమ్యూన్ సభ్యులు చక్కగా సంఘటితం కావడంవల్లా చైనా వ్యవసాయోత్పత్తి బ్రహ్మాండంగా పెరిగింది గ్రామీణ పరిశ్రమలు బాగా పెంపొందడంవల్ల కూడా ప్రజా కమ్యూన్ల ప్రాశస్త్యం నిరూపితమవుతున్నది కమ్యూన్లచేత నడుపబడుతున్న పరిశ్రమల ఉత్పత్తి 1958 లో కంటే 70 శాతం పెంపొందింది ప్రజా కమ్యూన్ల గ్రామీణ ప్రాంతాల్లోని సాంస్కృతిక, విద్యా, ఆరోగ్యస్థాయిలను బ్రహ్మాండంగా పెంపొందజేశాయి బ్రహ్మాండమైన యీ పెద్ద ముందడుగు ఫలితంగా చైనాజాతీయార్థిక రంగంలో అభివృద్ధి రేటు 1958 వ సంవత్సరంలోకంటే 1959లో హెచ్చయింది

1959 లో సాధింపబడిన యీ మహత్తర విజయాలు సోషలిజం నిర్మాణం విషయంలోను, ప్రజాకమ్యూన్ల విషయంలో చైనాదేశ కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు మావ్ సే టుంగ్ లు అనుసరించిన విధానాలు సక్రమమైనవని గట్టిగా నిరూపిస్తున్నాయి

1959 లో సాధింపబడిన మహత్తర విజయాలను ప్రాతిపదికగా చేసుకొని చైనాదేశపు కార్మికులు, కర్షకులు, విప్లవాత్మక మేధావులు ఈ సంవత్సరం మరింతగా ముందడుగును వేయగలమని విశ్వసిస్తున్నారు ముఖ్యమైన పారిశ్రామిక వస్తువుల ఉత్పత్తి విషయంలో పది సంవత్సరాల్లో బ్రిటన్ స్థాయిని అందుకోడానికీ, 1956-1967 వ్యవసాయాభివృద్ధి జాతీయ పథకాన్ని అనుకున్నదానికంటే ముందుగానే సాధించడానికి కృషి చేస్తున్నారు

నెహ్రూ - చౌ సమావేశం

నేపాల్లో జరిపే అవకాశాలను గూర్చి పరిశీలన

ఖాట్మండు, ఫిబ్రవరి 25

భారత - చైనా సరిహద్దు సమస్యపై నెహ్రూ, చౌ ఎన్ లై ల సమావేశాన్ని నేపాల్ రాజధాని ఖాట్మండులో ఏర్పాటు చేయడానికిగల అవకాశాలను గురించి నేపాల్ ఉన్నత వర్గాలు తీవ్రంగా ఆలోచిస్తున్నాయి

ఇందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నట్లయితే నేపాల్ ప్రధాని కోయిరాలా, మార్చిలో చైనా ప్రభుత్వ ఆహ్వానంపై పెకింగ్ వెళ్ళేటప్పుడు చౌ ఎన్ లైకీ, భారత ప్రధాని నెహ్రూకీ ఈ విషయాన్ని సూచించవచ్చునని తెలుస్తుంది

పరిశ్రమలకు రు 1500 కోట్లు

తృతీయ ప్రణాళికలో కేటాయించే సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26

తృతీయ ప్రణాళికలో పరిశ్రమలకు దాదాపు రు 1500 కోట్లు కేటాయించవచ్చునని వాణిజ్య, పరిశ్రమల మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడు రాజ్యసభలో సూచించారు

ఆర్థికంగా వెనుకబడిన రాష్ట్రాల అభివృద్ధి సమస్యలను పరిశీలించేందుకై నిపుణుల కమిటీని నియమించాలని ఒక కమ్యూనిస్టుసభ్యుడు తీర్మానం ప్రతిపాదించారు దీనిపై శ్రీ శాస్త్రి మాట్లాడుతూ, తృతీయప్రణాళికా కాలంలో ప్రభుత్వం నెలకొల్పదలచిన కీలక పరిశ్రమలను ఆయన సూచించారు

ఒక భారీయంత్రాల ఉత్పత్తి కర్మాగారం, బొగ్గు త్రవ్వకానికి ఉపయోగించే యంత్రాల ఫ్యాక్టరీ ఈ కీలక పరిశ్రమలలో చేరివున్నాయి ఈ పరిశ్రమలకుప్రాథమికకృషి ద్వితీయప్రణాళికా కాలంలోనే ప్రారంభమవుతుందని శ్రీ శాస్త్రి తెలియజేశారు

రు 50 కోట్లకు విలువగల భారీ విద్యుత్ పరికరాలను ఉత్పత్తి చేయడానికి వీలుగా భోపాల్ లోని ఫ్యాక్టరీ విస్తరింప జేయబడుతుందని శ్రీ శాస్త్రి వెల్లడించారు ఇలాంటి ఫ్యాక్టరీలు ఇంకా ఒకటి రెండు, మరో మూడు, నాలుగు యంత్ర పరికరాల ఫ్యాక్టరీలు స్థాపించవలసి వుంటుందన్నారు

నిపుణులతో సంప్రతించిన తరువాత ఈ ఫ్యాక్టరీలను ఎక్కడ స్థాపించేదీ తేల్చుకోవాలని ఆయన చెప్పారు

[illegible] సుబ్బారావు (కమ్యూనిస్టు కేరళ) తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ, ఇదివరకే బాగా అభివృద్ధి అయిన ప్రాంతాలలో కొత్తపరిశ్రమలను స్థాపిస్తున్నారని, అందువల్ల రాష్ట్రాల మధ్య ప్రజలమధ్య వైరుధ్యాలు ఏర్పడుతున్నాయని చెప్పారు సమతూకంగా ప్రాంతీయ అభివృద్ధి జరగాలని, ఈ విషయంలో అసమానతల్ని తొలగించాలని ప్రభుత్వం 1918 లోనే అంగీకరించిన విషయం గుర్తుచేశారు

చిన్నకార్ల తయారీ

ప్రభుత్వ ఆలోచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24

ఆరేడువేల రూపాయలలో వచ్చే చిన్నకారు నొకదానిని మనదేశంలో తయారు చేసుకోవచ్చునని ప్రభుత్వం భావిస్తున్నదని పరిశ్రమల మంత్రి శ్రీ మనూభాయిషా నేడు లోక్ సభలో అన్నారు

ఖిలాయ్ కార్మికుల కడగండ్లు

పరిస్థితిని స్వయంగా పరిశీలించివచ్చిన శ్రీ గోపాలన్, ఇలియాస్ల ప్రకటన

(విశాలాంధ్ర విలేఖరి)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27

"భిలాయ్ ఉక్కు కర్మాగార ప్రాంతంలో ఇటీవల ఏర్పడ్డ ఉద్రిక్త పరిస్థితి కొంత మెరుగయింది అయితే పబ్లిక్ రంగంలోని ఇటువంటి ప్రధాన శాఖలో పారిశ్రామిక శాంతిసాధించాలంటే ప్రభుత్వ కార్మిక విధానంలో కూలంకషమైన మార్పు రావాలి" అని పార్లమెంటుసభ్యులు శ్రీ ఎ కె గోపాలన్, శ్రీ మహ్మద్ ఇలియాస్ లు నేడొకపత్రికాగోష్ఠిలో తెలిపారు

గత కొలది రోజులుగా భిలాయ్ లో కార్మిక అశాంతివల్ల ఏర్పడ్డ ఉద్రిక్త పరిస్థితిని పరిశీలించి రావలసిందిగా శ్రీయుతులు గోపాలన్, ఇలియాస్ లను అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ భిలాయ్ కు పంపింది వీరు ఈనెల 21 నుండి 24 వరకు భిలాయ్ లో వుండి కార్మిక ప్రతినిధులనూ, ఉక్కు కర్మాగార మేనేజిమెంటు ప్రతినిధులనూ కలుసుకుని సంభాషించి వచ్చారు

ఈ సందర్భంలో శ్రీ గోపాలన్, శ్రీ ఇలియాస్ లు ఒక పత్రికాప్రకటన చేశారు అందులో యిలావుంది

"కర్మాగార పనివిధానానికి సంబంధించినంతవరకు పరిస్థితి కొంతవరకు మెరుగైనా, అక్కడ పారిశ్రామిక శాంతిని సాధించాలంటే ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రస్తుత కార్మిక విధానంలో కూలంకషమైన మార్పులు రావాలని గుర్తించాలి అందులో ముఖ్యంగా పబ్లిక్ రంగంలోని ఇంతటి ప్రధానమైన శాఖలో ఇది మరీ అవసరం మేము భిలాయ్ ఉక్కు కర్మాగారాన్ని నాలుగు రోజులపాటు సందర్శించాం ఈ సందర్భంలో కార్మికులతోనూ, జనరల్ మేనేజర్ శ్రీవాత్సవతోనూ చర్చలు జరిపాం ఆ ప్రాంతంలోని ప్రజలతో సంభాషించాం ఫలితంగా కర్మాగారాన్ని విధ్వంసం చేయాలని కొంతమంది కార్మికులు ప్రయత్నించినట్లు చేసిన ఆరోపణ నిజం కాదని మేము భావించాం వాస్తవానికి సర్వసాధారణంగా కార్మికులంతా భిలాయ్ ఉక్కు కర్మాగారాన్ని చూసి గర్వపడుతున్నారు ఇనుము ఉక్కు ఉత్పత్తిని పెంచాలన్న ఉత్సాహమూ, ఆసక్తి కార్మికుల్లో ద్యోతకమవుతోంది

ప్రయివేటు రంగంలోని ఉద్యోగుల పాత్ర

ఇదిలావుండగా, ప్రయివేటు రంగంలోని ఒక ఉక్కు కర్మాగారం నుండి భిలాయ్ కు బదిలీ చేయబడ్డ కొంతమంది అధికారులు పబ్లిక్ రంగంలోని ఈ కర్మాగారానికి కలతలు తెచ్చిపెట్టాలనే వుద్దేశంతో పని చేస్తున్నట్లు భిలాయ్ లో అనేకమంది చెప్పుకుంటూండగా విన్నాం కాబట్టి ఈ విషయమై ప్రభుత్వం వివరమైన విచారణ జరపడం అవసరం ఒకవేళ ఈ అనుమానం నిజమని తేలితే, పబ్లిక్ రంగంలోని ప్రధాన స్థానాల్లో చేరవున్న అటువంటి ఉద్యోగుల్ని సత్వరం తొలగించడానికి అవసరమైన చర్యలన్నిటినీ ప్రభుత్వం తీసుకోవాలి అయితే ఇదే సందర్భములో మరో విషయాన్ని కూడా స్పష్టంచేస్తున్నాం కార్మికుల కోర్కెల ప్రాధాన్యం ఎంతటిదైనా, కోర్కెల సాధనకు హింసాచర్యలు, యంత్రాలను విధ్వంసం చేయడం మార్గంకాదు అయితే ఈనాడు భిలాయ్ లో ప్రధాన వాస్తవ విషయాలు పూర్తి భిన్నంగా వున్నాయని చెప్పకతప్పదు

అనుసరించి వుండాల్సిన విధానాలు

"ఏమంటే, కార్మికుల రిక్రూట్ మెంటు, వేతనాలు, యంత్రాల భద్రత, కార్మికుల న్యాయమైన కోర్కెలు, కార్మికుల గృహవసతి సౌకర్యాలు, వైద్య సౌకర్యాల మొదలగు వాటి విషయంలో ప్రభుత్వం సరైన కార్మిక విధానాన్ని అనుసరించి వున్నట్లయితే, ఇటీవల కర్మాగారంలో సంభవించిన దురదృష్టకర ఘటనలను నివారించివుండే పని అని మేము భావిస్తున్నాం

"మన జాతీయార్థిక రంగం గర్వించదగ్గ ఒక ఉక్కు కర్మాగారంలో పనిచేస్తున్న కార్మికులకు అన్ని అలవెన్సులనూ కలుపుకుని నెలకు రు 48 ల జీతమంటే నిజంగా ఎంతైనా సిగ్గుపడాల్సిన విషయం దానికితోడు, వేతనాలనిర్ణయంలోనూ, ప్రమోషన్ల విషయంలోనూ పూర్తి అరాచకత్వం తాండవిస్తోంది కర్మాగారంలోని ఒకే శాఖలో ఒకే తరహాపనిచేసే కార్మికుల జీతాలు పరస్పర వ్యత్యాసంతో వున్నాయి [illegible] ఆ ప్రాంతంనుండి రిక్రూట్ చేసుకున్న కార్మికులకు ఒకరకమైన వేతనాలుంటే, జంషెడ్ పూర్ నుండి రిక్రూట్ అయిన కార్మికులకు మరొకరకమైన వేతనాలూ, అలాగే ప్రత్యక్షంగా రిక్రూట్ చేసుకోబడ్డ కార్మికులకు ఒకరకమైన వేతనాలూ వున్నాయి వేతనాల స్కేళ్ళను నిర్ణయించేటప్పుడు కార్మికుడి యోగ్యతను, అనుభవాన్ని దృష్టిలోకి తీసుకోవడంలేదు నిర్వాహణా విభాగంలోని సిబ్బందికి, 1959 మే 19 నాటికి కర్మాగార నిర్వహణ విభాగంలో నియమితులైన వారికి నిర్మాణ భత్యం (కన్ స్ట్రక్షన్ అలవెన్సు) యిస్తున్నారు కాని వేలాది మంది యితర కార్మికుల న్యాయమైన కోర్కెలను అధికారులు తృణీకరిస్తూవచ్చారు

మంచినీటి కొరత

"ఫ్యాక్టరీ ప్రాంతంలో మంచినీటి సౌకర్యాలులేవు కార్మికులు మధ్యాహ్నం భోజనం అనంతరం నీళ్ళు లేక ఎంగిలిచేతులను జేబురుమాళ్ళకు తుడుచుకోవాల్సి వస్తోందని మాకు కార్మికులు తెలిపారు కాంటీన్ సౌకర్యాలూలేవు గత కొద్దిరోజుల క్రితమే కర్మాగార ప్రాంతంలోవున్న కాంటీన్ లన్నింటినీ అధికారులు ఎత్తివేయించారని మాకు చెప్పారు ఇక ఇప్పుడక్కడ మూడు కాంటీన్లు మాత్రమే వున్నాయి అవైనా టీ మాత్రమే సప్లయి చేస్తాయి పోతే మధ్యాహ్నపు భోజనపు ఏర్పాట్లు కూడా ఏమీలేవు

"ప్రథమ చికిత్స చేయడానికి తగిన సౌకర్యాలు లేకపోవడం వల్ల, మరణాలు కూడా ఎక్కువవుతున్నాయని కార్మికులు తీవ్రమైన ఫిర్యాదులు చేశారు ఈ విషయంలో మేనేజిమెంటువారి మొండిధోరణి గర్హించదగినది కార్మికసంఘాలు తెలిపిన లెక్కలను బట్టి, 1959 ఏప్రిల్ - 1960 జనవరి నెలలమధ్య 167 దుర్ఘటనలు సంభవించాయి కాని మేనేజిమెంటువారు ఈ సంఖ్య 38 అని వాదిస్తున్నారు

"ఫ్యాక్టరీ ప్రాంతంలో రెండు ఆస్పత్రులున్నాయి కాని అంతటి పెద్ద ప్రాంతానికి ఇవి చాలవు ఇటువంటి అసౌకర్యాలను గూర్చిన హృదయవిదారకమైన వందలాది ఫిర్యాదులు అనేకం పేర్కొనవచ్చు

"ఒకవైపున భిలాయ్ ఉక్కు కర్మాగార నిర్మాణమూ, ఉత్పత్తీ శరవేగాన సాగిపోతూవుంటే, ఇంతటి ప్రధాన పరిశ్రమలోని ఉద్యోగులకు అవసరమైన పని స్థితిగతులను కల్పించడానికి ప్రభుత్వాధికారులు తగిన శ్రద్ధచూపకపోవడం చాల దురదృష్టకర విషయం మేనేజిమెంటుఇంతకాలంగా కార్మికుల కోర్కెలను పరిశీలించే యంత్రాంగాన్ని, వాటినితీర్చే విధానాన్ని రూపొందించకపోవడం ఆశ్చర్యం ఈ సమస్యలు రెండు సంవత్సరాలనాడు త్రైపాక్షిక ఒడంబడికద్వారా పరిష్కారమైన విషయం అందరకూ తెలిసినదే అటువంటి యంత్రాంగం లేకపోవడంవల్లా, కార్మికుల కమిటీలు పనిచేయకపోవడంవల్లా కార్మికుల కోర్కెలన్నీ పేరుకుపోయి పరిష్కారమార్గంలేక అవి ఇటీవల సమ్మెరూపంలో బయటపడ్డాయి

"భిలాయ్ లోని పారిశ్రామిక సంబంధాలను ప్రభుత్వ జనరల్ కార్మిక విధానంనుండి వేరుచేయరాదు మొదుమిక్కిలి పబ్లిక్ రంగంలోనూ, ముఖ్యంగా ఉక్కు పరిశ్రమల విషయంలోనూ ఈ వైఖరి ఎంతో అవసరం అందుచేత, ఈ విషయమై ప్రభుత్వం సరైన శ్రద్ధవహించి ఈ పరిశ్రమలోని కార్మికుల సరస వేతనాలను, పనిస్థాయిని నిర్ణయించేందుకు వేతన సంఘాన్ని నియమించాలని ప్రభుత్వాన్ని అర్థిస్తున్నాం భిలాయ్ కర్మాగారంలో ప్రమాణీకరించబడ్డ వేతనాలు లేవు సరియైన వర్గీకరణలేదు గ్రేడ్ వేతన స్కేలు పద్ధతిలేదు ఉద్యోగులంతా మేనేజిమెంటు దయా దాక్షిణ్యాలపై ఆధారపడాల్సి వస్తుంది

ఏయే విభాగాల్లో పని చేస్తున్నారో వారి ప్రమాణీకరణ, శాస్త్రీయ ప్రాతిపదికపై వేతననిర్ణయం అవసరం వేతనసంఘం అవసరం" అని శ్రీయుతులు గోపాలన్, ఇలియాస్ లు తమ ప్రకటనలో పేర్కొన్నారు

భిలాయ్ లోని పరిస్థితుల ప్రధాని దృష్టికి తెస్తూ, అక్కడి పరిస్థితినిచక్కదిద్దేందుకు జోక్యం కల్పించుకోవాల్సిందిగా శ్రీ ఎ కె గోపాలన్ ప్రధాని నెహ్రూకు ఒక లేఖ కూడా వ్రాశారు

బజారు ధరలు

విజయవాడ, ఫిబ్రవరి 27

(మధ్యాహ్నం గం॥ 1 వరకు)

బంగారం ధరలు	
మేలిమి పాట్లా	132 4 0
నూగు	181 12 0
నవరసు	57 0 0
వెండి 100 తులములు	216 0 0
తులము	2 3 0
ధాన్యం ధరలు	
14 సెంబరు కొత్తది	రు 30 0 0
కంకసన్నాలు	27 8 0
12 సెంబరు	26 12 0
అక్కుళ్ళు	26 4 0
మసూరు	16 4 0
బియ్యం ధరలు	
14 సెంబరు కొత్తది	68 0 0
కంకసన్నాలు	64 0 0
12 సెంబరు	60 0 0
అక్కుళ్ళు	59 0 0
మసూరు	57 0 0
అపరాల ధరలు	
మినుములు 240 శేర్లు	50 0 0
కందులు	40 0 0
నల్లపెసలు(మాగాణి)	45 0 0
పచ్చపెసలు	44 8 0
పచ్చపెసలు (మెట్టవి)	45 0 0
సెనగలు (తెల్లవి)	47 0 0
సెనగలు (పంజాబు)	39 0 0
[illegible]	45 0 0
ఉలవలు	40 0 0
ఆముదాలు	47 12 0
పంచదార(వుయ్యూరు)	116 0 6
కొబ్బరినూనె డబ్బా	40 4 0
[illegible] మణుగు	4 807 0 0
బెల్లం "	6 007 4 0
మిర్చి "	24/- 26 0 0
[illegible]	1 9 0
చింతపండు(మణుగు) కొత్తది 7/-	18 8 0
నువ్వులనూనె	22 0 0
వేరుశనగపప్పు 177 శేర్లు	
[illegible]	68 0 0
[illegible]	70 0 0
[illegible]	19 6 0
[illegible] 160 శేర్లు	74 0 0
కొబ్బరికాయలు 1000	165 0 0
సంచులు 100	108 8 0
" [illegible]	101 8 0
ఆస్ట్రేలియా గోధుమలు	40 0 0
రవ్వ "	65 8 0
కందిపప్పు	55 0 0 60 0 0
సెనగపప్పు	42 0 0
మైదా పెద్దకట్ట	46 0 0
" చిన్నది	88 0 0

సత్తెనపల్లి మేజిస్ట్రేట్ చర్య

శాసనసభలో వాయిదాతీర్మానం

హైదరాబాద్, ఫిబ్రవరి 25

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (స్వ) గారు నేడు ఒక వాయిదా తీర్మానం ప్రతిపాదిస్తూ, జైళ్ళను పరిశీలించడానికి శాసనసభ్యుడికిగల హక్కును భంగకరంగా సత్తెనపల్లి మేజిస్ట్రేట్ ప్రవర్తించాడనీ అందుచేత ఈ విషయం చర్చించాలనీ కోరారు

మేజిస్ట్రేట్ అజ్ఞానంవలననే ఈ పొరపాటు జరిగి ఉండవచ్చుననీ, అందుచేత ఈ విషయాన్ని అందుకు సంబంధించిన మంత్రికి తెలియపరచుతున్నాననీ స్పీకరు తెలియజేశారు వాయిదా తీర్మానాన్ని నిరాకరించారు

మంత్రి శ్రీ కె బ్రహ్మానందరెడ్డి ఈవిషయమై తగు చర్యతీసుకుంటామన్నారు (వి వి)

కుర్రవాడు తప్పిపోయినాడు

కొరుకొండ అప్పలనాయుడు కుమారుడు అప్పారావు, శివరాత్రినాడు కొత్తపేటలో తప్పిపోయినాడు వయస్సు 7 సం॥ చామనచాయ చెవులకు బంగారు [illegible] అప్ప చెప్పినా, లేక జాడ తెలిపిన తగినబహుమతి

మాటూరిఅప్పన్నగారి కాయన్నదొడ్డి

కొత్తపేట, విజయవాడ 1

వంగనారు అమ్మకం

నాటుటకు రెడీగాయున్న నాణ్యమైన వంగనారు, తయారగుచున్న తెలనార్లు, ఎకరము 13 కు 15 చొప్పున 20 రోజులలో ఎప్పుడు, ఎంతకావలసిన దొరుకును కలయువారు ముందుగా ఆర్డరివ్వవచ్చును

అవ్వాతుర్తి గారి కొంగయ్య

పోరంకి, కృష్ణాజిల్లా

ఓవోమాల్ట్ పూర్తిగా పరిశీలించి డాక్టరు చెప్పినది తెలిసికోండి

ఓవోమాల్ట్ ప్రత్యేకంగా పుష్టికరము, జీర్ణకారియైన పానీయము
OVOMALT
OVOMALT Contains Vitamin B Diastase, a digestive & Maltose
ఓవో మాల్ట్ ఒక కప్పు

ఉదయమున పుచ్చుకొంటే శరీరానికి ఉత్సాహానిస్తుంది
సాయంత్రము పుచ్చుకుంటే తగ్గిన శక్తిని భర్తీ చేస్తుంది
రాత్రిపూట పుచ్చుకుంటే హాయిగా నిద్ర వస్తుంది
* నేటినుండియే ఓవోమాల్ట్ పుచ్చుకొనుట ప్రారంభించి చక్కని పానీయంవలన కలిగే లాభములను మీరుకూడా పొందండి

ఓవోమాల్ట్ లేబరేటరీ

మద్రాసు - 1 సేలం - 6

బి. యస్. సి. పాదరక్షలతో ఎండ వేడిమిని ఎదుర్కోండి

చూడటానికి అందంగా
నడచుటకు బాగుండేవి
ధరించుటకు వీలైనవి

మాన్యుఫ్యాక్చరర్లు బాటా షూ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్

ఏజన్సీ ప్రాంతాల అభివృద్ధి పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం

బడ్జెట్‌పై శాసనసభ చర్చలో శ్రీ మహమ్మద్ తహశీల్ విమర్శ

[విశాలాంధ్ర విలేఖరి]

హైదరాబాద్, ఫిబ్రవరి 26

ఏజన్సీ ప్రాంతాల అభివృద్ధిని గురించి గాని, ఆ ప్రాంతాలలోని ప్రజల అభివృద్ధిని గురించి గాని ఆర్థికమంత్రి తన ప్రసంగంలో ఒక్కమాటకూడా చెప్పనందుకు కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ మహమ్మద్ తహశీల్ నేడు శాసనసభలో తీవ్రంగా ఆక్షేపించారు.

ఆయన తన ప్రసంగంలో ఇలా అన్నారు

"ఆర్థికమంత్రి ప్రసంగ పాఠం 38 పేజీలుండగా ఇందులో ఒక్కముక్క గూడా ప్రభుత్వానికి ఎంతో ఆదాయాన్ని సమకూర్చిపెట్టే ఆ ప్రాంతాల అభివృద్ధిని గూర్చి చెప్పలేదు

ప్రభుత్వం గోదావరిపై భద్రాచలం వద్ద [illegible] నిర్మించ తలపెట్టడం [illegible] విషయం. కాని [illegible] ముఖ్య ప్రాంతాల [illegible] కొండవాగులకు, [illegible] నిర్మించ [illegible] ఆ ప్రాంతాలలో [illegible] ఏమీ అభివృద్ధి చెందలేదు [illegible] ప్రాంతాలకు [illegible] ప్రభుత్వం [illegible] ఏజన్సీ ప్రాంతంలో [illegible]

[illegible] విద్య [illegible] ఈ ప్రాంతం [illegible] ఏజన్సీ అంతర్భాగంలో కొన్ని [illegible] తప్ప [illegible] [illegible] చేయడం [illegible] ఇంటర్ మీడియట్ [illegible] కాని [illegible] [illegible] విద్యా [illegible] అభివృద్ధి [illegible] అందుచేత [illegible] నిర్మాణం జరగాలి

"[illegible] ఉద్యోగాలు [illegible] ప్రజలకు [illegible] అంగడం లేదు "[illegible] అందుచే [illegible] వనరులు రావు" అంటున్నారు. ఆ రంగాలు, ముఖ్యంగా ఏజన్సీ ప్రాంతాలు సర్వే కాలేదన్న విషయం అందరికీ తెలిసిందే

"దేశంలో జనసంఖ్య పెరుగుతున్నట్లు జనాభా లెక్కలను బట్టి స్పష్టమవుతూంటే కోయప్రజల సంఖ్య తగ్గిపోతూంది ఇటీవలి జనాభా లెక్కలను పరిశీలిస్తే ఈ విషయం బోధపడుతుంది

"దుమ్ముగూడెం [illegible] విద్యుచ్ఛక్తిని విస్తారం చేయాలి. చర్ల, వెంకటాపురములకు విస్తరింపజేసినందువలన దాని ఉపయోగం ప్రజలు తెలుసుకున్నారు

"దుమ్ముగూడెం ఆనకట్టవద్ద గోదావరి కట్టకు రాళ్ళతో రివిటింగు చేయకపోతే వరద దెబ్బకు కట్టలో [illegible] తప్పవు"

చివరకు, అగ్గిపెట్టెల వంటి చిన్న పరిశ్రమలను ఏజన్సీ ప్రాంతాలలో అభివృద్ధి చేయవలసివుందని అన్నారు

వంశధార

శ్రీ [illegible] శ్రీకాకుళంజిల్లా [illegible] ప్రాంతంగా [illegible] ఇప్పుడు తెలంగాణా విషయం [illegible] ఇతర ప్రాంతాల సంగతి [illegible] అప్పారావు (కాం) చెప్పారు. వంశధార ప్రాజెక్టు [illegible] చేబట్టాలని, శ్రీకాకుళంలో మంచినీటి సప్లయి పథకం పూర్తి చేయాలని కోరారు

అవినీతి, ఆశ్రిత పక్షపాతం

ఆతర్వాత శ్రీ [illegible] రెడ్డి (కమ్యూనిస్టు) ప్రసంగిస్తూ, ప్రభుత్వ [illegible] ఆశ్రిత పక్షపాతం, అవినీతి [illegible] పరిపాలన [illegible] సాధ్యంగా [illegible] విమర్శించారు

ఇందుకు ఉదాహరణగా జిల్లా [illegible] మార్కెటింగ్ సొసైటీలు ఏవిధంగా నామినేట్ చేసిన సంస్థలుగా వుంటున్నాయో చెప్పారు "వీటిల్లో సభ్యత్వం పాలక పార్టీవారికి గాని, పాలక పార్టీకి గాని పూర్తిగా [illegible] చేయబడుతున్నది. వివిధ గ్రామాలకు [illegible] పంపిణీ చేయాలని [illegible] [illegible] ఈ జిల్లా సొసైటీకి ఇంకా నామినేట్ చేయబడిన [illegible] అడ్‌హాక్ కమిటీలకు [illegible] [illegible] జిల్లా మార్కెటింగ్ ఆఫీసరు కూడా ప్రభుత్వోద్యోగి అయి వుంటున్నాడు" అని శ్రీ [illegible] విమర్శించారు. ఈ విధంగా ప్రతి అంతస్తులోను పాలకపార్టీ గాని, దాని [illegible] గాని తమ ఉద్యోగుల ద్వారా [illegible] తాము నియమించిన సభ్యుల ద్వారా పక్షపాతంతో వ్యవహరించి, ఎన్నికలు [illegible] పంచాయతీ ఎన్నికలలో [illegible] చేస్తూ తమ బాధ్యతలను దుర్వినియోగం చేస్తున్నారని తెలిపారు

అలాగే ప్రజాస్వామ్యానికి పెట్టని కోట అని, అధికార వికేంద్రీకరణకు [illegible] పంచాయతీసమితుల్లోను, జిల్లాపరిషత్తుల్లోను ఇదేవిధమైన [illegible] విధానం అనుసరించబడుతోందన్నారు. ఈ సంస్థలకు అవసరమైన చిన్న ఉద్యోగాల విషయంలోకూడా [illegible] అధికారం లేకుండా చేశారు. కాని అందుకోసం ఒక ఉద్యోగాల సంఘాన్ని ప్రతిజిల్లాకు వేసి, దానిని జిల్లా కలెక్టరు, పరిషత్తు అధ్యక్షుడు, నామినేట్ అయిన సభ్యులతో నింపి అవిధంగా [illegible] పాలకపార్టీ చేతుల్లో చిక్కించుకుంటున్నారని అన్నారు

1959 చివరకు భూసంస్కరణలు చేస్తామని [illegible] ప్రభుత్వం చెప్పింది. కాని ఇప్పుడు ఆ ప్రసక్తే లేకుండా పోయిందని, అలాగే [illegible] భూముల్లో [illegible] వేలం వేస్తామనడం ఆచరణలో భూస్వాములకే కట్టబెట్టడమవుతున్నదని శ్రీ [illegible] విమర్శించారు

ఆపిమ్మట శ్రీ [illegible] లక్ష్మణదాసు (కాం) మాట్లాడుతూ, పరిపాలనా రంగంలో [illegible] కమ్యూనిస్టుల విమర్శలో సగం ఎదురౌతుందన్నారు. అరోగ్యాభివృద్ధికై కేటాయించిన 4 కోట్ల రూపాయలలో 80 లక్షలు మాత్రమే గ్రామీణ ప్రాంతాలకు కేటాయించడం అన్యాయమన్నారు

శ్రీ [illegible] సుందరరావు (కాం) మాట్లాడుతూ, రాష్ట్రంలో పెరిగిపోతున్న ధరలను అరికట్టాలన్నారు. రామగుండం, మంచిర్యాలలోని ఖనిజ వనరులను ఉపయోగించుకోవాలన్నారు

నీరా సొసైటీలనిర్వహణనుతీవ్రంగా విమర్శించి, వాటిద్వారా దొంగసారా అమ్మకమవుతున్నదని, ఆ లాభాల్లో పోలీసులు భాగం పంచుకుంటున్నారని చెప్పారు

మూడవ ప్రణాళిక వ్యయం

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (స్వ) ప్రసంగిస్తూ, ఆర్థిక మంత్రి రాష్ట్రబడ్జెట్టును మంచి తెలుగులోకి అనువదింప జేసినందుకు అభినందించారు అయినప్పటికీ ఆంధ్రలోని విషయాలను [illegible] తప్పిదం [illegible] ప్రభుత్వం ఏటేటా 60 కోట్ల రూపాయలకంటే పెద్ద మొత్తాన్ని వినియోగించలేకపోవడంవల్ల దానిచేత [illegible] దీనినిబట్టి మూడవ ప్రణాళికా కాలంలో ఈ రాష్ట్రానికి [illegible] మొత్తం 350 కోట్లు అవుతుందనీ, అందులోను ప్రస్తుత ప్రణాళికాకాలంలో పూర్తి [illegible] మిగిలిపోయిన పథకాల క్రింద ఖర్చయ్యే 150 కోట్లు మొత్తాన్ని మినహాయిస్తే [illegible] మూడవ ప్రణాళిక క్రింద ఈ రాష్ట్రానికి వచ్చేది 260 కోట్లే వుంటుందనీ, మొత్తం దేశానికి [illegible] రాష్ట్రానికి [illegible] [illegible] చాలా [illegible] విమర్శించారు

శ్రీ వావిలాల [illegible] చేయడాన్ని ప్రశంసించారు [illegible] గ్రామాల్లో [illegible] 4 [illegible] మింగాలని సూచించారు

ఆ తర్వాత శ్రీ [illegible] (కాం) మాట్లాడుతూ [illegible] [illegible] ప్రభుత్వాన్ని ప్రశంసించారు

శ్రీ పోతుల [illegible] (కాం) మాట్లాడుతూ, [illegible] కోసం అదనంగా కేటాయించిన పది లక్షల రూపాయల మొత్తం సరిపోదనీ, దానిని ఒకకోటిరూపాయలు చేయాలనీ కోరారు తల్లవద్ద వంశధార మీద ఆనకట్ట కట్టి [illegible] రెండువేల రూపాయలు ఖర్చుతోనే సుమారు 800 ఎకరాలకు నీరు అందుతుందనీ, అలాగే 3 లక్షల రూపాయల ఖర్చుతో [illegible] ఇరిగేషన్ పనులు చేస్తే 4,000 ఎకరాలు సాగవుతుందనీ చెప్పారు

ఆహార సమస్య

శ్రీ అమృతలాల్ శుక్ల (కప్రపా) ప్రసంగిస్తూ, ప్రజలందరినీ ఆందోళన పెడుతున్న ఆహార సమస్య విషయం మంత్రి ప్రస్తావించకపోవడాన్ని విమర్శించారు ప్రభుత్వం యీ సమస్యను పరిష్కరించడానికి ఏ కార్యక్రమం తలపెట్టిందో వివరించాలని కోరారు

[illegible] పంటలు మార్కెట్లోకి వస్తున్న యీ తరుణంలోనే ఆహార ధాన్యాల ధరలు పెరుగుతూండడం ఒక ప్రత్యేక విశేషం అన్నారు తమ జిల్లా అయిన ఆదిలాబాదులో ఒక పల్లా బియ్యం 80 35 రూపాయలు అమ్ముతోందనీ, ఇది నిరుటికంటె 20 25 రూపాయలు హెచ్చు అనీ చెప్పారు ధాన్యం ధరలు ఇలా పెరిగిపోవడంవల్ల కలిగే దుష్ఫలితాలు ఇతర వస్తువులమీదకూడా పడుతున్నాయన్నారు

[illegible] గొండి [illegible] సి ఐ డి అధికారులచే విచారించబడి, నివేదిక అందిన పిమ్మట ఉద్యోగాల్లోనుంచి తొలగించిన కొందరు పోలీసు అధికారులకు తిరిగి ఉద్యోగాలివ్వడం శ్రీ అమృతలాల్ శుక్ల ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించి, యీ విధంగా పరిపాలనలో మంత్రులు జోక్యం చేసుకుంటే దేశం నాశనం కాక తప్పదన్నారు

హైదరాబాదు ధరవరలు

(భారత్ గ్రెయిన్ ట్రేడింగ్ కంపెనీ, ఉస్మాన్ గంజ్) ఫోన్ 4451

హైదరాబాద్, ఫిబ్రవరి 27

(పల్లా 120 సేర్లు)

	రు న పై	
కెంపుశాలి బియ్యం	77-00	78-00
[illegible]	78 00	80 00
[illegible] మొదటిరకం	65 00	67-00
వరంగల్లు (1వ రకం)	84 00	89 00
వరంగల్లు (2వ రకం)	75 00	79 00
మసూరి బియ్యం (కొత్తది)	76 00	77 00
దొడ్డుబియ్యం (కొత్తది)	61 00	62-00
19 నెం బియ్యం	62-00	64 00
[illegible] బియ్యం	63 00	65 00
[illegible] బియ్యం	61 00	62 50
[illegible] 9	66-00	72 00
తెల్ల జొన్నలు	64 00	65 00
[illegible] జొన్నలు	34 00	4_-00
[illegible] జొన్నలు	37 50	43-25
[illegible]	103 00	110 00
[illegible] పెద్దవి	55-00	58 00
కందులు చిన్నవి	46 50	48 00
పెసలు	46 00	58 00
మినుములు	53 00	54 25
శనగలు	43 00	44 00
బెల్లం	56 00	60-00
మిర్చి	200 00	260 00
చింతపండు (కొత్తది)	80 00	100-00
ఉల్లిగడ్డలు	16 00	22 00
గోధుమ [illegible]	81 00	84-00
ఎర్ర గోధుమలు	65 00	70 00
గోధుమలు [illegible]	90 00	95-00
కుసుములు	56 00	57 00
[illegible] (తెల్లవి)	94-70	100 00
కందిపప్పు పెద్దది	76 00	78 00
కందిపప్పు చిన్నది	65 00	64 0
శనగపప్పు	58 00	60 00
పెసరపప్పు		73 00
మినపప్పు		73 00
[illegible]		50-00
బొబ్బర్లు		52 00
అల్లం	7-50	8 00
వెల్లిగడ్డలు	4-50	5 50
[illegible]		19-50
ఆలుగడ్డ		4-00

మందసాలో ఘోర అగ్నిప్రమాదం

మందసా, ఫిబ్రవరి 26

మందసాలో అగ్నిప్రమాదం వల్ల పదిహేనువందల ఇళ్ళు కాలిపోయాయి ఈ ప్రమాదంలో కొందరు చనిపోయారనుకుంటున్నారు వివరాలింకా తెలియలేదు

ప్రసిద్ధ జాతీయ కవియైన అక్బర్ అల్లాబదీ స్మారక చిహ్నాన్ని లక్ష రూపాయలు ఖర్చుచేసి అల్లాబాద్‌లో నెలకొల్పుతున్నారు

1521 గ్రామోద్యోగులచే జమాబందీ బహిష్కరణ

ఆంధ్ర శాసనసభలో ఉప ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాద్, ఫిబ్రవరి 26

గుంటూరు జిల్లాలో నాలుగు తాలూకాలకు చెందిన 1521 మంది గ్రామాధికారులూ, నౌకర్లూ జమాబందీ సాగకుండా 1960 జనవరి 1 వ తేదీ నుండి మూకుమ్మడి సెలవు దరఖాస్తులు పెట్టారని ఉపముఖ్యమంత్రి శ్రీ కె వి రంగారెడ్డి నేడు శాసనసభలో వెల్లడించారు

ఇతర ప్రభుత్వోద్యోగులకు మంజూరు చేసినట్లు తమకు కూడ తాత్కాలిక కరువు భత్యం రు 5 లు మంజూరు చేయకపోతే జమాబందీకి హాజరు కాకూడదని తమ సంఘం చేసిన తీర్మానం ప్రకారం గ్రామోద్యోగులు ఈ చర్యతీసుకొన్నారు

"ఒక తాలూకాలో జమాబందీ పూర్తియయింది నాలుగు తాలూకాలలో ప్రతిష్టంభన ఏర్పడింది ఆక్కడ తాలూకాలలో పని పెద్దగా దెబ్బతినలేదు" అని శ్రీ రంగారెడ్డి తెలియజేశారు

తమ సెలవు దరఖాస్తులను ఉపసంహరించుకోవటకపోతే, వారిపై తీవ్రమైన చర్య తీసుకోబడుతుందని గ్రామాధికార్లకూ, నౌకర్లకూ తెలియజేయ వలసిందిగా ప్రభుత్వం గుంటూరుజిల్లా కలెక్టరుకు సలహా ఇచ్చిందన్నారు ఇప్పుడు 548 మంది గ్రామాధికార్లూ, నౌకర్లూ తమ సెలవు దరఖాస్తులను ఉపసంహరించుకొన్నట్లు తెలిసిందన్నారు

ఆయన ఇంకా ఇలా అన్నారు

ప్రభుత్వం నియమించిన [illegible] కమిటీ నివేదికపై గ్రామాధికార్లకూ, నౌకర్లకూ జీతాల స్కేళ్లు పెంచబడ్డాయి కరువు భత్యానికి బదులు, వారి జీతం హెచ్చించాలని ఆ కమిటీ సిఫారసు చేసింది. అలా హెచ్చిస్తే వారికి శాశ్వత సహాయం లభిస్తుందనే అభిప్రాయం వెలిబుచ్చింది 1958 [illegible] జీతాలస్కేళ్ళు అమలులో పెట్టబడ్డాయి. ఆ ప్రకారం గ్రామ మునసబుకు రు 28, కరణానికి రు 28, నౌకరుకు రు 20 లభిస్తుంది. ఇదివరలో గ్రామ మునసబు రు 20, కరణానికి రు 28, నౌకరుకు రు 18 ఇచ్చేవారు కొత్తస్కేళ్లు అమలు జరిపినందువల్ల ప్రభుత్వానికి అదనంగా 14 లక్షల 83 వేల 340 రూపాయలు ఖర్చు అవుతున్నాయి

గ్రామాధికార్లు ఇబ్బందులలో వుంటే ప్రభుత్వందగ్గరకు వచ్చి చెప్పుకోవచ్చు అంతేగాని ఇప్పటిరతి మూకుమ్మడి సెలవులు పెట్టకూడదు

'కామన్వెల్తునుండి వైదొలగాలి'

లోకసభలో అనధికార తీర్మానానికి ఓటమి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26

భారతదేశం కామన్వెల్తునుండి వైదొలగాలన్న ఒక అనధికార తీర్మానం నేడు లోక్‌సభలో త్రోసి వేయబడింది

శ్రీ బ్రజరాజ్ సింగ్ (సోషలిస్టు) ప్రతిపాదించిన ఈ తీర్మానాన్ని ప్రజాసోషలిస్టులు, కమ్యూనిస్టులు బలపరచారు కాంగ్రెస్‌వారు వ్యతిరేకించారు

కామన్వెల్తులో భారతదేశం సభ్యురాలుగా వున్నందువల్ల రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక రంగాలలో అభివృద్ధి కుంటుపడిందని తీర్మానాన్ని బలపరచినవారు వాదించారు కామన్వెల్తులో భారతదేశం సభ్యురాలుగా వున్నందువల్ల తాము స్వతంత్ర విధానాలను అనుసరించడానికి ఆటంకం కలగడం లేదని తీర్మానాన్ని వ్యతిరేకించినవారు వాదించారు

శ్రీ సింగ్ ఉపన్యసిస్తూ, సెటిల్‌మెంటులలో [illegible] కలిగిన వారితో భారతదేశం దోస్తీ కట్టడం విడ్డూరంగా వుందన్నారు

కమ్యూనిస్టు పక్ష ఉపనాయకుడు శ్రీ హిరేన్ ముఖర్జీ ప్రసంగిస్తూ, కామన్వెల్తు నుండి వైదొలగితే భారతదేశం నష్టపడేది ఏమీ వుండదన్నారు

కామన్వెల్తుతో భారతదేశ సంబంధాన్ని గట్టిగా బలపరుస్తూ విదేశవ్యవహారాల ఉప మంత్రిణి శ్రీమతి లక్ష్మీ మీనన్ మాట్లాడారు ఇది మారుతున్న ప్రపంచమని, ముఖ్యంగా ఒకే అక్షాంశ [illegible] దేశాలు ఒక దానితో నొకటి సంబంధం పెట్టుకోవలసిన అవసరం ఈ నాడు ఇంకా ఎక్కువగా వుందని చెప్పారు

కేరళ శాసనసభలో లాటిన్ క్రైస్తవులు

రాజీనామా ఇవ్వాలి

అఖిల కేరళ సదస్సు పిలుపు

ఎర్నాకుళం, ఫిబ్రవరి 26

కేరళ కాంగ్రెస్ - పి యస్ పి మిశ్రమమంత్రివర్గంలో లాటిన్ క్రైస్తవులకు ప్రాతినిధ్యం లేకుండాపోయిందని, ఈ అన్యాయాన్ని తొలగించకపోతే లాటిన్ క్రైస్తవులు శాసనసభలో తమ సభ్యత్వాలకు రాజీనామా ఇవ్వాలని అఖిల కేరళ లాటిన్ క్రైస్తవ సదస్సు పిలుపు ఇచ్చింది

నూతన కేరళ శాసనసభలో లాటిన్ క్రైస్తవ సభ్యులు నలుగురువున్నారు అందులో ఇద్దరు కాంగ్రెస్ పార్టీకి, ఒకరు పి ఎస్ పి పార్టీకి మరొకరు ఆర్ ఎస్ పి పార్టీకి చెందినవారు

నిన్న ఇక్కడ జరిగిన అత్యవసర సమావేశంలో లాటిన్ క్రైస్తవ సదస్సు పై విధంగా తీర్మానించింది

ఈ సదస్సు దాదాపు పది లక్షల మంది లాటిన్ క్రైస్తవులకు ప్రాతినిధ్యం వహిస్తుంది

శ్రీ శంకర్ వివరణ

మద్రాసు, ఫిబ్రవరి 26

కేరళ మంత్రివర్గంలోకి లాటిన్ క్రైస్తవ జాతినుండి ఒకరిని, మరొక స్త్రీ సభ్యురాలిని చేర్చుకోవాలనే ప్రతిపాదన వుందని, అయితే అది ఇంకా ప్రతిపాదన దశలో మాత్రమే వుందని ఆర్థిక మంత్రి శ్రీ అర్ శంకర్ ఇక్కడ పత్రికా విలేఖరులతో చెప్పారు

అయినప్పటికీ మంత్రివర్గంలో ఇప్పుడు వున్నవారితోనే సరిపెట్టుకోవచ్చుననే అభిప్రాయం వుంది అందువల్ల దానిని మేము ఇంకా విస్తృతం చేయదలచుకోలేదు ఎక్కువమందిని మిశ్రమ మంత్రివర్గంలో చేర్చుకోవడమంటే ఎన్నో సమస్యలు తలెత్తుతాయని శ్రీ శంకర్ అన్నారు

శాసనసభ స్పీకర్ పదవిని ముస్లిం లీగ్ అంగీకరించనూలేదు, తిరస్కరించనూ లేదని తెలియజేశారు

అంతర్జాతీయ మల్లయుద్ధ పోటీలు

విజయవాడలో ప్రారంభం

విజయవాడ, ఫిబ్రవరి 26

అంతర్జాతీయ మల్లయుద్ధ పోటీలు నిన్నరాత్రి 9 30 గంటలకు ఇక్కడ జింఖానా గ్రౌండ్సులో ప్రత్యేకంగా నిర్మించిన స్టేడియంలో ప్రారంభమైనాయి

ఆహ్వానసంఘ కార్యదర్శి శ్రీ యం మాధవరావు ప్రేక్షకులకు, పోటీదార్లకూ స్వాగతం చెప్పారు

శాసనమండలి ఉపాధ్యక్షులు శ్రీ జి యస్ రాజు, పోటీలను ప్రారంభించారు

మల్లయుద్ధ పోటీ మొదటి రౌండు శ్రీ వాడి అయూబ్ (అరేబియా) శ్రీ సౌదాగర్ (మలయా) లకు జరిగింది యిద్దరు సమ ఉజ్జీలుగా పోట్లాడారు రెండవ రౌండులో శ్రీ వాడి అయూబ్ ఒంటికాలి బాస్టన్ క్రాబ్‌తో పాయింటు సంపాదించాడు వాల్గవ రౌండులో సౌదాగర్ బాడీ ప్రెస్‌లో పాయింట్ తెచ్చుకున్నాడు చివరి రౌండులో వాడి అయూబ్ బాడీ ప్రెస్‌తో పాయింటు సంపాదించి, సౌదాగర్‌పై గెలిచాడు (2-1)

రెండవ రౌండు శ్రీ అజిత్ సింగ్ (ఇండియా) కు, శ్రీ లార్డ్ ఎడ్వర్డ్ (ఇంగ్లాండు) కు మధ్య జరిగింది అజిత్ సింగ్ చివరిరౌండులో ఎర్రో స్ప్లిన్ స్పిన్‌తో గెలిచాడు (2-1)

మూడవ రౌండ్ శ్రీ కింగ్ కాంగ్ కు, శ్రీ టైగర్ కుచాకు మధ్య జరిగింది

అయిదవ రౌండులో శ్రీ టైగర్ కుచా రింగునుండి క్రిందపడి టైము లోపల లేవలేకపోవటంవల్ల కింగ్ కాంగ్ గెలిచినట్లుగా ప్రకటించారు

(పి టి)

బొంబాయిలోని పోర్టు బోర్డు ఫ్యాక్టరీ ఆవరణలో సమ్మెదార్లు రాళ్ళు విసిరిన సంఘర్షణలో పోలీసులు 56 మందిని కస్టడీలోకి తీసుకున్నారు.

'ప్రశ్నకు సమాధానాలు యివ్వ నిరాకరించరాదు'

ఆంధ్ర శాసనసభ స్పీకరు రూలింగ్

హైదరాబాద్, ఫిబ్రవరి 26

శాసనసభలో ప్రశ్నను స్పీకరు ఒకసారి అనుమతించిన తరువాత దానికి మంత్రులు సమాధానం చెప్ప నిరాకరించరాదనీ, ప్రజాక్షేమం దృష్ట్యా దానికి సమాధానం చెప్ప వీలులేదని అనడం పనికిరాదని స్పీకరు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు నేడు రూలింగ్ యిచ్చారు

శ్రీ ఎమ్ రాజేశ్వరరావు అడిగిన ప్రశ్నకు సంక్షేమ శాఖా మంత్రి శ్రీమతి మసుమాబేగం సమాధానం యిస్తూ ప్రభుత్వం వశంచేసుకోనదానికి నోటీసు యిచ్చిన హరిజన హాస్టళ్ళ వివరాలు ప్రజాక్షేమం దృష్ట్యా తెలుప వీలులేదని అన్నారు

ప్రతిపక్ష నాయకుడు శ్రీ సుందరయ్యగారు మాట్లాడుతూ, మేనేజిమెంటు అధ్వాన్నంగా వున్న హరిజన హాస్టళ్లను స్వాధీనపరచుకుంటామని నోటీసులు జారీచేసి ఇప్పుడు ఆనోటీసులను ఉపసంహరించిన విషయాన్ని స్పీకరుదృష్టికి తెచ్చారు "ప్రభుత్వం ఈవిధంగా తన ఉత్తరువునే తాను ఎందుకు ఉల్లంఘించిందో సభవారికి తెలుపవలసిన అవసరంవుంది ఇది ప్రజాక్షేమం దృష్ట్యా చెప్పరానిదేమీ కాదనీ, ఇందులో వ్యక్తుల ప్రసక్తికూడా ఉండదనీ మంత్రి చెప్పవలసిన సమాధానం ఎంతో మాత్రం సహజమైనది కాదు సుమారు 150 హాస్టళ్ళకు సంబంధించిన విషయాన్ని సభవారికి తెలియజేయవలసిన బాధ్యత మంత్రిపై ఉంది' అన్నారు

అంతట స్పీకరు రూలింగ్ యిస్తూ, ఒక ప్రశ్నను స్పీకరు అంగీకరించిన తరువాత దానికి మంత్రులు సమాధానం చెప్ప నిరాకరించరాదని అన్నారు

(పి టి)

రష్యా - చైనా సాంకేతిక సహకారం

మాస్కో, ఫిబ్రవరి 26

విజ్ఞానశాస్త్ర సాంకేతిక శాస్త్ర రంగాలలో పరస్పరం సహకరించుకోడానికి సోవియట్, చైనాలఒకపథకాన్ని ఆమోదించాయని నేడొక అధికార ప్రకటన వెలువడింది

Rs 45,000 IN GUARANTEED PRIZES

CLOSING 10 3 60	సెయింటు పీటర్సుఛారిటీస్‌ఫండు	DRAWING 15 3 60

మొదటి ప్రయిజు రు 18,000, 2 వది రు 10 000, 3 వది రు 6,000 రు 50 ల చొ॥ 100 ప్రయిజులు, రు 25 ల చొ॥ 50 ప్రయిజులు

4 టిక్కట్లు రు 1-15, 15 టిక్కట్లు రు 3 15 30 టిక్కట్లు రు 5-25

60 టిక్కట్లు రు 10 లు, 120 టిక్కట్లు రు 16 లు

టిక్కట్లు కావలసినవారు వెంటనే ఈ క్రింది అడ్రసుకు (యం ఓ) పంపండి

SANNIDHANAM VENKATESWARLU
KALESWARARAO ROAD VIJAYAWADA 2 A P

కులాని కన్నా గుణం' మతాని కన్నా మానవత్వం'
మహత్తరమైందిగా, నిరూపించిన, మహోజ్వల చిత్రం"
మార్చి
విడుదల!
రవుతూ పిక్చర్స్ వారి
నిత్యకల్యాణం పచ్చతోరణం
ఆంధ్ర గోకెమిలకీజ్ రచన, దర్శకత్వం ఎస్ ఆర్ పినిశెట్టి * నిర్మాత తోటకృష్ణమూర్తి
FLOOD & T
రాయలసీమ భాస్కర్ పిక్చర్స్ గుంటకల్లు నైజాం ఉదయశ్రీ పిక్చర్స్ సికింద్రాబాద్ మైసూరు ప్రసాద్ ప్రొడక్షన్స్ బెంగుళూరు

సంపాదకవర్గం తొటకూర వెంకటరావు (అధ్యక్షులు), [illegible] విశాలాంధ్ర విజ్ఞాన సమితి [illegible] ప్రింటర్ [illegible] పబ్లిషర్ [illegible] విజయవాడ 2